శ్రీ

ఆధునిక కవిజీవితములు,

అను

హైమవతీ పరిణయము.

ఇది

లక్కవరము, వెల్లన్గ్రైరా యెస్టేట్లజమీందారగు

శ్రీరాజా మంత్రిప్రెగడ భుజంగరావుచే

రచియింపఁబడెను.

ఏలూరు.

మొదటికూర్పు 1000 ప్రతులు.

యస్. మూర్తి అండు కంపెని, కపాలి ముద్రాక్షరశాల

305, తంబుశెట్టి వీధిలో ముద్రితము.

1916.

Price Re. 1-8-0.] [వెల రు. 1-8-0 లు.

శ్రీరస్తు.

ఆధునిక కవిజీవితములు,

అను హైమవతీ పరిణయము.

విషయసూచిక

PREFACE.

In connection with my eldest daughter's marriage on 18th December 1913, I arranged for a meeting of the Sanskrit and Telugu Pandits and Poets with the renowned Mr. Vedam Venkataraya Sastri in the chair. There were then present 148 learned Poets of all castes and creeds, from all parts of the Telugu Country, including native states such as Hyderabad and Mysore. This volume on the whole consists of the lives of 233 poets of whom the lives of those that were present on the occasion were collected as part I and part II includes the lives of the rest who sent their verses. Every one of these poets blessed the couple with long life and prosperity, in verses composed for the occasion. Then it struck me that I shall be doing a useful work to the literature of the land if the biographies of these poets were collected together and with this end in view, I requested one and all of the Pandits to furnish me with the details of their lives. My thanks are, therefore, due to one and all of them for their kind help. I avoided a discussion of the comparative merits and demerits of their style and diction in order to avoid unpleasantness and that is the chief reason why I have given as examples of their style only those verses that have been composed for the marriage. I, therefore, request the reader to refer to their respective books, a list of which has been given in their lives, for further particulars. I intend to bring out a second volume of the lives of Living Poets who have not come within the scope of this volume.

ELLORE.
16-5-16.

RAJAH M. BHUJANGA ROW.

విజ్ఞాపనము.

కవిసోదర్యులారా !

మీ రెల్లరు నాకోరికచొప్పున మత్ప్రథమ పుత్త్రికా పరిణయోత్సవమునకు విచ్చేసి ఛందోబద్ధంబుగ నాశీర్వదించియుఁ గొందఱువిచ్చేయుటకనువుపడక యట్టిఛందోనిబద్ధాశీస్సులను బత్రికా ముఖంబున నందఁజేసియు నన్ను మిగుల నానందమొందఁజేసితిరి. మఱియును మీ జీవిత చరిత్రములను గూడ నాశీః పద్యములతోఁ జేర్చి ముద్రించఁగోరిన నా ప్రార్థన నంగీకరించి శ్రమమునకోర్చి యట్లు పుత్తెంచితిరి. భాషయందును, గవితయందును, వాని సేవామాత్రమున నాయందును మీకుంగల గారాబమునకు మితిలేని యానందముం బొందుచు నిట్టి గారాబము నెడతెగక నాయందు నిలుపం బ్రార్థించుచు మీ కెల్ల నభివందనము లాచరించుచుంటిని. ఇందు విచ్చేసినవారి పద్యముల మొదటను, రాకపంపినవారి పద్యములు తర్వాతను వ్రాసి, అందు తారతమ్యము తలంపక వ్రాయించితిని. ఎల్లరినిఁ దొలుతనే లిఖించుట బ్రహ్మకయిన వశము కాదు గావున వ్రాయుటలో వెనుకముందులు తలంచి సంకోచము నవలంబింపక యెల్లరును దొలుత లిఖింపఁబడిన వారిగనె నే తలంచి వైషమ్యము నెంచరని కోరుచుంటిని.

ఇట్లు విన్నవింపు,

రాజా. మంత్రిప్రగడ. భుజంగరావు.

శ్రీరస్తు.

హైమవతీపరిణయము.

అనుఆధునిక కవి జీవితములు.

పీఠిక

శ్రీమదమలతర కరుణాసుధాలహరీసంస్నాపిత నిజభక్తప్రకరుండును హైమవతీ సతీవదనాబ్జషట్పదాయమాన నయనుండునగు మార్కండేయేశుని యునికితావును జలాపహారేశ్వర వేణుగోపాలాది దేవతానివహమహోన్నతాలయ గోపురాలంకృతంబును బద్మా హేలావతీ పీలాఖేలాశాలాయమానంబునగు హేళాపురంబు రాజిలుచుండె. అయ్యది కృష్ణవేణీ కుల్యాసీమంతితంబును కృష్ణాగోదావరీ కుల్యాసంయోగ సంభాసితోపాంతదేశంబును కృష్ణామండల మండనంబును కృష్ణామండల ద్వితీయాధికారి ధర్మాధికారి ప్రముఖన్యాయసభావిభాసురంబును నాగివల్లీవిరాజ దారామరమ్యంబును ధూమశకట తండులయంత్రాద్యనేక యంత్రసంతతారావఘుమఘుమితంబును నతివిశాల బహుళతరశాఖానగరీగమావృతంబును నఖిలదేశవిచిత్రతర వివిధవస్తుసమావృతవివిధాపణయాతాయాతవివిధదేశవణిగ్జన నికరనిరంతరాళంబునై పశ్యజ్జనమనోమోద సంధాయకంబై యొప్పులకుప్పయై యొప్పిమీరుచుండె. అప్పురంబున నార్వేలకుల విభూషణంబై "మంత్రిప్రెగడ" యనిసంస్కృతంబునం దెలుంగునంగూడ నేకార్థంబుండ్వరుక్తంబుగాఁ బ్రకటించుటంజేసి యుభయాంశంబునంగల్గువారు సచివసామాన్యులుగాకుండురని యెఱింగించు మంత్రిప్రెగడయను నుపనామంబున విరాజిల్లుచు హరితగోత్రసంకలితంబైన యన్వవాయంబునంబుట్టి మహావైభవంబునఁ జెలువొందుచు స్వధీభుజబలసంపాదిత రాజ్యరమాధురీణుండును "రాజాబహదరు" అను బిరుదంబులచేవిరాజితుండునునగు భుజంగరావుప్రభుమణి విభాసిల్లె. ఆతండు పురుషార్థచతుష్టయంబుంబోలె దారచతుష్టయంబుంగైకొని యందగ్రమహిషియగు

చిన్నాంబికయందు మల్లికార్జున ప్రసాదరాయసమాఖ్యాకుండగు సుతుం
బడసె. ఆభూజానికి నిజపితామహాభిఖ్యాంకితుండగు కొమరుండు కొమరు
మిగులుచుండె. ఆప్రభుమణి బాల్యాదిగా విద్యావినయసత్యశుచిత్వాది
సమాదరుండును సుసమభ్యస్తాంధ్రగీర్వాణభాషా సంస్కారంబునం
దత్తద్గ్రంథపరిశీలన దక్షుండైయుండువలనం గలిగిన యాంధ్రకవితాష్టావధా
నాది రచనావిశేషంబులం బొలుపుమీఱుచు వసంత కుసుమాది కంబులగు
పెక్కు కబ్బంబులం గూర్చి పండితులకానందంబు నొదవించుచుండు. తద్రచి
తంబులగు నాయాపొత్తంబుల మొత్తంబుం జిత్తమలరంజిత్తగించు వారికిది
తార్కాణంబయగుంగాక. ఈనేలతేని యేలుబడింబొరిఁబొరి నానందించు
మానవనివహంబునకుం దానకంబులైన, వెల్ల, లక్క, వరము మున్నగునూరులు
వన్నెవాసులఁదేజరిల్లుచు బహుతరంబులగు విత్తంపుమొత్తంబులకి దిత్తదను
రూపంబుగ మొల్లంబుగ వెదజల్లుచుండ నట్టివసుసంపత్తిచే నిజపరివారపరి
పోషణంబును స్వాభీష్టభోగానుభూతియు యథార్థధర్మనిర్వహణం
బును గావించుచుండు. గుంటూరు నందుంగుగ్గరను నమెరికా దేశపుదొర
సానిచే స్థాపింపంబడిన మిగుల విపులంబగు స్త్రీవైద్యశాలయందా భిషగ్వర్య
యమృతహస్తయుఁ జికిత్సయందారి తేఱినదియునిపుణమతి మతియు నగుట
చేఁ బెక్కురురుగ్ణజను లితర వైద్యులకసాధ్యములయిన చిరకాలరోగములం
బోఁద్రోచికొని స్వజదేహులై సుఖంబునం బోవుచుంటంబట్టి యట్టియామ
యావులసంఖ్య యధికమై యాగ్రామంబున ముఖ్యబంధువులున్నచో నట్టి
కొందఱికిఁదక్క నెల్లరకు నివసించుటకుం దావులు లభించుటదుస్సాధంబుగా
నుండె. అది యాపురంబునం గాపురంబున్న మనుజులతప్పని యెంచుట
యొప్పుగాదు. ఏమన్నచో నెట్టికుటుంబియైనం దనకుటుంబమునకుం జాలి
నంతయుఁ గుటుంబము వృద్ధింజెందుకొలందిం జాలనిదియునగుగృహంబునిర్మించి
కొనియుండుంగాని విపులధనాఢ్యుఁడైనను విపులమై తన యూనికికి మీఱిన
యిల్లుఁ గట్టఁడుగదా! యెట్టిగేహంబునం బెట్టకేని నొక పరదేశికి నొకటి
రెండు దినములుగాని యంతటికిం దాటిన నొకటిరెండుమాసములుగాని

గృహస్థుండునుం బరదేశస్థుండుంగూడ సహనశీలురైనచో నొరపిడికి సైచి యట్టి యిలు కేఁడు వారికిందావొసంగును. అంతియెకాని పొగబండిలోని పథికులవలె వచ్చువారు వచ్చుచుఁ బోవువారు పోవుచుండ నెన్నఁటికిందర విశ్లేని యా సమ్మర్దము లెట్టియోర్పరిరైయినసైకుఁగలఁడే? అచ్చటికివచ్చువారి యచ్చటి యునికికింగాలమితిగలదుగాని యొకరివెంబడినొకరువచ్చుచునేయుం టచే గృహస్థుల యిరుకటము మాత్రము నిత్యమైయుండును. అదియట్లుండు టంజేసి యీ భూనాథుండు వారివారికింగల యిక్కట్టులెల్లఁదీఱ నా వైద్య శాలకుం జెంగటజల సౌఖ్యాదులం బొలుపుమీఱు నొక విశాలంబగు సత్త్రం బుంగట్టించె. అందు ముప్పదిరెండు కుటుంబము లన్యోన్యసంబంధములేకుండ స్వగృహములయందువలె నివసించుట కనువుపడియుండును: అద్దిరయ్యా! యప్రకృతమునం జాలదూరమునడచితిని. ప్రకృతంబనుసరింతము. ఆ ప్రభు మణి తన ప్రథమపుత్త్రికయగు హైమవతీ సీతావిజయలక్ష్మియను నామంబు నవొప్పుచున్న బాలికామణిని బందరు వాస్తవ్యులును, వడ్లమన్నాటివంశ సముద్భూతులునుం గౌండిన్యస గోత్రులునగు వేంకటరామయ్య పంతులు గారి నందనుండును సత్యనారాయణ సమాఖ్యా విఖ్యాతుండునగు వరున కొసంగి ప్రమాదీచనామ సంవత్సర మార్గశీర్ష బహుళపంచమీ గురువాసరం బున (18-12-13) నిశాసమయంబున మఘానక్షత్రయుక్త తులాలగ్నంబు నం బరిణయోత్సవంబు గావించె. ఆపరిణయదినంబులందు వైవాహికగేహంబు నకు వాడవాడలయిండ్లెల్ల వివాహార్థంబే తేరిన బంధుమిత్రాది వితతజన సమాకీర్ణం బులై వివాహగృహంబులం బోలెంబొలుపొందె. వానివానికింగలయలంకార ములం బ్రత్యేకంబుగఁ జెప్పందొడంగిన గ్రంథవిస్తారంబగుం గావున నాపొం తంబొక ప్రధానంబగునుద్వాహమంటపంబు నించుకించుక వక్కాణించిననను వగు. అదియెట్లన్న నందున నలరించిన దీపికా కాచపాత్రమ్ముల ననుబింబించిన కాగితంపుంబూసరులు మున్నెన్నఁడు నెత్తావున జూడని తాళతళ్యంబుం గాంచి సుమనోమాల్యంబుల వితానవితానంబున వ్రేలుచు మింటంబలు సంచారంబు గలిగియుండు పరోధబాహుళ్యంబునం జోరశక్యంబుగాక యల్లనల్లనం బ్రవేశించి న

పిల్లతెమ్మెర చేసవిలాసంబుగ వెల్లనం జలించుచుమంగళ దేవతాడోలికలోయనం గన్నులపండువగావించె. అక్కళ్యాణవాసరంబుల నావిరిదివ్వెల వెలుంగునది వానిశాభేదంబెఱుంగరాదయ్యె. అబ్బ! అప్పరిణయసమయంబునవట్టి మనుష్య సమ్మర్దం బెట్లుసహించితిమో యెంచఁజాల. ఔనౌను. ఉద్వాహదర్శన కౌతుకంబునవట్టి రాపిడియెఱుంగరాదయ్యె. ఆయుల్లోచంబున లోచనమనోమోదవిధానపటిష్ఠంబులై యానసూల పుష్పితంబులును బర్ణపల్లవసముల్లసితంబులునగు లతావితానంబువితానం గొన్నిరచనావిశేషంబులు వాస్తవం పుండీపలేమో, కావు, కాగితంపుంగట్టడంబులనుకొనియెద. అవియామోదభరితమ్ములుగాకున్నను మనమ్మున నామోదమ్ము వెదఁజల్లె. ఆఁ! మఱచితి. ఆమోదము లేకేమి? అందుఁజిల్కించిన యత్తరు పన్నీరులచేఁబెంపగు నెత్తావిగుమ్మరించె. హేమంతర్తువగుటంజేసి శీతబాధానివృత్త్యర్థంబుగను వైదుష్యప్రకటనార్థంబుగను ద్విజశ్రేష్ఠులు దాల్చిన వివిధవర్ణ విచిత్రితంబులగు రాంకవంబులు కుట్టిమంబునం బరచిన రత్నకంబళంబులు స్వచ్ఛాత్ములగు వారిమేనులం బ్రతిఫలించెననం జూపులకింపు సంపాదింపం దొడంగె. రాజభవనాగ్రప్రాంగణంబునం గలమహోత్సేధకాయ మానంబునంగట్టిన ధవళధవళంబగు మేలుకట్టు మేలుకట్టు ప్రాంతలంబిరక్తతరచేలాంచలసువర్ణవర్ణ పట్టికాపరిశోభితంబై మత్స్యసంబద్ధంబులును బహువిధరచనాచమత్కృతంబులునగు కాగితంపుబుట్టలయధోదేశంబున వ్రేలు కాగితంపు జాలరులు వాతాందోళితంబులై యింపులు గులుకనటించుటంగాంచు జనులనయనంబులట నుండి మరలంజాలవయ్యె. అట్టిశుభగేహంబున హైమవతీ వివాహంబును సీతావివాహంబును విజయలక్ష్మి వివాహంబునుం దలపించుచు హైమవతీసీతా విజయలక్ష్మి వివాహంబు నేత్రానందంబు నొసంగించె. వయసున నాభిజాత్యంబున రూపంబున నలంకారంబున ధనాదివైభవంబునం గన్నెకునను రూపుఁడై వన్నె కెక్కినమగనికిని మగనికినను నగుమగువకును జరుగుచున్న కళ్యాణమెవ్వరిమదికిముద మొదవింపకుండును. కన్యాదాతలిచ్చు ధారాజలంబుతో నయ్యిందుముఖిని సేకరించు న కుమారుని మోమునం దుదయించిన ప్రసన్న

తావిక సనాదులాతనియెడఁదం బొడమిన ప్రమోదాతిశయంబుంజాటె. తగునది తగునది. కన్నెంగన్న యాతఁడు మన్న నన్నుమిన్నకు నేలికయఁట. రతిప్రతి మానరూపయగు కొమరాలు కరగతయగు చుండెనఁట. ఆతండునకాలంబునకుందగు వివేకంబునం బెను పొందుచున్నవాఁడఁట. పురుషునకంతకన్నానందజనకంబగు సమయమెయ్యది! సామాన్యులకునుం బెండిలియనంబటుతరానందంబునొదవింపంగదా! అప్పుడప్పరిణయోత్సవంబుంగాంచు వారికింగూడనమితానంద మొనగూడ నమ్మహోత్సవంబు ననుభవించుచున్న యావధూవరు లెంత యానందించి యుందురో. కాదు కాదు. సంమోద పారవశ్యంబునవారి కెయ్యదియును గోచరింపలేదని నాయాశయము. అట్టిపారవశ్యంబుననో, లజ్జాసంకోచంబులనో తెలియం జాలముకాని యమ్మిథునంబు కొంత దడవు నివ్వెఱఁగందినట్లు కాన్పించె. దోసిళ్లంబట్టి యన్యోన్యశిరంబులనునుమనిద్దంపు వెల్ప్రాలుతలలనుండి మేనులజాఱునో నత్తరుణద్వంద్వము వెండి పంజరంబుననిలిపినజక్కవ పిట్టలవడువున బెడగొందె. ఇట్టియుద్వాహంబుయథోక్తవిధింబ్రవర్తిల్లిన పిదప భూసురుల యాశీరావంబులతోఁగుక్కుటారావంబులు సెలంగె. అట్లననేల? ద్విజారావంబులు సెలంగెననం దగియుండు. ఆనాకుదుండు పూర్వతరవాసరంబుననె యన్నదానమునకుం దొడంగె. అందుభోజనపాత్రములనిండుగా నించిన నానావిధవ్యంజన సందోహసాంద్రతచేసాఁబాలు భోజనమగునంత దనుకం జేయాడుటకైన ననువుపడక తొట్రుపాటుగాభుజింపవలసి వచ్చెను. అందుంగొందఱు జిహ్వనక్కాణించిరి. తొలుతనడ్డించిన పదార్థములయందెల్ల నొక్కొక్కసారి వ్రేలుముంచి, యాస్వాదించు నంతలోఁగడుపు నిండుచుండె మాఱువడ్డనకుం బ్రయోజనమేమి? మహానసంబున నెప్పుడు చూచినను దెఱపిలేకపాకము జరుగుచునే యుండెను. అనుక్షణముభుజించువారికి విరామముగానరాకుండె. సూర్యోదయాదిగమూఁడు గడియలాదినడుకేయి దనుక,

శా॥ "ఆనిష్ఠానిధిగేహసీమనడుకే యాలించినం జాలుసెం
తేనాగేంద్రశయాను పుణ్యకథలున్ గీతప్రబంధానుసం

ధానధ్యానము, నాస్తిశాకబహుతా నాస్త్యుష్ణతా నాస్త్రశీపూ
పోనాస్త్యోదనసౌష్ఠసంచకృపయా భోక్తవ్యమస్మాకటలున్ ”

అన్నకరణి నచ్చువారుం బోవువారును భుజించువారుం గాన్పించుచు నేయుండిరి. వీరెల్లం బెండ్లివారును బందుగులును శుభరేఖలచే నాహూతులైనవారునునై యుండిరి. అనాహూతులు లెక్కం దార్కొనుటయే లేక యక్కజం బొదవిరి. అని యన్యోన్యము వాక్రువ్వం దొడంగిరి. వీరాకంఠముగ నృష్టాన్నములు మెక్కి యాతృప్తిచే నిట్లుపొగడెదగనుకొందమా యట్లుగాదు. అన్నాతురులట్లు పొగడెదరుగాక. నిత్య సుఖాహార తృప్తులు గూడ నిట్లు వక్కాణించినవారిలోఁ గొందఱై యుండిరి. అది యటుండనిండు. గురువాసరమున భోజనార్హ కాలముమీఱిన ముహూర్తమున వివాహము జరుగుటంజేసి మఱునాటిరేయి స్థాలీపాక హోమము నడచెను. ఈ శుక్రవారమునం బూర్వాహ్ణమునం గొంతదనుక బగటి వేసదారులగు శైలూషులనావిలవేసంబులతి వినోదంబుంగలిగించె. ఆనాఁటి సాయాహ్నంబునం దాడేపల్లి వేంకట రత్నయ్యగారి గానప్రావీణ్యమానంద సంధాయకంబయ్యె. దానికి మరుసటి వాసరంబగు మందవాసరంబునం బ్రభాత సమయంబున మల్లుల విద్యావిశేషంబుల చూపరులకు ముదమొదవె * ఆమల్లుల విలాస యుద్ధంబునకుం బిమ్మటం బగటివేసదారులు గొల్లవేసంబులం జూపి చూపరుల చూపునకు వేడుకం బెంచిరి. నాఁటి సంజతఱియాదిగా రేయినొక జామరుగునందనుకల జెన్నపురీనివాసినియగు తాయియను వెలవెలంది నిజగానమాధుర్యముచే సభ్యులమానసంబులం గొల్లగొనె. ఈయీవినోదంబులు జరుగునపుడెల్లం గొప్పరపు సోదరకవులు తమ యాశుధారాకవితం జూపుచు నానావిషయములు వక్కాణించిరి. ఆపైవాసరం బాదిత్యుని యాధిపత్యము

---

* బ్ర॥ పిన్నమరాజు వేంకటరమణయ్యగారికి వారియంతేవాసులగు నీమల్ల విద్యార్థుల సంతోష సంగరమునకీభూజాని యానందించి సువర్ణకంఠాభరణంబుం బారితోషిక మొసంగె.

సందేజరిల్లునది. అందు సదస్య బ్రాహ్మణాశీర్వాద ప్రముఖంబులు నడుపంబడినవి. ఆనాటి క్షణదాకాలంబున నధికార ధార్ష్ట్యపు పంతులుగారి భూమికను శైలూషులు సూపిరి.

ఇందువాసరంబునం బూర్వాహ్ణంబున బ్రాహ్మణ వేషములంబూని కొంత హాస్యరసంబున నటించిరి. ఆనాటి యామత్రయానంతరంబునం గవిమండలీ కవితాగోష్ఠి ప్రవర్తిల్లె. ఇదియెంతయు భుజంగరాట్ప్రభుమణి వదాన్యత నుద్ఘోషించుచుం జూచువారలకు వినువారలకుంగూడం బ్రమోద విస్మయ సంధాయకంబయ్యె. అందు వారువారు రచించిన సంస్కృతాంధ్రాశీర్వచన సంఘటిత పద్యంబుల నాయాకవులే చదువుట నిర్ణీతమైనది. ఆసభకు సంస్కృతాంధ్ర భాషానిరర్గళ పాండిత కవితా సమంచితులగు బ్రహ్మశ్రీ వేదము వేంకటరాయశాస్త్రిగా రధ్యక్షులుగా నుండిరి. వారు "సభాస్తారులారా! ఈనాడు శ్రీరాజాభుజంగరాయ బహద్దరుగారు కవుల యాశీః పద్యములంగైకొని వారికెల్లరకు సత్కారములొనరించెదరు గావున నట్టి పద్యములయందెవ్వరును గుణదోష విచారణములు సేయక వినుచుండుఁడు. అట్లుగానిచో రస భంగమగుంగావున నాప్రార్థనం గైకొనుఁడు." అని యుచ్చస్వరంబున వక్కాణించిరి. అచటం దొలుత శ్రీరాజావారు తమ యాస్థానమునందును, ఉర్లాము పురాధీశ్వరులగు శ్రీ శ్రీ శ్రీ కందుకూరి లక్ష్మీ ప్రసాదరావు పంతులుగారి యాస్థానమందును విద్వత్కవులగు బ్రహ్మశ్రీ శొంఠి భద్రాద్రిరామ శాస్త్రిగారి యాశీర్వచన పద్యములంగైకొని తత్కార యుగంబున సౌవర్ణ కటకాభరణంబులందొడగి రాంకవంబుంగప్పిరి. అపిమ్మట మహామహోధ్యాయ బిరుదాంకితులగు బ్రహ్మశ్రీ కొక్కొండ వేంకటరత్నము పంతులుగారి యాశీఃపద్య స్వీకారముంజేసి సాలువొసంగిరి. వీరు కారణ సేల అందరు రచించిన కవులకెల్ల నరుదొదవఁ బరితోషము వెల్లిగొనరాంకవ పారితోషికము లొసంగుటం గన్నులున్నందులకు సాఫల్యము గలుగంజూచి తీరవలవదే? ఆవేళనిమదికి కవులెల్ల నెట్లు గోచరించిరో యున్న శుభలేఖ

లంచెనో యనువారును, ఆహాహా! అంతటి మహారాజు నాయట్టివానికి శుభలేఖంబంపెఁగదా యనువారును, నాజన్మము మొదలుగ నెన్నఁడును పాలువు బహుమాన మందలేదనువారును, ఏది యెట్లయిన నేమిగాని యింతటి సభ నెన్నండుం జూడలేదనువారును, కటకటా! శుభలేఖలందియుం గొందఱు రారైరి వారికిట్టివేడుకలఁ గన్నులారఁ జూచుభాగ్యము లభింపదయ్యె ననువారును, అయ్యారే! నేఁడుగదా వివిధములగు కవితాభేదముల వీనులార వింటిమనువారును, ఔరౌరా! యీరసికాగ్రేసరుండు కవితారసబద్ధచేతస్కుండై పాలువులం దడుపు ప్రాతలకంటె సులభంబుగాఁ దలంచి సందియము లేక యొసంగుచుండె ననువారును, అల్పాధిక భేదమెంచక యిచ్చుచుండెం గదా యెట్టి దాక్షిణ్యశాలియో యనువారును, ఎవ్వఁడైన నొకఁడొకఁ డొకపద్ద మల్లినంజాలును పాలువు లభించినదే యనువారును, ఓహో! వ్రాసిన పద్యమునే చదువలేకుండె నీతండే మహాకవియో కాని యీతని మొగమునఁ గవిత్వము కూడవచ్చునా కాదీతఁడెవ్వని చేతనో యొకపద్యము వ్రాయించుకొని తెచ్చి చదువలేక చదువలేక చదువుచున్నాఁడనువారును, (ఒక కవిచెంతం జేరి) నాయనా! నాకొకపద్యము వ్రాసిపెట్టుము. పాలువొకటి దొరికినచో నీధర్మమున నీశీతకాలమునం గప్పికొనియెదననువారును, ఓరీ! నిన్న మొన్నం జూచితివో లేదో మనవాండ్రు పద్యములు వ్రాయుటకుం జెరుమటకు మొదలువేసి యెన్నెన్ని కాగితములో చించివేసిరనువారును, నానింజూడుము చూడుము. వానివయస్సెక్కడ? కవిత్వమెక్కడ? నిజముగా నీపద్యము వీఁడు సేసినదేయగునా యనువారును, గలిగి యాసభ బహుళతర నానాకలకలితంబయ్యె. కాని యాప్రభుమణి యాశయమేమన, ఆయన కవితాలోలుప హృదయుండుగావున "ఎట్టివారెట్టిరీతిం గవిత రచించినను వారివారికవిశక్తి యిట్లు సత్కరించినచో వీరునుం దక్కువారునుం గూడంగను ప్రయత్నంబులొనరించి కవితం జక్కసేయుదురుగావునఁ గవితాలత నానాటఁ జివురులిడి సాగుచుండును." అని యిట్టి యుద్యమంబుంబూనిరి. ఇట్లాసభ యావాఁడు ప్రవర్తిల్లిన నెల్లవారికి సత్కారములు సలుపఁ బ్రొద్దుచాలక జయవా

సరము నాఁటిప్రొద్దుటంగూడ మరల సాగింపఁబడె. అందు నిన్నటిరీతిం గొందఱును మఱియుం బెక్కురీతులం గొందఱును వచింపం దొడఁగిరి. ఆ నాఁడు వారినెల్ల సత్కరించి తాముఁ వ్రాయించిన పట్టికలోఁ జేరినవారిం జేరని వారి ననాహూతులైనవారింగూడ మరలమరలం బిలచిపిలచి యెల్లరు సత్కరింపంబడిరనుమాటం దత్రత్యులవలన విని యాయుదారుం డుదారమోదంబు నంబొదవె. ఇక్కవులనెల్ల నీభూపతి పలుదవ్వులనుండి రప్పించి వారికి రాకపోకలకయి ధూమశకటాదులకు నగువెచ్చంబుల మెచ్చుగుల్క నిచ్చి పుచ్చె.

ఆయాకవులు రచించిన పద్యములనెల్ల వారివారి చరిత్రములతో ననుపదంబున వ్రాయఁబడుంగావున నోకవిచంద్రులారా! మీయెల్లర తారతమ్యం బెంచ మాకునలవిగాదు గావున నింగుం బౌర్వాపర్యంబులకై కినియకుందురు గాకయని మీరు ప్రార్థింపఁబడుచుంటిరి.

గతరాత్రి యుత్తుంగమాతంగంబుపై వివిధ రచనా విచిత్రితంబయిన చప్పరంబు నిలిపి యందానూతన దంపతులం గూర్చుండం జేసి యూరేగింపు టుత్సవము నిర్వర్తించుటం జూచినవారలకుం గల్గిన ప్రమోదంబునకుం దత్తదంతఃకరణంబులె సాక్షులు. చూడనివారికిఁ దెలియఁజేసిన నయ్యయో! చూడమైతిమని వారిమనంబునఁ జింతయొదవించుట దక్క ఫలంబేమి గలదు! నాకబలినాఁటి వాలు ప్రొద్దుతిరిం గొప్పరపు సోదర కవుల యాశుకవి సభ యొనర్పంబడియె. ఇందుంగూడ వేదము వేంకటరాయ శాస్త్రులుగారు సభాగ్రాసనాధి పత్యము వహించిరి. అందంద జొండలో వేడుక జూడం గూడిరి. ఈజరుగుచున్నది హైమవతీ కళ్యాణముగావున హైమవతియగు గౌరీకళ్యాణకథను వర్ణింపుఁడని యగ్రాసనాధిపతిగారు సెలవీయనక్కథనొక సారి బ్ర|| శ్రీ౦తి భద్రాద్రి రామశాస్త్రిగారిచేఁ జెప్పింపుఁడని కోరియది విని యక్కథఁబద్యములఁ జేనుడివిరి. వారికవితాధోరణిమిక్కిలి వేగమునవొప్పారె. బ్ర|| వేంకటరాయశాస్త్రులవారు కథముగిసిన తర్వాత లేచియిటు వచించిరి.

"వీరి కవితావిశేషము గంగాప్రవాహమువలె నుల్లసిల్లుచు వినువారల కానందము గల్గించుచుండె. నేనెన్నఁడు నింతటి శీఘ్రరచనం జూచి యుండలేదు. ఇందుం బొరపాటులుండినచో వానింబేర్కొనుట యనుచితముకాదు. ఎట్టివారికైనం దప్పులుండవచ్చును." అని మఱియుంగొన్ని పల్కులచేఁ గొనియాడిరి. బ్రహ్మశ్రీ పేరికాశీనాథశాస్త్రులవారు వీరికవితకై సంతసిల్లి శ్లోకరూపమునం గొనియాడిరి. ఆపిదప శ్రీరాజావారయ్యాశుకవుల కిద్దఱకు "నాశుకవిశేఖర" యను బిరుదాక్షరములతోఁ గూడినట్టియు మణిఖచితమధ్య దేశంబులునగు సువర్ణకంఠాభరణంబులు వేర్వేఱుగానొక్కటొకటిగాఁ బారితోషికంబిచ్చిరి. ఆరేయినాకబలిమహోత్సవము ప్రవర్తిల్లె. ఆమఱునాఁడు మిథునపువిడెములు దానిమఱుసటినాఁడు దండియాడింపు నొప్పగింతలు నామఱుసటినాఁడు పెండ్లివారి యంపకములును జరిగె. నాటినుండి పదియగునేను దినములదనుక బంధుమిత్రాదుల సత్కారపూర్వకంబులగు నంపకములు జరుగుచునేయుండె.

లోకమున బ్రాహ్మణవివాహములకు నైదుదినంబులు ప్రఖ్యాతముగ నేర్పరుపఁబడినవి. స్థాలీపాకలగ్నమైనచో నొకదినము సంకుచితంబగు. దేవాలయములజరుగు వివాహములొక్కదినమే. ఈహైమవతీ పరిణయమెనిమిదిదినములవఱకు జరిగి మిగుల నామోదింపఁజేసె.

ఇట్లువిన్నవించు విధేయుఁడు,

క్రొత్తపల్లి - సుందరరామయ్య.

ఆధునికకవి జీవితములు.

1. వేదము వెంకటరాయశాస్త్రిగారు.

వీరు ప్రమాదీచమార్గశీర్ష బహుళషష్ఠినాడు చెన్నపురిని జనన మొందిరి. ఇప్పటికి 61 సంవత్సరములు వయస్సు. వీరితండ్రిగారు బ్రహ్మశ్రీ వేదము వేంకటరమణశాస్త్రులవారు వ్యాకరణశాస్త్రపండితులు. కీర్తిశేషులు. వీరితల్లిగారిపేరు మహాలక్ష్మమ్మగారు. వారిప్పుడు జీవించి యున్నారు. వీరియర్ధాంగలక్ష్మి శేషమ్మగారు. వీరు ఈవివాహమునకు వచ్చిన కవిపండితసభకు సకలజనసమ్మతముగా నగ్రాసనాధిపత్యమును వహించిరి. వీరువ్యాకరణశాస్త్రమునందు మిగులఁబ్రవీణులని ఖ్యాతిఁగాంచినవారు. ఆంగ్లేయభాష బి. ఏ. పట్టపరీక్షవఱకును జదివినవారు. వీరుకేవలము పరీక్షలయందు జయముకొఱకే ఆభాషను పఠింపక పాశ్చాత్యవిద్యా విభవముఁగలిగించుకొనుటకే చదివినవారు. వీరికిసంస్కృతమునందు వలెనే యాంగలభాషయందును విశేషపాండిత్యము కలదు. కవితా సంప్రదాయములను వర్ణనాప్రతిభయు, ఉభయభాషాకవుల యందెట్లొప్పెనో పరిశీలించుటకై ముఖ్యముగ నాంగలభాషపఠించినారు. అందువలన వీరికి విమర్శనాసామర్ధ్యము మిక్కిలిగ లభించినది. వీరుకర్ణాటభాషయు, ద్రవిడభాషయు నాప్రయోజనముకొఱకే సంపాదించిరి. వీరిట్లయిదుభాషలయందుఁ బాండిత్యము సంపాదించి ప్రౌఢకవుల హృదయములను గ్రహించియనేక సంస్కృతాంధ్రప్రౌఢకావ్యములకు వ్యాఖ్యానములను రచించి విబుధలోకమునకు మహోపకారము గావించి కీర్తిఁచూరఁగొనిరి. వీరిప్రభావము ఆంధ్రలోకమునఁగల అక్షరాస్యుల కెల్లరకును విదితమేయైయున్నది. కావునవిస్తరించి వ్రాయనవసరములేదు. వీరురచించిన మేఘసందేశ వ్యాఖ్యానమువలననే సంస్కృతమున వీరికిఁగలయసమానపాండిత్యమునకు నిదర్శనమైయొప్పుచున్నది. ఆంధ్రభాషయందు వీరికిఁగల పాండిత్యమునకు ప్రసన్నరాఘవవిమర్శనమే తార్కాణమైయున్నది. వీరనేకమైన కవితాసంప్రదాయ విషయములంగూర్చియు వ్యాకరణవిశేషములంగూర్చియు విమర్శనములను, అము

ద్రిత గ్రంథచింతామణి మొదలగు పత్త్రికలయందుఁ బ్రకటించి అనేకమయిన దుష్ప్రయోగములను నివారించినారు. వీరురచించిన శాకుంతల, నాగానంద, ప్రియదర్శికా నాటకముల యాంధ్రీకరణములు మిక్కిలి రసవంతములనియు, మూలమునకు రసపుష్టియందును, అర్థస్ఫూర్తియందును వన్నెపెట్టుచున్నదని పండిత మండలిచేఁగొనియాడఁబడెను.

అత్యద్భుతనీతివ్యవహార కథలు గలకథా సరిత్సాగరమును దెలుఁగు చేసినారు. స్ఖాలిత్య రహితముగ సంస్కరించి విపులమగు వ్యాఖ్యలతో శృంగారనైషధమును లఘుటిప్పణములతో, పారిజాతాపహరణము, సారంగధర చరిత్రము, విజయవిలాసము ప్రకటించినారు. తెనుఁగుటీకతో, అమరుక కావ్యము, పంచతంత్రము, దశకుమారచరిత్రము మున్నగు సంస్కృతగ్రంథములు ప్రకటించినారు.

అపారకథా సంవిధానప్రౌఢిఁజూపు మఁబ్రతాప రుద్రీయమను నమూలామూల్యనాటకమును, శృంగారరసగుళికయనవొప్పు, ఉషా నాటకమును రచించినారు. వీరు, అసామాన్య సాహిత్యమునకుఁ దోడుగా సకల శాస్త్రపరిచయమును గలిగి తమప్రతిభావిశేషమునఁ బండితజనమండలిలోను గవిమండలిలోను మహోన్నతపదవిని జెందినవారు.

వీరియాశీర్వాదము.

శా|| క్షీరాంభోధిసుతాహరుల్ గిరిసుతా శ్రీకంఠులున్ భారతీ
నీరేజాసనులున్ నిజోపమలుగా నేమాననన్యోన్యమున్
గారామారఁగవృన్నివాసులయి యోగంబెప్డుఁగోల్పోక వా
చారీతిన్ జరియించుచున్ మహిమ లీజాయాపతుల్ గాంచుతన్.

స్రగ్ధర|| చేతోజాతాభిరూపుల్ శిఖరథవిజయస్థేమధాముల్ తనూజుల్
శీతాంశుప్రాచ్యలేఖాంచితసుషమలు వజ్రప్రియాశ్రీలుకూతుల్
ఖ్యాతశ్రీబంధురశ్లాఘనసుకృత బుధగ్రామసంతోషణంబుల్
పాతివ్రత్యైకపత్నీవ్రతసురతరు సంప్రాప్తమా పండ్లు మీకున్.

2. శొంఠిభద్రాద్రి రామశాస్త్రిగారు.

వీరి నివాసస్థలము పీఠికాపురము. వెలనాటి వైదికులు. ఆపస్తంబసూత్రము. గౌతమగోత్రము. తండ్రిగంగారామయ్యగారు. తల్లికామాంబ-నలసంవత్సరఫాల్గుణబహుళచతుర్దశి జన్మదినము. వీరు, ఆంధ్రగీర్వాణములయందు, ఉభయవ్యాకరణ విశిష్టంబులగు సాహిత్యములయందును, ఉభయకవిత్వములయందును, ప్రవీణులు. వీరుపెక్కురను సాహిత్యవంతులనుగాఁజేసిన విద్యాగురువులు. శ్రీరాజా మంత్రిప్రెగడ భుజంగరాయ బహద్దరు జమీందారువారి యాస్థానవిద్వాంసులు. ప్రకృతము, ఊర్లాముసంస్థానాధిపతులగు మ॥కందుకూరి లక్ష్మీప్రసాదరావు పంతులుగారియొద్ద ఆస్థానపండితులు. వీరురచించిన గ్రంథములు:—సంస్కృతములు, 1. శంబరాసురవిజయచంపువు; 2. ముక్తావళీనాటకము, 3. శ్రీరామవిజయము॥ తెలుఁగులు, 1. కాళిందీపరిణయము, 2. శంతనూపాఖ్యానము, 3. ఆంధ్రీకృతముక్తావళీనాటకము, 4. చిత్రసీమ, 5. శివరామశతకము, 6. మల్లికయనునవల, మఱియుఁగొన్ని చిల్లరవి.

వీరియాశీర్వాదము.

శ్లో॥ పాయాస్తాం నిజనామధారణసముద్భూతాతిహార్దాన్వితౌ
నిత్యం హైమవతీసతీ కరుణయా శ్రీ సత్యనారాయణః
తన్నామాంచ సధూమిమాం పరమి మం తన్నామధేయాన్వితం
కృత్వా ప్రేచపరస్పరస్యసు మనోగంధావివ శ్రీపుషా: 1.

శ్లో॥ పరిణయసమయేస్మిన్ యద్వదేవం కృపాఢ్యం
భవదభిమతి దైవం దంపతీ వామజస్రం
భవసమభి విధేయాద్బంధు మిత్రాదికీర్ణం
శ్రుతిమధురని నాదంమంగళాచార యుక్తమ్. 2.

ఉ॥ శ్రీయును వాణిపార్వతియుఁ జెన్నుగఁజెన్నరమందు మోమునన్
డాయెడనొప్పువేల్పులు దృఢంబగు ప్రేమవహించితాముస్వ
ప్రేయసులున్నయట్టు లొనరింతురు వేంకటపూర్వ సత్యనా
రాయణరాయనిన్ సరుని హైమవతిన్ సధువున్ దయాఢ్యులై. 3.

ఉ॥ నాటితకీర్తులైన ద్విజనాథులమంగళవాక్కు చేసిద
న్నాటిపరస్పరంబుఁగడు నర్మిలి పేర్మి వహింపనద్దమ
న్నాటికులంబు స్వీయసుగుణ ప్రథిమం బ్రథితిన్ వహింపనా
నాటికి వైభవోన్నతిననాహతి నొప్పెదరిప్వధూవరుల్. 4.

చ॥ సిరులిడునిన్న వోధులకు శీతమయూఖకళావతంసుఁడం
బరతటినీప్రసాధనవిభాసురనిగ్రహల శీర్షభాగుఁడున్
పరకరుణారస ప్రసరసన్మృదు చిత్తుఁడు నౌటఁజల్లనై
పరగెడు శంకరుండితని భామినిసంతతమాదరంబునన్. 5.

సీ॥ మొగముజాడనుబట్టి తగియుండుమోయమ్మ
యజుపోల్కె నిక్కన్నె నరయుమయ్య
ఎదలోన మెలఁగుచునే పొందుమోయమ్మ
హరిపోల్కె నిక్కన్నె నరయుమయ్య
ఏకత్వముననుండి యింపొందుమోయమ్మ
హరుపోల్కె నిక్కన్నె నరయుమయ్య
ప్రీతిమీఱఁగ సంచరించుమమోయమ్మ
మరుపోల్కె నిక్కన్నె నరయుమయ్య

గీ॥ మీరలన్యోన్యహిత రీతిమెలఁగుచుండఁ
గాంచిముదమందునట్టి భాగ్యంబుమాకుఁ
గల్గుగావుత దేవుని కరుణచేత
నిదియదీవన యుపదేశమిదియెమీకు. 6.

ఉ॥ దీప్రగుణాఢ్యమౌచు నతితేజముచేఁదనరారుచున్నమం
త్రిప్రెగడాన్వవాయము మనీషిసమాదరుఁడౌ భుజంగరా
యప్రభుచేతఁదావినలరారు సువర్ణముఁబోలిమార్దవ
శ్రీప్రథమానమైనమణి చెన్నునమోదమొసంగుటబ్రమే. 7.

మ॥ కవితాభామిని ప్రౌఢిమన్విడచుచున్ గ్రామ్యాంగనాతుల్యయై
యవివేకత్వముదాల్పఁ బాల్పడిరొ విద్యాల్పాద్యుతింజేసియ
ట్టివెతంబొందక యుండనప్పుడపుడీటీవిన్ రసజ్ఞుల్ రస
జ్ఞవిపశ్చిత్ప్రభలన్ రచించికవితా సౌభాగ్యమున్ నిల్పఁడీ 8.

3. వడ్డాది సుబ్బారాయఁడుగారు.

వీరు క్రీస్తుశకము 1854 సం॥ జూలై ది 30 తేదికి సరియైన, ఆనంద నామసంవత్సర శ్రావణశుద్ధ ౫ ఆదివారమున నిప్పటి నగరముతాలూకా లోఁజేరిన పాసెర్లపూడి లంక యనెడు గ్రామమునందు జననమొందిరి. నియోగి . శాఖా బ్రాహ్మణులు. హరితసగోత్రులు. అచ్చనామాత్య పౌత్రులు. లక్ష్మీత్ర్యంబకును సూరపరాజుగారికిని ప్రథమపుత్త్రులు. వీరిగురువులు భాగవతి వాసుదేవ దీక్షితులుగారు. వీరి కేడేండ్లప్రాయమునఁ దండ్రిగారును, పదునొకండవయేటఁ దల్లిగారును గాలధర్మమునొందిరి. నాటనుండియు రామచంద్రపురము తాలూకాలోని ద్రాక్షవాటికకు సమీపంబున నొప్పుదొడ్డమపేట జమీందారిణీవారగు శ్రీ వాడరేవు రంగనాయకమ్మగారి కరుణాకటాక్షమున విద్యాభ్యాసాది వృద్ధులనందిరి. వీరికిఁ జిన్నతనముననే వివాహము జరిగినది. 19 యేట అనఁగా, భావ సంవత్సరమున రాజమహేంద్రవర పాఠశాలయం దుపాధ్యాయులుగాఁ బ్రవేశించిరి. చిన్ననాటనుండియు దైవభక్తి మెండగుటంబట్టి భాగవతాద్యుద్గ్రంథపఠనమునఁ గవిత్వరచనయందు నిపుణత్వమును సంపాదించిరి. ప్రస్తుతము రాజమహేంద్రవర బోధనాభ్యాసన పాఠశాలయందాంధ్రోపాధ్యాయులుగా నుండిరి. వీరురచించిన గ్రంథములు, 1. చండకౌశిక నాటకము, 2. మల్లికామారుత ప్రకరణము, 3. భామినీవిలాసము, 4. సూర్యశతకము, 5. వేణీసంహార నాటకము, 6. శాకుంతలనాటకము, 7. విక్రమోర్వశీయ నాటకము, 8. ప్రబోధచంద్రోదయము, 9. మేఘసందేశము, 10. నందనందనశతకము, 11. భక్తచింతా

మణి, 12. ఆపదుద్ధారక శతకము, 13. సూక్తివసుప్రకాశము, 14. సతీస్మృతి, 15. సుతస్మృతి, 16. సుమనోమనోజ్ఞము, 17. చాటూక్తి ముక్తావళి మొదలైనవి. జ్ఞానమునందనుభవ జనితము ముఖ్యము; కావున నట్టియనుభవజ్ఞానముచేతఁ బ్రేరితమయిన కవనమధికరసవంతమయి వీనులకు విందు సేయుచుండును. ఇక్కవివర్యులు తమ యౌవనావస్థయందు గొప్పనర్తకులై నాటకప్రదర్శనమందు స్వానుభవైక ప్రావీణ్యము కలిగియుండిరి. రంగస్థలంబున నాటకమురక్తి కట్టించువిధము విశేషముగ నెఱిఁగియుండిరి. వీరి నాటకరసజ్ఞత కేవల గ్రాంథికమేగాక యనుభవజనితము నగుటచేత వీరి నాటక భాషాంతరీకరణములు మిక్కిలి శ్రావ్యములును, బ్రదర్శనానుకూలములయి రంజిల్లుచున్నవి. అందు ముఖ్యముగ వేణీసంహారనాటకంబు ప్రజాబాహుళ్యంబును రంజింపఁజేసినటు లీ యాంధ్రమండలంబున మఱేనాటకంబును రంజింపఁజేయఁజాలదని నొక్కి వక్కాణింపవచ్చును. పండితులయిన నాటక కర్తలయందు నర్తకత్వము స్వీకరించిన వారిలో వీరగ్రగణ్యులనఁ దగుదురు. వీరితోడి పాటుగానప్పుడు నర్తకులయిన వీరి శిష్యులిప్పు డనేకులు పదవియందును గీర్తియందును నన్నికెక్కి పండితకవి బిరుదాంకితులయి వాసిగాంచియలరారుచున్నారు. ఈ కవి నాటకములనుగురించి పూర్ణముగ వచింపవలెనన్న నధికకాలముపట్టును. ఇక్కవి యాంధ్రభాషను పాఠశాలయందు విద్యార్థులకుబోధించుటలో నసమానమండను ప్రఖ్యాతిని, ఆంధ్రమండలంబున వహించియుండె.

శా॥ శ్రీమత్స్థావరజంగమాత్మకజగత్సృష్టిచ్ఛమాయన్ స్వవీ
క్షామాత్రాదృతగా నొనర్చిపోదలన్సర్గంబవిచ్ఛిన్నమై
ప్రేమోద్గాఢనిబద్ధయంత్ర చయమున్ స్త్రీపుంవిభేదంబునం
దాముస్సేతద్విధాకృతిం దెలుపు తత్త్వంబేలు నీద్వంద్వమున్.1

ఆ వె॥ వధువుహైమవతికి వరునకుసత్యనా
రాయణునకు వలయునఖిలశుభము

లావహింత్రుగాక యనురాగపూర్ణులై
యాత్మసతులుదారు నజుఁడు హరియు. 2.

శా॥ మంత్రిప్రెగ్గడవంశ దుగ్ధజలధిన్ మాణిక్యమార్వేలస
త్తంత్రావాపసమర్థ గోత్రశతపత్రశ్రేణి మిత్రుండుగో
సంత్రాణుండు భుజంగరాయకృతి వేశ్యన్మా నితావాణినా
మంత్రించెన్సుతపెండ్లిఁ దన్నుతిసుదాంపత్యార్తికా జోటికిన్. 3.

ఆ వె॥ వాడరేవుకతన వడ్లమన్నాటికు
దారులౌజమీను దార్లతోడ
నిచ్చిపుచ్చుకొనెడునిట్టి వియ్యములురం
గాంబదుహితమను మరాలువధువు. 4.

తే॥ గీ॥ విశ్వసుందరు పరిణయవేదిమొలచి
యతనిపెపమేన గోడలియనఁగుఁబెండ్లి
పందిరిని బ్రాఁకుసుమనస్సు పత్రసాంద్ర
కవిసభావల్లి సుఫలముల్ కనకునొసఁగు. 5.

వివాహవైభవప్రకటనపద్యములు.

ఉ॥ నాలవనాటిపెండ్లియిది నాపని నీపనిచేడెభద్రకం
డాలమ! వచ్చినందులకు నల్వురుసంతసమున్ వధూవరుల్
చాలఁగనున్న తింగనఁగసల్పుదమిర్వురమర్త్యకృత్యముల్
లీలభుజంగరాయ శుభలేఖలనిర్ణయమిట్టిచేగదా. 6.

క॥ రాజాభుజంగ రాట్కవి
భోజుఁడహో! దేవదుందు భులమ్రోగించెన్
భోజనములఁబూజనముల
భోజనములఁ దనిపిప్రథమ పుత్త్రికపెండ్లిన్. 7.

భారతవర్ష మహామహోపాధ్యాయ,

4. కొక్కొండ వేంకటరత్న శర్మగారు.

వీరు ౧౮౪౨ సం॥ మార్చి నెల ౧౮గవ తేదియందు వినుకొండలో జన్మించిరి. పిమ్మట గుంటూరిలో విద్యాభ్యాసము సేసిరి. తరువాతఁ జెన్నపట్టణమున వసించిరి. వీరు చిత్తూరి మండలములోని తిరువలమను గ్రామమునందు వెలసియున్న శ్రీతనుమధ్యా బిల్వనాథేశ్వరులకు భక్తులై, తత్కరుణాకటాక్ష సంప్రాప్తకవిత్వవిద్యాప్రవీణులై ప్రసిద్ధులైరి. "ఆంధ్ర భాషాసంజీవని"యను మాస వార్తాపత్రికను ౩౦ ఏండ్లు ప్రకటించిరి. చెన్నపురి సర్వకళాశాలయం దాంధ్రపండితులైయుండిరి. తర్వాత రాజమహేంద్రవరము నందలి రాజకీయ శాస్త్రి పాఠశాల యందును, బ్రధాన పండితులై యుండిరి. ఇట్లు వీరు ౩౦సం॥ రాజకీయశాస్త్రి పాఠశాలాంధ్ర పండితులుగా నేయుండిరి. అత్తతినే వీరు భారతవర్ష మహామహోపాధ్యాయ బిరుద పట్టముం జెందిరి. ఇట్టి మహాబిరుదాంకముంజెందిన యాంధ్రులలో మొట్ట మొదటి వారువీరే. వీరు నియోగులు. కాఁబట్టి వీరివలన నియోగుల కెల్ల గౌరవాధిక్యము కలిగెనని చెప్ప నొప్పుఁగద. ఇంతేకాక వీరు కవిబ్రహ్మ యనియు, అభినవ సాంఖ్యాచార్యులనియు బిరుదాభిధానములను బొంది యున్నారు. ఇప్పుడు వీరికి ౮౨ సంవత్సరములు. వీరు రచియించిన గ్రంథములు:—1. సంస్కృతమున, బిల్వనాథ శతకము, 2. గీతమహానటమను సంగీత గ్రంథము, 3. తనుమధ్యా గీతరత్నమను గాన ప్రబంధము, 4. తనుమధ్యార్యా శతకము, 5. ప్రిన్సుపువేల్సు తారావళి, ఇది లండన్ క్రాన్ పెరుప్ప్యామెరీ కంపెనీసభవారిచే సముచిత సంభావనతో సమ్మానింపఁ బడినది. 6. ప్రిన్సుపువేల్సు, హిందూస్థాన సందర్శనమను నాంధ్ర గద్యకావ్యము. 7. శంకరమత తత్త్వప్రకాశిక యనునాంధ్ర గద్యకావ్యము. 8. బిల్వేశ్వరీయమను మహాకావ్యము, కేవలాంధ్ర పద్యాత్మకము. 9. బిల్వ.

నాధేశ్వర శతకము, తెనుఁగు. 10. సింహాచలయాత్ర, తెనుఁగు. 11. కోకొండ మాహాత్మ్యము, కేవలాంధ్ర పద్యాత్మకము. 12. పానకము, మంగళగిరిక్షేత్ర మాహాత్మ్యము, పద్య గద్యమయము. 13. పాయసము, సత్యనారాయణీయము, అముద్రితము. 14. మోదకము, నియోగి విజయము, నందిరాజు లక్ష్మీ నారాయణ దీక్షిత చరిత్ర. 15. శంకరవిజయ ధ్వజము, ఆంధ్ర గద్యకావ్యము. 16. ఘటికాచలక్షేత్ర మాహాత్మ్యము, ఆంధ్రపద్య గద్యాత్మక ప్రబంధము. 17. అక్షర సాంఖ్యశాస్త్రము, మార్గదాయిని, సంస్కృతము. 18. శ్రీమతీ మాధవనాటకము. 19. ఆంధ్ర భగవద్గీత, 20. ప్రసన్న రాఘవ నాటకము, 21. నరకాసుర విజయవ్యాయోగము, 22. ధనంజయ విజయవ్యాయోగము, 23. గోదావరీవర్ణన, ఇంక ననేక గ్రంథములు.

శ్లో॥ జయతు విజయలక్ష్మీ సత్యనారాయణశ్చ
జయతు మిథునమేతద్దీర్ఘ మాయుష్యమాప్య
సతత సకల సంపత్సౌఖ్య సంతాన యోగాత్
బుధజనవినుతం స్యాద్భూసురాశీః ప్రభావాత్. 1.

శ్లో॥ యద్ధైమనతీసీతా శంకరనారాయణ స్స్వయంరామః
భవతీహవిజయలక్ష్మి రాశీర్వచనం కిమత్రవక్తవ్యం. 2.

శ్లో॥ నారాయణ స్సత్యవిరాజమాన స్సత్యేనలోకాన్ జయతీతిమత్వా
యస్మాత్కృతో వేంకటనాయకో గ్రస్త స్మాద్వరోఽయంత్రి
పదాభిధానః. 3.

శ్లో॥ శ్రీవర్ణమన్నాటి కులప్రభూత శ్రీమాంశ్చయో వేంకటరామశర్మా
తస్యాత్మజో వేంకటసత్యపూర్వో నారాయణో రాయపదో
వరోఽత్ర. 4.

శ్లో॥ శ్రీమద్రాజ భుజంగరాయ విభురత్రాచీ కరత్పుత్రికో
ద్వాహం హైమవతీ శయోరివతురాత్రి గ్యథాసాధరమ్
సీతోద్వాహముదార ధీర్జనక వల్లక్ష్మ్యై వివాహంసుధా
రాశిర్ద్వావరయోరభ వేచ్ఛుభమభీష్టావ్యర్థాప్తిర ప్యేతయోః. 5

శ్లో॥ మహామహోపాధ్యాయే నకవినారత్న శర్మణా
నిర్మితాన్యర్పితా న్యాశీఃపంచరత్నాని మంగళమ్. 6

వివాహమహోత్సవ ప్రశంస.

బంగారము. శ్రీమంతుఁడైన. రాజామంత్రిపెగడభు
జంగరావ్ బహదరు సత్ప్రభునకు-సదయునకున్
ప్రథమపుత్త్రికయయి ప్రథితయా శ్రీచిరం
జీవినిసౌభాగ్యశీలినికిని-శ్రీమతికిన్
హైమవతికిని సీతామహావిజయల
క్ష్మమ్మకు బ్రహ్మలలక్ష్యం కితుఁడగు-నార్యుఁడునౌ
పెదవడ్లమన్నాటి వేంకటరామయ్య
పంతులుగారి సంభవుఁడు భవుఁడు-భవ్యుఁడునౌ
ప్రథిత వేంకటసత్యనారాయణాఖ్య-రాయనికిన్
పరిణయంబయ్యెను బ్రమాదివత్సరమున-వంద్యముగన్
మార్గశిర కృష్ణపంచమి మఖునుతులను-మాన్యముగన్
ఎలమి హేలాపురంబున నెన్నికఁగనె-నెసఁగుసిరిన్. 1

వెండి॥ ఇనులెందఱో వచ్చియెంతయు మెచ్చిరి
యీ పెండ్లి వైభవమెంచఁదరమె
ద్విజరాజు లెందఱో వినుతించిరెంతేని
నీవివాహోత్సవ మెంచఁదరమె

మంగళాత్మ కులందఱుంగడుఁ బ్రొగడిరి
యీపాణి పీడనమెంచఁ దరమె
బుధగురుకవులు సమ్మోదమ్ము నొందిరి
యీపరిణయ శోభ నెంచఁదరమె
రెందఱకు మందహాసంబు పొందెదస్థిరత-నటులగుటన్
గ్రహములెల్ల శుభస్థితిఁ గాంచెనంచు-గరువలవన్
ఇటవధూవరులకు సామ్యమైన సెనంచు-నెల్లరనన్
హైమవతి సీతవిజయలక్ష్మమ్మ పెండ్లి-యులరెఁగడున్. 2.

వెండి|| కన్యకవరుఁగాంచి కరముహర్షించెను
వరుఁడు కన్యకఁగాంచి పడసెముదము-వరముగదా
కన్యకా జనకుండుగనిరె సమ్మోదమ్ము
వరుని సత్ప్రాజ్ఞత్వ వైభవమున-భవ్యముగా
కన్యకా జననియుఁ గడుముదమందెను
వరునిసంపత్ప్రాభవము వనరుట-వంద్యముగా
బంధువులందఱుం బరమహర్షముఁబొంది
రనుకూలసంబంధమనుచును మది-నమ్రముగా

బహుళమృష్టాన్న భోజనావాప్తిభూరి
దక్షిణాలజనులందఱుం దనిసిరిపారి
సకలకవిపండితులు గురుసత్కృతులను
దనివిఁజెందిరి యీపెండ్లిఁదటమెపొగడ. 3.

రత్నావళి|| శ్రీరస్తనియును శుభమస్తనియును శ్రీసమృద్ధిరస్తనియునొగిన్
ధారకవిజయోస్తని స్వస్త్యస్తనివసుధా మరులెల్లరుఁబల్కన్
ధీరులుకవి పండితులందఱు రహిదీవింపన్వి విధముగమహో
దారుఁడు వరుండు వర్తిల్లెడుఁగడు ధవళవత్సచంద్రునివగిదిన్.

రత్నావళి॥ హైమవతియొకద వధునామమున హైమవతి భంగినన్నిఁటనా
భూమిపుత్త్రికగనగు నీయమయే పొందుగసీతాభిఖ్యయొకా
శ్రీమత్పతికిన్విజయ లక్ష్మిగాఁజెలఁగు విజయలక్ష్మమ్మకదా
యీమహీతలమునందిటువంటిది యీడ్యవివాహముగనమెందున్ 5.

తే॥ గీ॥ శ్రీమహామహోపాధ్యాయనామబిరుద
రత్నశోభకొండ వేంకటరత్నశర్మ
సగసుఁడైనట్టి రాజభుజంగరాయ
ప్రభునితోలికూఁతుపెండ్లి వర్ణనముసేసె. 6.

5. పేరి కాశీనాథ శాస్త్రిగారు.

వీరి నివాసస్థానము విజయనగరము. ద్రావిడులు, గౌతమస గోత్రము. తండ్రి వేంకట శాస్త్రిగారు. తల్లి మహాలక్ష్మి. కాలయుక్తి నామ సంవత్సర జ్యేష్ఠ బహుళ సప్తమి జన్మదినము. వీరు భాష్యాంత వ్యాకరణ పండితులు. పూర్వోత్తర మీమాంసలయందు, తర్కాలంకార సాహిత్యమందును ప్రవీణులు. సంస్కృత ప్రాకృతాంధ్రవ్యాకరణ యుక్తకవితా చమత్కారవంతులు. వీరు పెక్కురను వ్యాకరణ సాహిత్యవంతులనుగాఁ జేసిన మహోపాధ్యాయులు. శ్రీ పూసపాటి శ్రీమదానంద గజపతి మహారాజావారి యాస్థాన విద్వత్కవులు. బహుకాలమునుండి వీరు ఉర్లాము సంస్థానాధిపతుల శ్రావణీ విద్వత్సభా పరీక్షాధికారులు. ప్రకృతమున విజయనగర సంస్కృత కాలేజీయందు నుత్తమసాహిత్యవ్యాకరణ మహోపాధ్యాయులు. వీరు రచించిన సంస్కృత గ్రంథములు :—1. పరిభాషేందుశేఖర వ్యాఖ్యకాదంబిని, 2. గంగాస్తవరాజము, 3. యామినీపూర్ణతిలక నాటకము 4. గోదావరీలహరి, 5. పాంచాలికా రక్షణము. (ఏడంకముల మహానాటకము). 6. దుర్గాసౌందర్య శతకము, 7. సర్వమంగళావిభుత్వస్థాపనము,

8. సంస్కృత భాషోపన్యాసము. ఆంధ్ర భాషయందు, 1. పూర్వశాకుంతల నాటకము, (ఏడంకములు.) 2. పార్థసారధి శతకము, 3. వీధీనాటకము, 4. గౌతమ తర్కము, 5. ఆంధ్రీకృత శాంకరబ్రహ్మ సూత్రభాష్య సహితప్రత్యూష ప్రబోధమననము, 6. భగవద్గీతాసారము. ఇంకను చిల్లరవి మఱికొన్ని కలవు. వీరు శ్రీమదానంద గజపతి మహారాజావారిచే సత్కృతమగు విద్వత్కవీంద్రప్రశస్తినిఁ జెందినవారు.

శ్లో॥ లక్ష్మీనారాయణాదిష్ట్యా వాయురారోగ్యవర్థకా
వధూవరాప్రపాయాస్తాం వైవాహికశుభాన్వితా. 1.

శ్లో॥ భద్రాంకౌతుకవేదిమాశ్రితవతో రన్యోన్యసందర్శన
ప్రీతిస్ఫారదృశోస్త్రపావిముఖయో రుద్గాఢరాగశ్రియోః
సీతారాఘవయోఃప్రలేపధుమతో స్స్వస్వాపరానోత్కయో
రన్యోన్యంరభసాత్కరాగ్రకలితో లాజాంజలిఃపాతువాం. 2.

గద్య॥ భోభోస్సమంతా దున్మీలిత మృదుమృదంగ మంగళరవసంగి సదుపాంగ హృదయంగమ సంగీత భంగీప్రసంగేనచ కదాచిత్సమయోర్యత నానావిధవాదిత్ర నిర్ఘోష విశేష సంతోష సమాగత నానాజన కోలాహల ద్విగుణిత విబుధవరోచ్చార్యమాణాశీర్వచన మంత్రధ్వని బధిరీకృతాన్యోన్య సరస వచన రచనాకర్ణనావనమిశ్రవణ వివర మనోహరాః.

గద్య॥ పాండురవితాన వితన్యమాన నిరుపమాన భాసమాన కాయమాన ప్రాంత సంక్రాంత చూతపల్లవాంకుర జనితమసృణ మరకతమణి తోరణ శోభావికస్వరః. అగరు కస్తూరికా మిశ్ర చందనానులేపనజనిత సువాసనావాసి ప్రాంగణ శోభాసురః సుమిత్రాది యుక్తతయా శతానందాది సంధాయకతయాచ పురాతన వాల్మీకి మునివర్ణిత మిథిలానగర సంజాత సీతారాఘవ వివాహ మహోమ

హోత్సవ స్మృతికర విభాకరః కుమారోత్పత్తి నిదానతయా పార్వతీపరమేశ్వరపరిణయ మహోత్సవ సుందరః,శుభచిత్రలేఖా ప్రేరణయాచ, ఉషానిరుద్ధోద్వాహ భ్రమకరః స్వకన్యారత్న భూతాయాః మహాలక్ష్మ్యాః సుగుణగుణాకరేణ దీర్ఘాయుష్మతా శ్రీసత్యనారాయణ పరిణయ మహోత్సవః శ్రీమంత్రిప్రెగడ వంశ స్థూలముక్తాఫలేన రాజాశ్రీభుజంగరాజతిలకేనసమ్యక్సమకారి.

శ్లో॥ శ్రీరాజాంక భుజంగరాయ విబుధః పుత్ర్యాఃపరస్యోభయోః
శీతారాఘవయో రివాకృత కృతింవైవాహి కీంకామపి
నిర్వ్యాధఃకృత కీర్తిమద్భుతశతానందాచ సంధాయకాం
యద్యస్యామ పినాకరమ్యవిభవో యోగస్సుమిత్రాదిభిః. 4

మ॥ అలమంత్రి ప్రెగడాన్వయాబ్ధి శశియైయత్యంతశోభాధృతి
న్విలసత్కీర్తిని తానురాజగుటచే విఖ్యాతభాస్వద్యశః
కలనన్ వర్ధమనాటి వంశమణి వేంకట్రాముతో వియ్యమం
దెలసద్వైభవమొప్పఁ దుల్యులకుఁగాదే వియ్యముంగయ్యమున్. 5

ప్రాకృతము. చౌక్షిణదక్షిణ దిట్టుకృపాతమంకోయి వావదిట్టు రసంఅర్ధంజావ
దీ 'రూపకమర్ధంపూహూమమోడుడంపత్తం. 6

6. అయ్యగారి ఉమామహేశ్వర శాస్త్రిగారు.

ఈయన యార్వేల నియోగిబ్రాహ్మణుఁడు. కౌండిన్యసగోత్రుఁడు. ఆపస్తంబ సూత్రుఁడు. వయస్సు 56 సంవత్సరములు. ఈయన తండ్రి విశ్వేశ్వర శాస్త్రిగారు, తల్లి సూరమాంబ. వీరిచే శ్రీకృష్ణ చరితమను శృంగారకావ్యమును, గురుస్తవతారావళియను వేదాంతగ్రంథమును, వైరాగ్య బోధిని యనునొక గ్రంథమును రచింపఁ బడినవి. ఇక్కడి సాంఖ్యయోగా

ద్వైతశాస్త్ర పారదర్శి సంస్కృతాంధ్ర భాషాసాహిత్య పూర్ణుఁడు. ఈ భాషాద్వయ గ్రంథములందనేక విద్యార్థులను పూర్ణులను జేసినారు. ఈయన ప్రపితామహుఁడు అయ్యగారి పెదబాపయ్య శాస్త్రిగారు. పెద్దాపుర సంస్థానములో వత్సవాయి తిమ్మ జగత్పతి మహారాజుగారి యొద్ద ప్రధాన పండితులు. ఈయన పంచ రత్నములను సంగీత వర్ణములు తిమ్మ జగత్పతి మహారాజుగారిమీఁదఁజెప్పి యిరువదిపుట్ల యీనాము భూమిని బహుమతిగాఁ బొందిరి. అది యిప్పటి వఱకును మామహేశ్వర శాస్త్రిగారి స్వాధీనములోనే యున్నది. వీరి కుటుంబములోని వారందఱుఁ బూర్వము నుండియు విద్వాంసులై యుండుటం బట్టి చాలమంది శిష్య బృందముచే నయ్యగారను బిరుదాంక గృహనామముం బొందియుండిరి. "ఆరాధ్యవరులెల్ల నయ్యగారనిపిల్చు, కారణంబున నయ్యగారివారు" అని యీ మొదలయిన పద్యములు శైవ రత్నాకరమను నాంధ్ర గ్రంథమునందుఁ జెప్పఁబడి యున్నవి. వీరికి బొండాడవారు, కాళ్లకూరివారు మొదలగు నియోగి బ్రాహ్మణులు శిష్యులు. వీరి పినతండ్రిగారగు, అయ్యగారి వీర శంకర కవిగారిచేఁ జెప్పఁబడిన వ్యాఘ్రేశ్వర శతకమునందు వీరి వంశీయులను గురించి యిట్లు చెప్పఁబడి యున్నది. "గురుతర కౌండిన్యగోత్ర పవిత్రుండు, దెందులూరన్వయ దీపకుండు । భువిభక్తనరులలోఁ బూర్వగణ్యుండును మహితజ్యోతిర్నాథ మాన్యయశుఁడు । నీలకంధర దేవునిష్టతోఁబూజించి బొందితోఁ గైలాసపురముఁజేరె ॥ అమ్మహాద్విజునకు నాత్మజుండగుచును, నురుతేజమున నుదయించి మించి । హారునకు తనుధూప మర్పణంబుగఁజేసె, మోహంబువిడిచియు నోహిళయ్య ॥ ఆయోహిళయ్యకునాత్మజుండయిమించు, మల్లనారాధ్యుండుమహిమ వెలయు । శ్రీగిరిచెంతను శివపురంబొక్కటి నిర్మించియచ్చట నెమ్మినుండి । రాతిలోలింగంబు రమ్యంబుగాఁజూపి తనరఁబ్రతిష్ఠించె తథ్యమహిమ॥ అతనికినుదయించె నతులితతేజుఁడై, శివదేవనారాధ్య శేఖరుండు । పరగచండాలుని బ్రాహ్మణుఁగాఁజేసె శివదేవనారాధ్య శేఖరుండు ॥ ఆశివదేవున కాత్మజుండైనట్టి ఘనత

శక్తిలింగయ్యగారు । దుష్టజనరిబులు తోడరితన్నుబంధింప, ఘనతరశక్తిలింగయ్య గారు । ఏడహోరాత్రము లేకరాత్రముజేసె, ఘనతర శక్తిలింగయ్యగారు ॥ అమ్మహాదేవుని కాత్మజుండై పుట్టె, మహిని కేదారయ్య మాన్యయశుఁడు ॥ అట్టి కేదారయ్యకాత్మజుండైపుట్టె, యవనిలోఁదెలగనాహ్వయఘనుండు ! అభవుని పదభక్తి నఖిలవిద్యలు నేర్చి రాజసన్మానంబు రమణఁగాంచి । నిరతంబు శివు కడ నెమ్మనంబుననుండఁ గోరినాతండును గునలయేశు । పెదపూడిపురమును ప్రియమునవిమ్మన చయ్యననాతండు నెయ్యమెసఁగ । రాజరాజ నరేంద్రుఁడందు గమణనొసఁగె । నతఁడు శివుఁగొల్చుచుండె నత్యధికభక్తి । చిరతరానందనిల యేశ చిత్ప్రకాశ । భవభయవినాశ వ్యాఘ్రేశ పార్వతీశ ॥ ” అను మీఁది సంగతులం బట్టిచూడఁగా .నిక్కవి వంశీయులందఱు విద్యాసముద్రులును, భక్తాగ్రగణ్యులు, మహారాజ పూజితులనియుం దెల్లమగుచున్నది.

శ్లో॥ శ్రీమంత్రివర్య కులరత్న భుజంగరాయ
సత్కార్యవర్గ పరిపూర్తివిధాన దీక్షం ।
వామాంకగాబ్జ నయనాపరి భూషితాంగం
గౌరీసుతం గణపతిం శరణం ప్రపద్యే. 1.

శ్లో॥ శాంతం సైరిభదైత్య మర్దనకరీ కేళీ కటాక్షాదృతం
శ్రీహేలాపురవర్య వాసమభవం శీతాంశు రేఖాదరం
మంత్రిప్రెగ్డ భుజంగరాయ తనయా సమ్మోద సంపూర్తయే
మార్కండేయ మహేశలింగ మనిశం మన్మానసేభావయే. 2.

శ్లో॥ సూర్యచంద్రకుజసౌమ్యమంత్రిణో భార్గవార్కసుతరాహుకేతవః
మంత్రిప్రెగ్గడభుజంగరాట్సుతాం పాలయంతుసవరాంసదాముదా. 3.

శ్లో॥ శ్రీవల్లమన్నాటి కులప్రసూతం శ్రీసత్యనారాయణ నామధేయం
శ్రీహైమవత్యాఖ్యవధూసమేతం రక్షాంతుశర్వాచ్యుతపద్మగర్భాః. 4.

శ్లో॥ మంత్రిప్రెగ్డ భుజంగరాట్కులధరో ద్భూతార్ధ చంద్రాలికా
శ్రీమద్ధైమవతీ సమాహ్వయయుతో శ్రీవడ్లమన్నాట్కులే
జాతంవేంకట సత్యశౌరిమభవం ప్రాప్తా కుటుంబావనీ
జీయాద్బాంధవ వర్గసౌఖ్యజననీ శ్రీశప్రసాదాచ్చిరం. 5.

శ్లో॥ హైమవతీ హేమాభా హేమమయం భర్తృ సద్మరచయంతీ
సోమసమాన్ పుత్రాన్ జనయంతీ పరమణా చిరంజీయాత్. 6.

శ్లో॥ సుబ్బాంబికాభూద్భువి మేనకాంబా
భుజంగరాయో భవదద్రిరాజః
తయోరభూద్ధైమవతీ కుమారీ
తస్యాఃపతిర్వేంకట సత్యశర్వః. 7.

శ్లో॥ భుజంగశాయి సంపూజ్యో భుజంగ ప్రియనాశకః
భుజంగ భూషణః పాయా ద్భుజంగ ప్రభు శేఖరం. 8.

శ్లో॥ శ్రీకృష్ణరాయ పెదపూడి పురాధివాస
దివ్యాయ్యగారి కులరాజదుమామహేశః
శ్రీమంత్రిప్రెగ్గడ భుజంగమహీ మహేంద్ర కన్యా·
వివాహ సమయాశిష ఉజ్జగాడ. 9.

7. వేమూరి శ్రీరామశాస్త్రిగారు.

వీరిజన్మస్థలము నెల్లూరుమండలమున, కందుకూరుతాలూకా ధర్మవరము శివారు, కురుగంటివారి ఖండ్రికయను జువ్విగుంట అగ్రహారము. ప్రస్తుత నివాసము, బెజవాడ లేక నిజాముహైదరాబాదు. వెలనాటి వైదికులు. ఆపస్తంబసూత్రము, హారితసగోత్రము, వేమూరివంశము, హూణశకము 1870

వసంవత్సరము సెప్టెంబరు 15వ తేది గురువారమున జన్మించిరి. తండ్రిరామజోగిసోమయాజులుగారు తల్లి కోటమ్మ సోమిదేవమ్మగారు. తాత, అప్పనయాజులు అను లక్ష్మీనారాయణపౌండరీక యాజులవారు, లక్షణవేత్తలగు ఘనపాఠీలు. కాళహస్తిసంస్థానమునందాస్థాన విద్వాంసులుగనుండెడివారు. తండ్రివేద, శ్రౌత, ధర్మ, వేదాంత, శాస్త్రములయందు వేత్తలు. తల్లికిఁగల ధారణాశక్తి మిగులస్తవనీయము. వీరలిద్దఱు, అవిచ్ఛిన్నాగ్ని హోత్రులయి, యిప్పుడు ఏలూరునందున్నారు.

వీరు పిన్న వయసుననే వేదాధ్యయనమును, శ్రౌతమును, జ్యోతిషమును, కొంతవఱకు; తమతండ్రి పినతండ్రి మొదలగు వారలయొద్ద నభ్యసించిరి. తరువాత గురుకటాక్షముచే విద్వాంసులయిరి. తర్కాలంకారాది శాస్త్రములును, అవధాన కవిత్వాదివిద్యలును, వీరి కభిమానాస్పదములు. సంభాషణశక్తి వీరి సొత్తు. తల్లికిఁగలధారణాశక్తియే వీరియవధానధారణాశక్తికిఁబూర్ణాది యనవచ్చును.

1894 సంవత్సరములో బయలువెడలి నేటివఱకుఁ గన్యాకుమార్యాది కాశ్మీరాంతముగల భారతభూమియంతయు పాండిత్యప్రచారమునకై సంచరించుచున్నారు. ప్రథమమునఁగేవల సంస్కృతపాండిత్యముననే పురస్కరించుకొని, బయట వెడలినను ఇప్పటికి పదునాలుగు భాషలలో మాటలాడను, మూఁడు భాషలలోఁగవిత్వముచెప్పను, సామర్థ్యమును సంపాదించిరి. వీరిచే రచించబడిన గ్రంథాదులలో సంస్కృతమున "అవధానవిధానమ్" "గురుకల్పమ్" "నూతనోద్యానమ్" ఆంధ్రమున "ఆంధ్రసంగీత రత్నాకరము" "దేశభాషాకదంబము" హిందూస్థానిలో "ఖాఖాగోపాల రత్నాకర్" "సాంఘిక ప్రస్తావ్"

1898 లో శ్రీ బరోడామహారాజాగారి సమక్షమున పదునాలుగు గంటలలో సంపూర్ణ శతావధాన మొకటియొనర్పఁబడి బహుమతియొసంగఁబడినది.

1903 లో శ్రీకాశ్మీరమహారాజావారిని దర్శించి "గ్రైవేయకబంధ" మనుకవితా చమత్కృతిచే మెప్పించి, "మణికంఠ" మనెడిహారమును బడసిరి. పూర్వము దిగ్విజయార్థమై వెడలి సర్వజ్ఞపీఠాధిరోహణముఁజేసిన శ్రీశ్రీశ్రీ శంకరాచార్యులవారికి తరువాత, కాశ్మీరమునకు పాండిత్య ప్రచారమునకై వెడలి మహారాజావారివలన సమ్మానమునందిన ద్రావిడులు మఱియొక రెవరును లేరు.

1911 లో శ్రీజార్జిచక్రవర్తిగారి పట్టాభిషేక మహోత్సవ సందర్భమున వీరిచే రచింపఁబడిన "ఢిల్లీప్రభ" లేక "దర్బార్ కనేదా" యను సంస్కృతగ్రంథమును బరిశీలించి, ప్రభుసముఖమున, విద్వన్మండలిలోఁ బ్రథమకక్ష్యయందు గౌరవమొసఁగఁబడినది.

శ్రీజగద్గురు పీఠమగు, శృంగగిరియందు "సప్తలాభస్తుతి" యనుశారదాస్తోత్రమును శ్రీ శ్రీ శ్రీ సచ్చిదానంద శివాభినవ నృసింహభారతీస్వామి వారువిని, వీరికిఁగల శారదాభక్తికి సంతసించి యాశీర్వదించిరి. నిజాంరాజ్యమున ధార్మిక విషయములలోఁ దమకుఁ బ్రతినిధిగ వ్యవహరించుటకు నధికారపత్రమును గూడ నొసఁగిరి.

వీరిచరిత్ర మిదివరలో వంగదేశమున "సార్థక శతావధానీ"యనియు కాశీకథియ వాడలలో "అవిచ్ఛిన్నాహితాగ్ని వంశ" మనియు, మళయాళమున, "అపార చరితన్" అనియుఁ బ్రకరణోచితముగఁ బ్రకటితమై యున్నది.

వీరి కనిష్ఠ సోదరుఁడు విశ్వనాథశర్మ, యమ్. ఏ., యల్. టి., లై రాజమహేంద్రవరమునఁ గళాశాలలో నుపాధ్యాయులుగా నున్నారు.

అనుష్టుభమ్॥ కన్యాందాతుర్గృహేతశ్చ వంశయోరుభయోస్తదా
స్వస్త్యస్తుమహతాంధర్మ ప్రజాసంపత్తయేసదా. 1.

ఆర్యా॥ వేదైశ్శాగమనివహై। స్వమబుద్ధిర్నిరవధీర మాపిసమమ్।
నానావిధబలమపిభవ। రాగస్సాద్యేజనేలసేజ్జగతి॥

1 వేంకట	౧ హై
2 సత్య	౨ మ
3 నారాయణ	౩ వ
4 రావు.	౪ తి.

ఆర్యా॥ హైమవతీవప్రబలా సహనాసీతేవ విజయవత్కామాన్
లక్ష్మీవత్సుఖదేయం ప్రకరణతస్సాస్య ద్వధూర్వరస్యాస్య. 3.

ఆర్యా॥ వేంకటయివదోషఘ్నః సత్యమివాతిప్రియో భవన్ నిరతమ్
నారాయణవచ్ఛ్రీమానస్యా వధ్వావరోఽయమపి భవతత్. 4.

శా॥ లక్ష్మీస్స్యాద్విజయేన మంగళకృతా సత్యేన నారాయణ
శ్చైవస్తో నిజభాగ్యతోఽద్యమహ దాశీర్వాద పాత్రంపరమ్
ఇత్యేవం విజయోఽస్తు సత్యమపియ ద్వచ్మీతి తద్గీయతాం
దంపత్యోరనయో స్స్వనామయుగళే హిత్వానతిః కేవలమ్. 5.

సీ॥ శుభకార్యసరణిబల్ షోకులపాల్జేయు
వారలెందఱో జమీన్దారులందు
దూరదర్శులుచెప్పఁ దోఁచినదే చేయు
వారలెందఱో జమీన్దారులందు
వితరణంబున్న వివేచనశూన్యులౌ
వారలెందఱో జమీన్దారులందు
అగ్రజన్మకులయ్యు నవనతిసెంచని
వారలెందఱో జమీన్దారులందు

గీ॥ గానియటువంటిదొక్కఁడైనఁ గానఁబడదు
మంత్రిప్రెగడాఖ్యవంశజ మణిభుజంగ
రాయనందుండు సత్కవిరాజభక్తి
పూర్వపుణ్యమొ శివమహాపూజఫలమొ. 6.

ఉ॥ రాజనియంద్రుఁ గాక శశి, రాజని వచ్చి పవిత్రుఁ గాక తా
మ్రాజుఁగ నెంతుఁ గాక ధనరాజను రాజన నేమి కీర్తి యో
రాజను మాత్రఁ గాక కవిరాజుఁగఁ గూడ గణింపనర్హుఁ డౌ
రాజభుజంగరాయఁడె విరాజితకీర్తి విశాలుఁడయ్యెడున్. 7.

క॥ మంగళమోయి మహేశ ధ
రాంగనపతి మంగళంబు హంసాశ్రయ చూ
ప్తుంగన్ మంగళమగు స
త్సంగతులకు మంగళంబు సతతము జననీ. 8.

1. మంత్రిప్రెగడ
2. రాజాగారి
3. పండితకవుల
4. సభవిషయము.

8. కొప్పవరపు కవిసోదరులు.

వీర నివాసస్థలము గుంటూరు జిల్లా నరసారావుపేట తాలూకా కొప్పరము గ్రామము. ఆశుకవిచక్రవర్తులు. శతావధానులు. తండ్రి కొప్పరపు వేంకటరాయఁడుగారు. తల్లి సుబ్బమాంబగారు. ఆఱువేలనియోగిబ్రాహ్మణులు. ఆపస్తంబసూత్రులు. కౌండిన్యసగోత్రులు. జన్మదినములు 1. పార్థివ సంవత్సర కార్తీక శుద్ధ ౭ గురువారము. 2 సర్వజిత్సంవత్సరపుష్య బ ౧ శుక్రవారము. గురువులు-1 బ్ర॥ పోతరాజు రామకవిగారు, 2 బ్ర॥ రామడుగు రామకృష్ణశాస్త్రిగారు, వీరు, అష్టావధాన, శతావధానాశుకవిత్వసభ లిప్పటికి దాదాపు 150 కన్న నెక్కుడుగ జరిగించి, అచ్చటచ్చట సర్వులచే బిరుదమండనములఁ జెక్కువడసిరి. (1) ఆలవాలపక్కురులో బ్ర॥ ఆదిరాజు తిరుమలరావుగారి మహాసభలో, “ముంగాలి బిరుదుఅందె” యను

(2) మణికొండాస్థానమున మ॥ శ్రీతాటిరెడ్డి గోపాలరెడ్డి జమీందారు వారిచే "బాలసరస్వతీ" బిరుదమును, (3) నెల్లూరులో మహాసభాజనులచే "ఆశుకవీంద్ర సింహ" బిరుదమును, (4) బుచ్చిరెడ్డిపాలెములో మ॥ బెజవాడ పట్టాభిరామరెడ్డిగారిచే "విజయఘంటికా" బిరుదమును, (5) మదరాసు మహాజనసభలో మ॥ విజ్ఞానచంద్రికామండలి వారిచే "ఆశుకవిచక్రవర్తి" బిరుదమును, (6) మఱియొకసభలో "విజయఘంటికా" బిరుదమును, (7) గుంటూరులో మహాసభాజనులచే "కుండినకవిహంస" బిరుదమును, (8) అందే సోమసుందరేశ్వరాలయసభలో "కవిరత్న" బిరుదమును, (9) బాపట్లలో మహాసభాజనులచే "అవధాని పంచానన" బిరుదమును, (10) మార్టేరులోమహాసభాజనులచే "కథాశుకవీశ్వర" బిరుదమును, (11) ప్రకృతము మాచే మహాసభలో "ఆశుకవిశిఖామణి" బిరుదమును, బొందిరి. వీరింత కాలమును, అవధానాశుకవిత్వ సభలఁ గడపి యిప్పుడిపుడే గ్రంథరచన కారంభించిరి. కాని, ఇంతకుమున్ను కొన్ని శతకములను దత్తుల్యములగు కొన్ని చిన్నిపొత్తములను రచించియున్నారు. వీరు, ఆశువున నానావిధవృత్తములతో నెట్టికథనైనఁ బ్రబంధశైలిగ గంటకు 500 పద్యములు రచించు సామర్థ్యముగలవారు, వీరొకపర్యాయము పన్నిదమునకై మార్టేరు సభలో గంటకు 720 చొప్పున నొక యరగంటకాలము మను చరిత్రమాశువుగ రచించిరఁట. వీరిపై నితరులగు మహాకవులు రచించిన ప్రశంసా పద్యము లొకసహస్రము కెక్కువయుండును. వీరింతవఱకు రచించిన పద్యములన్నియు, వ్రాసియుంచినచో సుమారు మూఁడులక్షల కెచ్చుగాఁగలవని సహృదయుల యభిప్రాయము. వీరిరువురును సోదరులు. వీరికింక నిరువురు సోదరులు కలరు. అందుఁ బ్రథములు, అష్టావధానమునఁ గృతకృత్యులై శతావధానమునకుఁ బ్రయత్నించుచున్నారు. గంటకు 200 పద్యము లాశువుగఁ జెప్పఁగలరు. వీరిపద్యము లీ గ్రంథమందు మఱియొకచోఁ గాన్పించును. వీరి పిన్నతమ్ములును గవిత్వము చెప్పఁగలరఁట. వీరి గృహమును జా-

చిన యొక కవి "కవితపుట్టిల్లు సోదరకవులయిల్లు" అని చెప్పిన గీతపద్య పాదమునుబట్టియే సర్వమును గ్రహింపఁదగియున్నది. జగద్విఖ్యాంత కీర్తులగు వీరి విషయ మింతకన్న వ్రాయుట పునరుక్తి.

సీ॥ పితృదేవతాఋణంబతి భక్తినాందీము
ఖమునదీర్చికొన్న యమలబుద్ధి!
తగ "సఖాసప్తపదాభవ" యనిపల్కి
యబలఁ బ్రేమించు గృహస్థమౌళి!
"నాతిచరామి" యన్నైగమోక్తినిసర్వ
హితముగఁ దెల్పినయుతవచస్క!
సంతానసౌభాగ్య సంధాయకునిగాఁగ,
నగ్నినభ్యర్చించినట్టి సుకృతి

గీ॥ శ్రద్ధయును, వేడ్కమనమున సంచడింపఁ
బరిణయపు వేళనీపల్కు పల్కులెల్ల
మఱచకరొ, హైమవతిఁగూడి వరశుభంబు
లందికొనుమయ్య! సత్యనారాయణయ్య! 1.

మ॥ అడుగన్నేరనివారి, నర్థులఁగవీంద్రాళిన్ బుధవ్రాతమున్
గడుశ్రద్ధంబరికించి, ప్రేముడినిఁగాంతుంచీర్చి "యామామయ
ల్లుఁడెయా"నంచు జగంబుమెచ్చుకొన, సుశ్లోకంబు రాణింపు, నీ
నడకన్ముంగలివారికిం దెలుపుమన్నా! సత్యనారాయణా! 2.

మ॥ భయముంభక్తియు శ్రద్ధయుంగవులపైఁ బాటింపుమవ్వారి నీ
కయముంగూర్చి, యశమ్మొసంగఁగల వారవ్యంబులింకేల, నీ
పయిఁగూర్మిన్ వచియించినారమిది, యాపైనీహితంబేవిధం
బయినన్ సమ్మతమే! రహస్యమిదివత్సా! సత్యనారాయణా! 3.

సీ॥ కన్నబిడ్డలకన్నఁ గడుఁ బ్రేమ ననిశంబుఁ
పరిచారికాజనం బరయుమమ్మ
కులదైవతములందు, గురువులయందుఁ బె
ద్దలయందు నతిభక్తిఁ గొలుపుమమ్మ
పతిదేవతామణి ప్రకటచరిత్రముల్
నేర్చి తద్ధర్మముల్ నెఱపుమమ్మ
అలుదూఱెఱుఁగక యత్తమామలస ప
ర్యలఁదన్పి మంచిపేరందుమమ్మ

గీ॥ మగఁడు దేవుం డటంచు నమ్మఁగదవమ్మ
కవులయాశీః ఫలంబులుగాంచుమమ్మ
మాభుజంగ నృపాలుని మానసీయ
యశము నిల్పంగవమ్మ మాయమ్మ కావ! 4.

సీ॥ కూడబాయక యాట పోడుముల్ జూపు నె
చ్చెలులగారవమునఁ దలఁపుమమ్మ
పొత్తిళ్లనుండి నిన్నెత్తి పెంచినదాదు
లను నర్మిలిని జూచి తనుపుమమ్మ
బీదసాదలపట్లఁ బ్రేమంబు నెఱపి "చ
ల్లనితల్లి" యనుపేరునందుమమ్మ
దౌహిత్రలాభంబుఁ దండ్రిగారికిఁగూర్చి
మంచిసంతానంబుఁ గాంచుమమ్మ

గీ॥ సకలసామ్రాజ్య సౌభాగ్యశాలినివయి
పౌరవర్గోక్తి నీయత్తవారియింట
సర్వమంగళయనఁ బ్రీతిసల్పు వేళఁ
దేజరిల్లఁగ హైమవతీకుమారి. 5.

శా॥ శ్రీభద్రాంకు భుజంగభూషితమహామూర్తిన్ గాత్రధర్మాఢ్యతా
శోభిన్ హైమవతీకళత్రుం, విబుధస్తోత్రార్హచారిత్రుస
త్యాభిఖ్యున్ శ్రితసద్గణావనకళాప్రాజ్ఞోజ్జ్వలాకారు, నా
త్మాభున్ హైమవతీ కళత్రుండల విశ్వాధీశ్వరుం డోముతన్. 6.

సీ॥ ఆత్మప్రభావ శక్త్యుజ్జ్వ లత్వమలర, ర
వి, పితృసుఖంబుఁ గావించుచుండ
హృదయప్రసాదసంపద దోఁపఁ జంద్రుండు
మాతృసౌఖ్యముఁ గూర్చిమనుచుచుండఁ
బరివార పరవైభవము మీఱనంగార
కుండు, భ్రాతృశుభంబుఁ గొల్పుచుండఁ
గర్మవిజ్ఞానాదిక మురవింప, బుధుండు,
కరముఁ బ్రజ్ఞ నొసంగి కాచుచుండఁ
దేజోబలాఢ్యతన్ దీపింప, గురుఁడు, సం
తానసంతోషంబుఁ దార్చుచుండ
మహనీయవాహనమహిమంబు వెలయ, శు
క్రుఁడు భోగగరిమంబు నడపుచుండ
సుఖదీవనసమృద్ధిశోభిల్ల, శని, ముహు
యుర్భాగ్యమిడి, కృపనోముచుండ
వనతటాకాదికల్పన, ననల్పయశంబు
పొసఁగ రాహువభీష్ట మొసఁగుచుండ

గీ॥ ననుపమానూనదాన విద్యానిరూఢి
యమరఁగాఁ గేతు వమృతపదాభిలాష
మొనరసేయఁగ నిత్యవృద్ధివిగణింత్రు
గాత ! మానాన్న దంపతుల్ ధ్యాతయశులు. 7.

సీ॥ శ్రీరస్తువిజయో஽స్తు ధీరస్తుతేజో஽స్తు
స్థిరతరాయుర్భాగ్య సిద్ధిరస్తు
ఆరోగ్యమస్తు మహైశ్వర్యమస్తు స
ద్బుద్ధిరస్తు జగత్ప్రసిద్ధిరస్తు
పుత్త్రపౌత్త్రాధిక భూరిలాభో஽స్తు ప్ర
శాంతిరస్తు నితాంతదాంతిరస్తు
స్వస్త్యస్తు సత్కవిస్తవనీయమతిరస్తు
నీతిరస్తు సమస్తభూతిరస్తు

గీ॥ వామిహాతథాస్తటంచు దీవనల్గానర్చి
నట్టివిప్రులస్వస్తిమంత్రారములు స
ఫలములగుఁగా తసన్మనోబలముకలిమి
హైమవతికనిసత్యనారాయణునకును.

సీ॥ గణ్యలో వాణీహిరణ్యగర్భులయందు
వాగనుసరణమై వఱలెనెద్ది
నంద్యలో శ్రీరమానారాయణులయందు
హృదయానుగతమయి యొసఁగెనెద్ది
భవ్యలో పార్వతీ పరమేశ్వరులయందు
నైకరూప్యమ్మయి యమరెనెద్ది
దృశ్యలైనయరుంధతీ వసిష్ఠులయందు
సత్ప్రదారూఢమై జరిగెనెద్ది

గీ॥ అద్దియనుకూల దాంపత్యమఖిలచాతుర్వి
ధపురుషార్థ ఫలప్రదం, బాసురవిచిత్రసు
ఖప్రదము, సత్యభాగ్యలాభప్రదమ్ము ది
తిరముగ గ్రహింపుఁడీ వధూవరులువిన్నారు

లఘుటీక:— 1. భద్రము=వృషభము, శుభము. 2. భుజంగ=శేషాహి, భుజంగరావుగారు, 3. గోత్రము=పర్వతము, వంశము. 4. హైమవతి=పార్వతి, వధువునామము. (హైమవతి) 5. విబుధులు=దేవతలు, పండితులు, 6. సత్య=నిజము, సత్యనారాయణమూర్తి. (నామైకదేశము) అనువరుఁడు. 7. అభిఖ్య=కీర్తి, పేరు. 8. సద్గణము=నక్షత్రసమూహము, విద్వత్సమూహము. 9. కలా=చంద్రకళ, నేర్పు. 10. ఉజ్జ్వలము=స్వచ్ఛము, శృంగారము. 11. ఆకారము=రూపము, చేష్ట.

9. ముప్పాళ్ల జానకిరామ శాస్త్రిగారు.

వీరు గుంటూరుజల్లా సత్తెనపల్లి తాలుకా ముప్పాళ్లగ్రామవాసులు. ఆర్వేల నియోగి బ్రాహ్మణులు. ముప్పాళ్ల కుశలవరామామాత్యునకును హనుమాంబికకును బుత్త్రులు. ఖరనామసంవత్సరజ్యేష్ఠ బహుళ ౧౦ బుధవారము భరణీ నక్షత్రమున రాత్రి పదమూఁడు గడియల కుజీవస్థ కుంభలగ్నమున జననమొందిరి. నేటి కిరువదిమూఁడవ సంవత్సరము. పదునెనిమిదవ వత్సరమున అష్టావధాన శతావధానా శుకవిత్వముల హయగ్రీవదేవతాదయా విశేషమున నిష్టసిద్ధినడసిరి. వింశత్యబ్దమున జ్యోతిష విద్యాధ్యక్షులును గురిజేపల్లగ్రహారికులును వీరిమాతులుండునగు శ్రీగిరిరాజా చంచయామాత్యునివలన జ్యోతిషజ్ఞానంబు వడసిరి. మార్కాపురంబున శ్రీమదిండియాచక్రవర్తియగు జార్జిప్రభు పట్టాభిషేక మహోత్సవకాల మందాశుకవిత్వసభసల్పిరి. నాడు మ॥ రా॥ రా॥ శ్రీ. ధోరసామయ్యరు డిప్యూటి కలెక్టరు వారియాధిపత్యముక్రింద సభ జరుపఁబడి పురవాసులచే విజయఘంటయు శ్రీవారిచే వివిధసత్కార్యములును బొందిరి. నాటికి చంద్రమహాదశా శుక్రాంతరము. చాగంటివారిపాలెమ్మున మ॥ కలిగొట్ల కోటిరెడ్డిగారు సభజరిపించి నూటాఱులో నఁగి చతురంతయానారోహణ గావించిరి. ఏకవింశతివత్సరమున రవ్యంతరమందు నంద్యాల కర్నూలుపురములలో శతావధానములు

సత్పుత్రులయు సత్కృతులనందుటయు నాసేతుహిమాచలపర్యంతమును దర్శించుటయుంగలిగె. పోతారెడ్డిపేట జమీందారులగు మ॥ అనంతరెడ్డిదేశాయి గారి సభాస్థానమున విద్వత్కవుల సన్నిధిని పండిత కవిశరభంబను బిరుదంబును వడసిరి, నాటికి కుజదశారాహ్వంతరము. నేటికి గుర్వంతరము జరుగుచున్నది. వీరిచేరచింపఁబడిన గ్రంథములు:— 1. మనోరమనాటకము, 2. కన్యకాపరమేశ్వరీనాటకము, 3. హనుమచ్ఛతకము, 4. వేదాద్రి నృసింహ శతకము, 5. రామేశ్వరీయము. 6. లక్ష్మీసహస్రము (ప్రస్తుతము తెనిఁగించు చున్నది.

శా॥ శ్రీమన్నైత్రజ వివాహవేళ మణిభాక్సింహాసనం బందుజా
యామోదోజ్జ్వల మందహాసకలితా త్స్మేరాముఁడూర్వ్యాంగ్రజా
త్స్నేహాఖండ కలావిభూషణుఁడు నిస్తుల్య ప్రభుండీశుఁడుౘ
ప్రేమం బ్రోచెడు గాత హైమవతి సాధ్విన్ సత్యనారాయణున్. 1.

మ॥ కుతుఁడాస్కందుఁడు స్తన్యపానమునకై సొంపారఁగాఁబల్లియుం
కతలంబందునఁ జేరఁబార్వతి శిశూత్కర్ష ప్రహర్షంబుచే
హితమేపారఁగఁ జుంచుదువ్విదయ నెంతేగాంచు నాచూడ్కులన్
పతిమ్ముంజూచెడుగాత హైమవతియోషిత్ సత్యనారాయణున్. 2.

సీ॥ ప్రావృడారంభప్రభా కృష్ణకందవ
ద్దివ్యరూపాంశువుల్ దిశలఁబర్వ
జలముక్ప్రభూత నిస్స్వనమట్టగంభీర
వాక్ప్రభావంబు పరిఢవిల్ల
విద్యుద్విభాఛాయ విస్మయాంతూరమై
కౌస్తుభరత్న ప్రకాశములర
పాకశాసనధను ర్భంగిభాస్వన్మాళి
శిఖిపింఛమువరుసల్ శ్రీవహింప

గీ|| గజ్జెలందెలు ఘల్లుఘల్లుమని మ్రోయఁగ ఘల్లురంచు
వేణువూదుచు నర్తించు చిన్నికృష్ణుఁ
డాయురారోగ్య సంపదలమరఁగూర్చు
హైమవతిలక్ష్మి సత్య నారాయణులకు. 3.

చ|| కలముఁలో సంగుచేడె సురకాంతలనోము ఫలంబులక్ష్మి ప్ర
జ్వలితయశోలలామ నవపారసలోచన భక్తలోకపా
ర్శ్విలయగుణాభిరామ కరుణించివధూవరులన్ శుభమ్ములన్
సలలితరీతిమన్నిజయ సంపదలిచ్చెడు గాతనిచ్చలున్. 4.

ఉ|| ధీయుతుఁడైనబ్రహ్మ జగతిందగభూతములన్ సృజించివా
చాయుతులన్ బొనర్చఁదన చాననుసాయము గోరవేడ్కవా
క్ప్రియము గూర్చిలోకులకుఁ జెల్వునిగూడి సుఖించువాణిదా
రాయనితోడఁ బ్రోచు సుకరమ్ముగ దంపతులన్ సదాకన
ద్గేయులఁజేసివిద్యలఁ బ్రతిష్ఠనొసంగి చిరాయులన్లుగన్. 5.

10. వల్లూరి వేంకటరామలింగ శర్మగారు.

పాపరాజు వీరరాఘవ శర్మగారు.

వీరి జన్మస్థానము, నర్సారావుపేట తాలూకా యల్లమంద గ్రామము. వలూరి వేంకట రామలింగశర్మగారు, ఆఱువేల నియోగబ్రాహ్మణులు. ఆప స్తంభసూత్రము. కౌండిన్యసగోత్రము. తండ్రి వేంకటలక్ష్మణకవిగారు. తల్లి మహాలక్ష్మాంబ. సర్వజిన్నామ సంవత్సర కార్తీక శుద్ధత్రయోదశి జన్మ దివసము.

పాపరాజు వీరరాఘవశర్మగారు:—వీరు ఆఱువేల నియోగబ్రాహ్మ ణులు. అపస్తంబసూత్రము. కాశ్యపసగోత్రము. తండ్రిహనుమంతరాయఁడు గారు. తల్లి జానకమ్మంబ. సర్వధారిసంవత్సర శ్రావణబహుళ చతుర్దశి జన్మ దివసము.

వీరిరువురు కరణీక, అసిస్టాంటు కరణీకోద్యోగిళులు. ఉభయకవిత్వములయందుఁ బ్రవీణులు. అష్టావధాన శతావధానములు చేయఁగలరు. సంగీతవిద్యయందుఁ బ్రవీణతకలదు. ఆశుకవిత్వముఁ జెప్పఁగలరు. వీరు రచించిన గ్రంథములు:— 1. శ్రీకోటేశ్వరశతకము. (ఏకప్రాస కందములు) 2. వసుమతీ వసంతనాటకము, 3. జయశీలనాటకము. 4. కాంతామణినాటకము. 5. భస్మాసురోపాఖ్యానము. (పద్యకావ్యము) 6. లంబకర్ణుతుని నమ్మిన దీర్ఘదంష్ట్రుని ఫార్సు

సీ॥ శ్రీరమణీమనోహారస భానుండు
భూతసంతాన ప్రపోషణుండు
పారరుచిస్ఫుట చాంపేయవసనుండు
వికసితాంభోజాతవీక్షణుండు
నవరత్నయుతకంకణ స్ఫురద్బాహుండు
తతదయాలోక వీక్షితగుహుండు
పాలితపీయూషభుక్ప్రకాధీశుండు
తాపసవర్గజనతా వశుండు

గీ॥ సైవలక్ష్మీసతీ నాధుఁడనవరతముఁ
గాంతమిన్నహైమవతిని గాంతివిజిత
రతిమనోహరు సత్యనారాయణాఖ్యు
మించుకారుణ్యము ననురక్షింపుఁగాత. 1

చ॥ నిమిషముబీడి యున్నిలువ నేరకనొక్క పయోజనేత్ర శీ
ర్షమునధరించి యొక్క జలజాత నిభాననఁజారువామ భా
గమునవహించి మేత్రలతినుఖంబులఁగాంచు శశాంకమౌళి తా
నమరుచు నీవధూవరులకంచితమౌ ననురాగబంధముల్. 2.

సీ॥ అతులమానీధనోన్నతిసాటిగాక్ష
నలకుబేరుఁడుశివు నాశ్రయించె
సతతమానీదాన చతురతకీనగాక
బలిదానవేంద్రుండుఁ బట్టెనడుగు
విశదమానీకీర్తి విసరమ్ము సరిగాక
బహుళక్షయతనొందెఁ బంకజారి
స్తన్యమానీదుతేజస్స్ఫూర్తిఁ బోలక
హరిదక్షిణోత్తరా యనములొందె

॥ నిరుపమానకలాప్రౌఢి నీకుసాటి
గాకఁ బంచశరుండ నంగతవహించె
నహహ! మంత్రిప్రెగడ జననాబ్ధిచంద్ర
సకలకవిగేయరాజా భుజంగరాయ. 3.

సీ॥ పక్షపాతములేక పాలింతువనుటకుఁ
ప్రజలందఱానంద పడుటసాక్షి
ఘనకలాజ్ఞాతృత్వకరుఁడ వటంటకు
వందితావనదీక్ష పదమెసాక్షి
ప్రకటభోగవిభూతిపరుఁడ వటంటకు
నిరతసౌఖ్యానంద నియతిసాక్షి
తామసరహితనిదానుఁడ వనుటకు
ఘనమైనశాంత విగ్రహమెసాక్షి

గీ॥ యెదుటికష్టప్రవర్తన మెఱుఁగ వనుట
కాత్మపోషకసమ్మోద మదియెసాక్షి
వసుధమంత్రిప్రెగడవంశ వార్ధిసోమ
సరసగుణగణగేయ భుజంగరాయ. 4.

మ|| అవనీమండలమందుఁ బ్రీ. కలియుగంబందీ విధానంబుగా
గవిలోకంబును జేపచేత్తలను సత్కారంబుగావించిరే
నవభోజావనినాయకుండవను కన్న జ్వేఱులేదన్నఁగన్
గవిలోకేశ్వర శిష్టపాలన భుజంగక్ష్మాతలాధీశ్వరా. 5.

11. పాపరాజు వీరరాఘవశర్మ గారు.

శా|| శ్రీకారుణ్యగుణాలిభూషితుఁడు రాజీవాయతాక్షుండు సు
శ్లోకుండర్యమకోటితేజుఁడు బుధస్తోమాభివంద్యుండు గా
రీకాంతాప్తుఁడు రామమూర్తివిభవశ్రీకాముఁడై సర్వదా
శ్రీకళ్యాణుల నీవధూవరులరక్షించున్ శుభస్వాంతుఁడై. 1.

ఉ|| శ్రీగిరిజామనోంబుజ పరిభ్రమణాత్తమిళిందుఁ డాశ్రితో
ద్యోగనిరూఢి సంతతదరోన్నతిసద్వరదాత శేముషీ
రాగుఁడపారధీరుఁడు సురప్రకరోత్తముఁడైన శంకరుం
డీగరువంపుదంపతుల శిష్టసుఖంబులొసంగి బ్రోచుతన్. 2.

క|| శ్రీరమణీసుతుఁడ సద్భుశ
చారిత్రుఁడు సర్వదేవసంపూజ్యుఁడుం
డారయనీ దంపతులక
పారసుఖంబులనొసంగి పాలించుదయన్. 3.

సీ|| ప్రసవాయుధారిచే భంగమొందకయున్న
కనకాద్రి సంకాశమునఁగవచ్చు
కుంభసంభవునిచే ఘూర్ణఁజెందకయున్న
వనరాశినీ శాశ మనఁగవచ్చు

నాయోధనస్థలి నన్నుతమాడక యున్న
యమితనాభాభిమ్రాది యనఁగవచ్చు
కామతో స్పృఁగా గొండ గుహలదాఁగక యున్న
సింగంబునొకసాటిఁ జేయవచ్చు

గీ|| ధైర్యగాంభీర్యసత్యప్రతాప కళల
నంచుసత్కవులెందు వర్ణించుచుండఁ
బరగుమంత్రిప్రెగడవంశ వార్ధిసోమ
సరసగుణగేయరాజా భుజంగరాయ. 4.

సీ|| కుటిలపాదంబులఁ గులుకునంచయదెంత
బిచ్చమెత్తెడురుద్రు సెంపదెంత
సారసాహిత్యుఁడైన రేతేనిసొబగెంత
పాతాళమునదాగు ఫణిపుఁడెంత
తుహినావృతంబైన మహీధరేంద్రంబెంత
శరధిలోమునిగిన శంఖమెంత
శ్వసనాహతంబైన శారదాభ్రమదెంత
రాగయోపరమేష్ఠి రాణియెంత

గీ|| యనుచుమీకీర్తి హరిసహరాబ్జశేష
గిరిదరాంబుదభాపల గేరిమెరసె
వసుధమంత్రిప్రెగడవంశ వార్ధిసోమ
సరసగుణగేయరాజా భుజంగరాయ.

12. నందగిరి శేషగిరిరావుగారు.

వీరు ఆ 1880 సంవత్సరములో జన్మించిరి. మధ్వబ్రాహ్మణులు. విశ్వామిత్రగోత్రము. గుడివాడ తాలూకా అంగలూరుగ్రామ వాస్తవ్యులు.

తండ్రిరామచంద్రరావు పంతులుగారు. తల్లికుంలమ్మ. వీరుశతావధానమును జక్కఁగాఁజేయఁగలవారు. వీరు రచించిన గ్రంథములు:—1. అవధానదర్పణము, 2. దివ్యచిత్రీయము, 3. చంద్రిక మొదలగు గ్రంథషట్కమును రచించిరి. అంగలూరులో " ఆంధ్రవాణీరత్నమాల " యను గ్రంథమాలను స్థాపించినవారు.

శా॥ శ్రీమద్హైమవతీ సతీయుతమముం శ్రీసత్యనారాయణం
యందృష్ట్వాహృది సంస్మరామ ఇవరుక్మ్రీమాని నీనాయకం
పాయాదీశవశంకరీబుధజన క్షేమంకరీశంకరీ
కారుణ్యం సముపేయుషే ప్రదదతీ సౌభాగ్యదీర్ఘాయుషీ. 1.

సీ॥ ప్రకృతిపూరుషులట్లు పరమభద్రాత్ములై
యుద్గాఢ మైత్రితోనుండుగాత
భారతీబ్రహ్మలభాతి విఖ్యాతులై
ఘనకళాభ్యుదయంబు గాంత్రుగాత
శ్రీమాధవులరీతి స్థిరకీర్తిగాంచియు
హీనసంస్థితితో రహింత్రుగాత
పార్వతీశ్వరులట్లప్రథితులై సుమనోభి
గణ్యసంతానంబుగాంత్రుగాత

గీ॥ అత్తమామలు పితలునత్యంతముదము
గాంచునట్లుపురోవృద్ధి గాంత్రుగాత
వినుత నూతనదాంపత్యమున రహించు
హైమవతియును సత్యనారాయణుండు. 2.

సీ॥ మాంసాశనులభూమి మసలకభర్తరం
జించుసీతమ్మవైచెలఁగుమమ్మ

పలువురనోళ్లలోఁబడకుండఁ బ్రియమ్మలిసం
భావించు వాణివై పలుకుమమ్మ
ఇల్లిల్లుదిరుగక హృదయేశ్వరుభజించు
నిందిర వౌచుఁ బెంపొందుమమ్మ
పంకగతిని వీడిపతిని సంసేవించు
గంగాభవానివై గ్రాలుమమ్మ

గీ|| చండికాభిఖ్యఁగనక యీశ్వరునిఁగొల్చు
నార్యవై సమ్మదంబున నలరుమమ్మ
హైమవతి! భవదాత్మాభిరాముఁడైన
సత్యనారాయణుని పూజసలుపుమమ్మ. 3.

సీ|| సత్కవిజనచిత్తజలజాతపాళికి
నాహ్లాదకారణంబగుటవలన
శస్తగుణాంచిత సత్యనారాయణ
స్వామికి నర్పింపఁబడుటవలన
గణనీయసద్గుణమణిగణగర్భర
త్నాకరంబునఁబుట్టి నందువలన
వినుతసువర్ణశోభిత హృద్యబహువిధా
లంకారములతోడి లంకెవలన

గీ|| వలఘుకవితారమయును శ్రీహైమవతియు
నిత్యమోలలాడింపరే? వినయశోభిఁ
బ్రథితమంత్రిపెగడ వంశరాజవర్య
సకలసముదాయగేయ భుజంగరాయ. 4.

ఉ|| శ్రీమదనంతవైదుషివిశిష్ట జనాదరణంబుతోడ, ని
స్సీమవిభుత్వసంపద లశేషబుధేంద్రసపర్యతోడ, శో

భామహితంబులై నెలయుభాసిలు వాక్యలలాము, తన్మామరు
తోన్నము, భుజంగ రాయకవిపోము, రమాధవుడోముతంగృపన్ 5.

13. వల్లూరి రాజకవిగారు.

వీరి నివాసస్థలము గుంటూరు జిల్లా నరసారావుపేట తాలూకా యల్లమంద. వీరురక్తాక్షి నామసంవత్సరపుష్యశుద్ధ 8 మంగళవారము కర్కాటక లగ్నము, ఉత్తరాభాద్రనక్షత్రమున జన్మించిరి. కరణము. ఆరువేలనియోగి. ఆపస్తంబసూత్రము. కౌండిన్యసగోత్రము. తండ్రినృసింహకవిగారు, తల్లిరాజ్య లక్ష్మాంబ. 1. లక్ష్మణకవి. వీరుజాంబవతీ పరిణయమనుమూఁడాశ్వాసముల గ్రంథమును రచించిరి. 2. వరదకవి. వీరు బిల్హణనాటకాదులు రచించిరి. మాతామహుఁడు మంచికంటిపాపకవి. మేనమామలు, 1. రామకృష్ణకవి 2. వీరకవి. ఈరాజకవిగారు షోడశకర్మాధికారి. నాలుగితములు సంహితఉపని షత్తులుఁజదివినారు. జ్యోతిషమందు ముహూర్తజాతకభాగములు కొంతవఱ కుఁ జదివిరి. గ్రామోద్యోగపరీక్షలయందు (గుడ్ క్లాసుసర్టిఫికెట్టులు) పొం దిరి. లౌక్యవ్యవహారములయందుఁ జాలనిపుణులు. ఈయన రచియించిన గ్రం థములు. 1. సేతుపథసీసార్ధచతుర్వింశతి. 2. శివమహత్త్వము (తెలుఁగు) 3. ధర్మాంగచరిత్ర, 4. త్రికూటాచలమాహాత్మ్యము, ఇవిపద్యకావ్యములు. 5. గోపాలరాయబారము. 6. పద్మవ్యూహము. ఇవినాటకములు. ఇంకను అనేకచాటుధారాపద్యములు రచించియుండిరి.

శా॥ శ్రీకాంతాకుచకుంకుమాంకలలిత శ్రీవత్సవక్షుండులో
కైకత్రాణపరాయణుండు శివలోకేశాదిసర్వామరా
నీకస్తోత్రపదుండు శౌరికరుణానీవ్వీక్షించి భూషాంబరా
నేకైశ్వర్యములన్వధూవరులకిదా నే ప్రొద్దులున్ బ్రోవుతన్. 1.

సీ॥ శ్రీరుక్మిణీవధూశ్రీకరాధరసుధా
పానమత్తుండు గోపాలమూర్తి

యచలాత్మజాతుందిలాలింగనక్రియా
　　　వందలోలురదుబాలేందుమౌళి
భారతీమృదుగండ భాగచుంబనహేవ
　　　భావసంలోలవాణీవిలాసి
పౌలోమికేళికావేళాగళోన్మిశ
　　　న్మణితానుమోదిరంభావినోది

గీ॥ ఇంపలరు నోసంగుదురు సకలేప్సితములు
మంత్రిప్రెగడ భుజంగేంద్రమందిరమున
హైమవతి సత్యనారాయణాహ్వయముల
తోఁసుఖాసీనులైన వధూవరులకు. 2.

సీ॥ స్వస్తిప్రమాదీచవత్సరమార్గశీ
　　　ర్షంబునబహుళపక్షమునఁబంచ
మినిగురువాసరమున రాత్రిని మఖా
　　　తారఁదులాలగ్నతరుణమునను
పద్లమన్నాటి సద్వంశుఁడౌ వేంకట
　　　రామయ్యకును సుందరమ్మకునుగు
మారుఁడౌ శ్రీసత్యనారాయణునకురా
　　　జామంత్రిప్రెగడభుజంగరాయ

గీ॥ భూపతికి సుబ్బమాంబకుముద్దుపట్టి
హైమవతి సీతవిజయలక్ష్మాంబమణికి
బాపురవివాహమయ్యెఁ బేలాపురమున
భవభవానీ వివాహవైభవ విరూఢి. 3.

సీ॥ భూభృద్వరానంద భూరిసంధానమై
హైమవతీ వివాహంబుగాఁగ
జనకవిశ్వామిత్రసచివాను మోదమై
ధరణిసీతామహోద్వాహమునఁగఁ
శ్రీప్తపద్మాలయా భావుకానృత్యమై
విజయకరగ్రహ వేళయనఁగ
సకలరత్నాకర సంస్తూయమానమై
లక్ష్మీవధూటి కల్యాణమనఁగ

గీ॥ జరిగె హేలాఖ్య నగరరాజాభుజంగ
రాయమణి సౌధమునను దిగ్గజవిబుధ
వినుతహైమవతీ సీతవిజయలక్ష్మ
మాంబవైభవపాణిగ్రహణ విభవము. 4.

సీ॥ ప్రాలేయధరసుతాప్రభుఁడీకుమారుఁడు
పార్వతీదేవి యీభాసురాంగి
పద్మాలయాప్రాణబంధుఁడీసుగుణుండు
పద్మగేహిని సుమీ పంకజాక్షి
భారతీకామినీపతి యీసుచరితుండు
భారతీదేవి యీపద్మగంధి
యింద్రాణిసుందరీ హితుఁడీమహాభాగుఁ
డింద్రాణి యేసుమీ యిందువదన

గీ॥ యనఁగ వేంకటసత్యనారాయణునకు
హైమవతి సీతవిజయలక్ష్మమ్మ వరద
ధూయుగము భాగ్య సౌభాగ్యధీయుతులయి
తనరుదురుగాత యాచంద్రతారకముగ. 5.

సీ॥ మేదినీధవభూరి మిత్రసందోహంబు
సరసకళానిధిసముదయంబు
నిరుపమశేముషీగురునికురుంబంబు
నవమృదువ్యాహారకవికులంబు
ధారుణీపకిరీటమేరు కదంబంబు
చిరతరశుభసాంద్రజిష్ణుగణము
భూసురజ్యేష్ఠకృదాశీర్వచనతతి
ధవనాధఘనసద్భృత్యవ్రజంబు

గీ॥ మంత్రిపెగడభుజంగేంద్రమహిపసౌధ
నిర్మలాభ్యంతరంబు సుధర్మనియతి
నలరె వేంకట సత్యనారాయణవర
హైమవతి సతిపాణిగ్రహణపదంబు. 6.

చ॥ విభవము తేజమున్ ధృతియు వీర్యముసారము పుష్టియున్ ధనం
బభయచిరాయువున్ సుముఖులై మఖవుండనలుండ వాచిది
క్ప్రభుఁడును యాతుధానుఁడును బాసిసదాగతి శ్రీదుఁడీశ్వరీ
విభుఁడొనఁగూర్చి ప్రోచెదరు పెద్దవధూవరులన్నభోన్నతిన్ 7.

శా॥ రంగైమించి భవత్సభాస్థలి భళీ రాణించెనారా! వియ
ద్గంగాభంగతరంగితుంగల హరీగాధార్భటీవాగ్ఝరీ
శృంగారప్రభవాసుచిత్రకవితాశీర్వాదధాటీలస
త్సంగంబౌచు భుజంగరాడభిధ రాజామంత్రిచూడామణీ. 8.

చ॥ చిరతరభాగ్యనీచదరుచేది చరించిన పుణ్యవృత్తిచే
నరయ భవత్సుతాపరిణయంబునఁగంటిమ దేభకుంభసం
భరితవినూత్న రత్ననవభాసురహారపటీరమంజరీ

నిరుపమసౌరభప్రభవ నిర్మలసంతతపుష్పవృష్టిశద్వ్యధూ
వరకమనీయదివ్యతర వైభవభూరి మహోత్సవంబుస
చ్చరితభుజంగ రాయగుణసాంద్రమహీశకులాబ్ధిచంద్రమా. 9

సీ॥ ఏమాన్యనకుఁదండ్రి శ్రీమంత్రిపెగడదు
ర్గామల్లికార్జునాఖ్యప్రభుండు
ఏమహామహుమాత శ్రీమించుసీతావి
జయలక్ష్మమాంబనాసాధువర్తి
ఏధీరవరుసాధ్విభూధరకన్యకా
శ్రీసద్గుణకదంబ చిన్నమాంబ
ఏనృపుజామాతయిందు సుందరకాంతి
రాణించు సత్యనారాయణుండు.

గీ॥ ఏరసాధి ప్రచిరకీర్తిభూరిగరిమ
దశదిశాంతప్రకాశసంధానపూర్తి
యట్టినినువర్ణనము సేయనలవియగునె
సర్వసజ్జనగేయ భుజంగరాయ. 10.

గీ॥ అబ్ధివిభునకుఁదొల్లిచిరాయువుగను
చందురుఁడుగల్గిలచ్చికానందమిడిన
కరణినీభుజగేంద్రునకన్నుఁగుసుతులు
గలిగిదీర్ఘాయుఃసహితులై కాంతిమీఱ
హైమవతి కిచ్చెదరుగాత నధికముదము. 11.

గీ॥ మంత్రిపెగడ భుజంగేంద్రమాన్యయుష్మ
దాత్మజాపరిణయంబువందర్థికోటి
తృప్తినొందించు నీదువితీర్ణధాటి
బలిమ రుద్ధర్మ్యధర్మసంపదలసాటి 12.

14. నెమలూరి వెంకటశాస్త్రిగారు.

వీరినివాసస్థలము, అమలాపురముతాలూకా మురుమళ్లపోలవరము. వెలనాటివైదికులు. ఆపస్తంబసూత్రులు. కణ్వసగోత్రులు. తండ్రి పుల్లయ్యగారు. తల్లి సత్తెమ్మ. ధాతృసంవత్సర కార్తీక బహుళైకాదశి జన్మదినము. వీరు సంస్కృతాంధ్ర పాండిత్యము, ఉభయవ్యాకరణజ్ఞానము, ఉభయకవితా సామర్థ్యముగలిగి పెక్కుచోట్లశతావధానాది విశేషంబులఁ గన్పరచి పేరుపొందినవారు. మహారాజరాజశ్రీ శ్రీపిఠాపురము రాజావారివిద్వత్సభాస్థలిని నద్వితీయంబుగ సంపూర్ణశతావధానమొనర్చి శ్రీవారిచేఁ బ్రతివత్సరమును బహుమానితులగుచుఁ దత్పోలవరగ్రామమునకు అలంకారభూతులగు మహారాజశ్రీ శ్రీరాజాకాకర్లపూడి పెదయచ్యుతి రామరాజాబహద్దరుగారికి ముఖ్యాశ్రితులై వారికిచ్చవచ్చినకవితా వినోదంబుల నెరపుచునుండువారు. వీరిచే నహల్యాచరిత్రమను గ్రంథమురచియింపఁబడెను.

ఉ॥ శ్రీయుననామయత్వము శరీరశుచిత్వముప్రాణులందు ప్రా
ణాయితశక్తిసర్వగతమైన యశోమయరాశియున్ సుధా
ప్రాయపుశీలమున్బరమ పావనవృత్తియు ధాన్యలక్ష్మిపెం
పేయెడ నిస్వధూవరులకిచ్చుతశంకరుఁ డష్టమూర్తిదాన్. 1.

క॥ హైమవతీ నారాయణ
నామకులీదంపతుల కనారతభోగో
ద్దామత్వ చిరాయుత్వ
శ్రీమత్వములొసఁగుఁగాత శ్రీహరిపేర్మిన్. 2.

మ॥ మృదుభావంబు చెలంగుహైమవతికిఁ బీశుండవై యొప్పిభా
గ్యదశన్ నిచ్చలుసర్వమంగళహిత స్వాంతానురాగంబు పొం

పొదవన్ హైమవతీకులట్లలరిమే లొందించు తత్ప్రియకా
స్పదమై పొల్తురుగాక సత్యమిదియప్పాసత్య నారాయణా. 3.

క॥ ఇనుఁడైన సత్యనారా
యణునిఁ భజియించిపట్టినది బంగరుగాఁ
గను మెఱయుచు సౌభాగ్యం
బునుగొనుమా పేరుసార్థముగ హైమవతీ. 4.

సీ॥ కవనంబు చెప్పఁగాఁ గలిగినప్రభువన్నఁ
గవిరాజశబ్దంబు గణనకెక్కు
కవులలో మేటిరై తనరిల్లుననియన్నఁ
గవిరాజశబ్దంబు గణనకెక్కు
కవులనురంజిల్లఁ గాఁజేయువాఁడన్నఁ
గవిరాజశబ్దంబు గణనకెక్కు
కవులురాజులుగాఁగ గణుతించుఘనుఁడన్నఁ
గవిరాజశబ్దంబు గణనకెక్కు

గీ॥ ఎట్లుసమసింపనీ కన్వయింపఁదగిన
యట్లుమతిఁయొక్కరికిఁజెప్ప నర్హమగునె
సరసకవిరాజశబ్దమో సకలగేయ
సత్కవివిధేయరాజ భుజంగరాయ. 5.

చ॥ ప్రణుతి వహించునట్టి కవి రాజపదంబును దేశభాషలం
దనువయిదూరదేశములయందలిసత్కవులన్ సమీపవ
ర్తనులుగఁ జేసికాంచిన యుదారచరిత్రము నెంచిచూడఁ బే
ర్కొనఁగవికోటికిన్ ప్రభులకున్ గలయయ్యనుబంధసన్నిధిన్. 6.

మ॥ కవులుంబండితులాప్తబాంధవులు సర్గంబై భజింపంగఁద
గ్గవిధిన్ దేవతలుగ్గడింప నిజ సత్కాన్యా వివాహంబుతోఁ
గవితాకన్యకుఁ గూడ వేడుకలరం గల్యాణముం జేసి వై
భవమున్ గూర్చిన నిన్నుతింపఁదగు సద్భావా భుజంగాధిపా. 7.

సీ॥ అలపిఠాపురరాజు నాస్థానమందు శ
తావధానముఁజేసి యలరినాడ
నల్లయూర్లాంపురాధ్యక్షుని సభఁబెక్కు
విధములకయిత మెప్పించినాడ
గద్వాలరాజ్యరక్షకుఁడై యొసంగుసీ
తారామవిభుకాన్కఁ దనిసినాడ
వనపర్తిరాజ్యపాలనుఁడైన రామేశ
పార్థివుమన్ననల్ వడసినాడ

గీ॥ తక్కుఁగల పట్టణంబులఁ దక్షులలరు
నట్టులవధానమొనరించి నట్టివాఁడ
విబుధసంతతికెల్ల సంప్రీతిఁగొలుపఁ
జాలు నెమలూరి వెంకట శాస్త్రినధిప. 8.

15. కార్యముపూడి రాజమన్నారుకవిగారు.

ఈకవి నివాసస్థలము బాపట్లతాలూకాలోని పేరాలగ్రామము. పద్మశాలికులజుఁడు. భృగుసూత్రము, మార్కండేయగోత్రము. తండ్రి వీరన్న మహాధనశాలి. తల్లి లక్ష్మమ్మ. విద్యావినయనిధి. ఇప్పటి కిరువదియేడింటిం దాటిన పరాభవసంవత్సర, ఆశ్వయుజబహుళ అమావాస్య జన్మదినము. వీరు, ఆంధ్రగీర్వాణకావ్య నాటకములు, శ్రీమద్వేదమార్గేశ్యాది శ్రీమానవద్దంకి తిరుమలకుమారతిరుమలాచార్యులయ్యవారలుంగారి సన్నిధి నుభయవ్యాకరణము

అను బిరుదము శ్రీమదిత్యాదివిశ్వాస్ మాడభూషి వేంకటాచార్యులయ్యవారు లుంగారి సన్నిధిని వివిధావధాన విధానముల నభ్యసించి వనపర్తిసంస్థాన రాజవంశ రత్నావళి గ్రంథము, గద్వాలసంస్థాన చెన్నకేశవ విజయము, ఆత్మకూరుసంస్థాన సీతారామ భూపాలవిలాస ప్రబంధము, విజయనగర సంస్థాన సమస్యాశతకమును, తత్తద్రాజానుమతమునఁ జెప్పి మెప్పించుటయేగాక నెల్లూరు, చెన్నపట్టణము, కాంచీపురము లొల్లగు మొదలగు ముఖ్యనగరముల డెబ్బదిరెండువిధావధానసభలయందు గౌరవింపబడి వివిధపల్యంకి కోత్సవముల దీపించెను. మఱియు, హేలాపురీ కన్యకాపరమేశ్వరీ దండకము, కారముచేటి మాధవస్వామి శతకము లోనగు నిరువదినాలుగు కృతులరచించి భగవదనుగ్రహమునఁ బుత్త్రపౌత్త్రప్రపౌత్త్రులతోఁ దగుపాటి పాడి పంటలు గలిగి శిష్యప్రశిష్యులతో సంతోషమున స్వగ్రామంబున నివసించియుండిరి.

ఉ॥ శ్రీమదశేషపౌరజన సేవితమై హితరాజబాంధవ
స్తోమమనోజ్ఞమై విబుధశోభితమై తతతూర్యనాదసాం
ద్రామితమై కవీంద్ర కృతిరత్నవిరాజితమై క్షితీష్టమై
హైమవతీవివాహము శుభావహమై వెలుఁగొందుఁగావుతన్. 1.

సీ॥ నవనవాశ్వత్థ పల్లవతోరణంబులు
హేంద్రవిలసి తద్వారములను
క్రముకరంభాస్తంభ కలితపార్శ్వంబులు
రంగవల్లీ కనత్ప్రాంగణములు
ఆనద్ధతతసుషిరాది వాద్యంబులు
చీనాంశుకోద్యద్వితానకములు
కౌతుకవీక్షణాగతసువాసినులు స
మ్యక్క్లప్త వేదికామంటపములు

గీ|| వివిధకల్యాణ వస్తువుల్విప్రవరులు
ప్రేల్చుహుతవహకుండము వెలయుచుండ
హైమవత్యాఖ్యసీతాఖ్య లాదినిగల
విజయలక్ష్మమ్మపరిణయ విభవమొప్పె. 2.

సీ|| లలితాష్టవిధభాగ్య లక్షణలక్షిత
యైనలక్ష్మీ వివాహమునుబోలి
విశ్రుతాష్టైశ్వర్య విభువృతానఘగాత్ర
యైనగౌరీ వివాహమునుబోలి
అవసరతాష్టభోగాస్ప దోన్నతరాష్ట్రి
యైనశచీ వివాహమునుబోలి
పృథులాష్టదిగధీశరిపు హరణోదయ
యైనసీతా వివాహమునుబోలి

గీ|| వసుధపై వడ్లమన్నాటివంశజలధి
రాజువేంకటసత్య నారాయణాధి
పతినిబతిగావరించిన ప్రాజ్ఞశ్రీభు
జంగరాట్పుత్రి సత్యప్రసంగయైన
హైమవతిరాజ్ఞి సద్వివాహమువెలంగె. 3.

సీ|| వెండిబంగారపు కొండలిల్లునువిల్లు
గాఁగలవానికిఁ గన్యనొసఁగు
చలువవెట్టలనీను బలుగాముశేకను
ల్గాఁగలవానికిఁ గన్యనొసఁగు
రాచబిడ్డఁడువేల్పు రాయఁడుపూఁబుసల్
చేసినవానికి సీతనొసఁగు

పాలకుదిండులకేళిఁ బులకొగిఁ ద్రుంచుచుఁ
బాలించువానికి బ్రైష్మి నొసఁగు

గీ॥ శైలపతికంఠి జనకభీష్మకులఁబోలి
రమ్య వేంకటసత్య నారాయణునకుఁ
దనదుపుత్రిని హైమవతిని భుజంగ
రావొసఁగికూకుదుండన రాజిలెనిల. 4.

క॥ విబుధాహ్వానారావము
విబుధాశీర్వచనరవమా వేణువిపంచీ
ప్రబలతూర్యారవంబును
నిబిడంబై పరగఁ బెండ్లి సెలవు వెలయఁగన్. 5.

సీ॥ క్షితి నరుంధతియు వసిష్ఠు లట్లంతటఁ
బూజ్యాగ్రగణ్యులై భూమియందు
చంద్రమతీహరిశ్చంద్రు లట్లంతట
సత్యవర్ధిష్ణులై జగతియందు
జానకీశ్రీరామచంద్రు లట్లంతట
ననురాగవంతులై యవనియందు
శ్రీరతీలక్ష్మీకుమారు లట్లంతట
సుందరాకారులై క్షోణియందు

గీ॥ ఆయురారోగ్యపుత్త్రపౌత్త్రాభివృద్ధి
నఖిలసంపత్సమృద్ధిని హైమవతియు
రమ్య వేంకటసత్య నారాయణుండును
వెలయుదురు గాత శోభామణుల తెరగున. 6.

సీ|| ఆయురారోగ్యవంశాభివృద్ధి విధాత్రి
దయనిచ్చుగాతనీ దంపతులకు
బంధుమిత్రాశ్రితా వనకీర్తిహరిమూర్తి
సమకూర్చుగాతనీ దంపతులకు
భువనారిదళనాను భూతిగౌరీపతి
తీవిసీవుత నీవధూవరులకు
వివిధభోగప్రాప్తి విబుధేశ్వరుఁడుతృప్తి
దెలుపుగావుతనీ సతీపతులకు.

గీ|| పాసఁగఁదక్కిన దేవతల్ పుత్రపౌత్రి
ధనకనకవస్తువాహన తతులొసఁగుత
రమ్యవేంకటసత్య నారాయణాధి
పతికినీ హైమవతికిఁ బ్రపంచమెన్న. 7.

16. చిల్లరిగె యోగానంద కవిగారు.

వీరు మధ్వబ్రాహ్మణులు. హారితసగోత్రులు. తండ్రి నరసింహారావు పంతులుగారు. తల్లి శేషగిరమ్మ. గుడివాడ తాలూకా అంగలూరుగ్రామ నివాసులు. ఆ 1880 సం|| మున జన్మించిరి. అష్టావధాని. ఆశుకవితా పరిచయులు. జ్ఞానవతి, కనకవల్లి, దేవయానా వివాహము మొదలగు గ్రంథములు రచించిరి.

ఉ|| శ్రీయుతుఁడైవశౌరి నిజచిన్మయనాముఁడటంచు సత్య నా
రాయణనాముఁడౌవరు నిరంతరమున్నిజసోదరీసమా
ప్యాయనదృష్టితో వధువు హైమవతింగని సత్కృపాప్తుఁడై
యాయినచంద్రతారక మనంతసుఖస్థితులిచ్చి ప్రోచుతన్. 1.

సీ॥ శ్రీప్రమాదీచాబ్ద శ్రావణాఖ్యార్క్షశీ
ర్ష బహుళపంచమీ ప్రకటితగురు
వాసరశర్వరీభవ్య మఖాయుక్త
ఘనతులాదివ్య లగ్నంబునందు
శ్రీమంత్రిపెగడాల్ఖి సోముఁడైనభుజంగ
రాయార్యుఁడు తనదుప్రథమపుత్రి
హైమవతీసమాఖ్యాంచిత యౌకన్య
శ్రీవడ్లమన్నాటి చిన్నబాలుఁ

గీ॥ డైన సత్యనారాయణాహ్వయునకొసఁగి
పరిణయంబును గావించె బంధుహితపు
రోహితాఖిలశాస్త్ర గురువిబుధనిగ
మోక్తనియతులు చెలఁపి యేలూరియందు. 2.

సీ॥ పలిగుబ్బలిజనించి బహుకాలముతపించి
భూమలరేనిని బొందినట్టి
హైమవతీదేవివాత్మలోఁ దిలకించి
యాచెయువులకేఁతో యుపహసించి
జలమూలిగఁబుట్టి క్రాలుకోర్కి నిబట్టి
శ్రీరాముఁజేపట్టి చెలఁగినట్టి
సీతనుగుణమణి జాతినుద్రిభువన
ఖ్యాతనుమదినెంచి మాతివిణిచి

గీ॥ లక్ష్మివిజయించుట విజయలక్ష్మియౌను
సత్యనారాయణాఖ్యప్రశస్తిఁగనిన
వరునివరియించె హైమవతీవధువుభళిర!
నిరుపమభోగ్యమంతు రాచంద్రతారకంబు. 3.

ఉ॥ ఆసుముహూర్తమందు దివిజౌఘబుధాళికృత పుష్పరాజిసాన్
భాసురశర్వరీవిపుల ఫాలవిరాజిత తారకాళిసాన్
శ్రీసరసీసుఖాప్లవకరిప్రకరోజ్ఝిత కంకణాళివాన్
నేసలుపాల్పెసమ్ముదిత చిత్తనధూవర శీర్షభూషలై. 4.

సీ॥ తోరణాదులచేతఁ దొరగలించెడిపెండ్లి
నగరు హెంయుల్లని పొగడలేము
చిత్రవిచిత్ర ప్రసిద్ధమంగళవాద్య
నినదంబులిట్లప్పు వినఁగఁబోము
సకలదిక్కులనుండి చనుదెంచిసభచేయు
కవిపండితులనిట్లు గానఁబోము
సంగీతనాట్యహాస్యభవ మోదంబిట్లు
చిత్తంబునందప్పు చెందలేము

గీ॥ సూరిసత్కారములనిట్లు చూడఁబోము
దివ్యవస్త్రాన్నదానముల్ దెలుపలేము
పరగనీవధూదాతకా భానుచంద్ర
తారకముసిరులిచ్చి మాధవుఁడుప్రోచు. 5.

17. పోతరాజు లక్ష్మీనరసింహకవిగారు.

వీరి నివాసస్థలము నర్సారావుపేటతాలూకా ఏరుచూరు. ఆఱువేల నియోగి బ్రాహ్మణులు. ఆపస్తంబసూత్రులు. శ్రీవత్సగోత్రులు. తండ్రిరామకవిగారు. తల్లి సంజీవమాంబ. జన్మదినము సర్వధారి నామసంవత్సరాషాఢ శుద్ధపాడ్యమి. అవధానాశుకవిత్వ నిపుణులు. పెక్కండ్రను సుకవులుగాఁ జేసిన విద్యాగురువులు. వీరి వంశము సుకవివంశమను ఖ్యాతినందినది. వీరు

రచించిన గ్రంథములు, 1. సుమతీచరిత్రము, 2. ఋతుధ్వజవిలాసము, 3. దేవీపురాణము, 4. ప్రసంగోచితచాటుపద్యమంజరి.

శా॥ శ్రీగౌరీరమణీమణీ వదనరాజీవాంశుమంతుండుల
క్ష్మీగంధద్విపగామినీరమణహృన్మిత్రుండు దేవాధిరా
డ్వాగీశప్రముఖామరేడితపదాబ్జాతుండు శంభుండుస
ద్భోగారోగ్యము లీవధూవరులకెప్డుంగూర్చిరక్షించుతన్. 1.

మ॥ కిరీటంబాండవమధ్యముండుఁబలితయున్ గ్రిందౌచుమీఁదౌచుదు
ర్భరశౌర్యంబునఁబోరఁగ్రీడినిజయింపన్ జేసి వెన్మచ్చుసం
బరమొప్పారఁగఁజూచి యవ్విజయుపైఫాలాతునల్లంగనీ
కరపిన్ బాశుపతాప్త్యఁజేసినయుమాకళ్యాణిమిమ్మ్ముముతన్ 2.

సీ॥ దరహాసపహితవక్త్రము పూర్ణిమాసుధా
ధామబింబముతోడఁదగవులాడ
వక్షఃప్రదేశసంవాసభార్గవిఘనాం
తరితవిద్యుల్లతకరణిఁదోఁప
శంఖచక్రాసిశార్ఙ్గస్ఫురత్కరములు
దిక్కరికరములవెక్కిరింపఁ
గటిలసత్కాంచన పటమస్తమయునగ
వ్యాప్తసంధ్యారాగమపహసింప

గీ॥ నరిభయంకరమా తేజమందగింపఁ
గా వెలుఁగుమాధవుండీ వధూవరులను
హైమవతిని శ్రీసత్యనారాయణాఖ్యుఁ
బోషణము సేయుఁగాతసంపూర్ణకరుణ. 3.

సీ॥ వ్యాకోచనలినోద్భవని కాంతయోకాంత
వ్రాతదీనజనచింతయో వెలంత
తటిదుపమానవిస్ఫుటధామయోరామ
చతురత్వసీమయోసతిలలామ
మానితగతి జితమదదంతి యోయింతి
నీరజపాణియో నీలవేణి
గణనీయసద్గుణ గణకోటియోబోటి
కుముదాప్తవదనయో కుందరదన

గీ॥ యట్టియిందిర కరుణాంతరంగయగుచుఁ
గలికిమిన్న హైమవతిని గాంతివిజిత
రతిపువేంకట సత్యనారాయణాఖ్య
సకలసౌభాగ్యము లొసంగిసాకుఁగాత. 4.

సీ॥ క్షీరోదకములభాగింప నేర్చినయంచ
యెవనివాహమాయిర్రై యొసఁగుచుండె
నజ్ఞులఁబ్రాజ్ఞులౌనట్లుజేసెడివాణి
యెవనికిల్లాలయి యొసఁగుచుండెఁ
బదునాల్గుభువనముల్ పాలించుశ్రీహరి
యెవనికిఁదండ్రియై యొసఁగుచుండె
దాసులపాలిచింతామణియిందిర
యెవనికిఁదల్లియై యొసఁగుచుండె

గీ॥ నట్టికమలాసనుండు సత్యాధినాథుఁ
డతులితామ్నాయవేది మహాత్మకుండు
హైమవతిని శ్రీసత్యనారాయణాఖ్యుఁ
జిరతరాయుష్య మొసఁగిరక్షించుఁగాత. 5.

సీ|| ఫణసహస్రముగల్గి పెరసహాయమ్మున
ధరణిధరించిన కౌంతెయొకఁడు
ఏకలోకేశతనెసఁగిరయు రెండుగా
అకలతోనుండిన లోపమొకఁడు
శాస్త్రంబునిర్మించి సకలధర్మమెఱింగి
కుటిలగతింజను కొదువయొకఁడు
మణులౌనెత్తినఁబెట్టుకొని పోయుచుండియు
మతుదళనుండగు తరుగొకండుఁ

|| బాపుకొనసెంచి బ్రాహ్మణవంశమందుఁ
బుట్టినభుజంగపతి నాఁగఁబొదలినాఁడఁ
వనఘమంత్రిప్రెగడవంశవనధిచంద్ర !
యమలగుణసాంద్ర శ్రీభుజంగావనీంద్ర ! 6.

సీ|| జననమిాక్షింతమాసర్వవర్ణోత్తమం
బైనబ్రహ్మన్వయంబునందు
ప్రభుతనీక్షింతమా ప్రకటసౌఖ్యంబయి
పొరుమిాఱిన జమిాందారుపదవి
మైత్రినీక్షింతమామహితచరిత్రులౌ
పండితకవిరాజపాళితోడ
చాగమిాక్షింతమాసకలాబ్ధిమేఖలా
స్థితదీనమార్గణతృప్తికరము

గీ|| కవివరుండవు నీవుశృంగారమదన
యట్టినీకన్నిఁటను సరిరైనవారి
తోడబాంధవ్యమొదవె సంతోషమయ్యె
రాజసంకాశభుజగధరాతలేశ. 7.

చ॥ అదితియుఁగశ్యపుండుఁ దనయార్థముశిష్గానియాడవారికిన్
సదయమనస్కుఁడైపొడమి సౌఖ్యములిచ్చిన యాశ్రితేప్సిత
ప్రదుఁడురమామనోహరుఁడు పద్మదళాక్షుఁడుపుత్త్రరత్నసం
పదలొనగూర్చుఁగాత కవిమాళికి మాభుజగాధిశేతకున్. 8.

18. గోపాలుని హనుమంతరాయ శర్మగారు.

అష్టావధాని. నివాసస్థలము గుంటూరుజిల్లా. వినుకొండ తాలూకా ముప్పాళ్ల గ్రామము. ఆర్వేల నియోగిబ్రాహ్మణులు. ఆపస్తంబ సూత్రులు. మౌద్గల్య సగోత్రులు. తండ్రి శ్రీరామ శాస్త్రిగారు. తల్లి వేంకట రమణమాంబ. జననకాలము సర్వధారి సంవత్సర మార్గశిర శుద్ధ దశమీ బుధవారము. రేవతీనక్షత్ర తృతీయ చరణము. సింహాలగ్నము. ప్రయివేటు, ఇంగ్లీషు స్కూలునందును, సంగీత పాఠశాలయందును, ఉపాధ్యాయులు. వీరిచే రచియింపఁబడిన యక్షగాన ప్రబంధములు, 1. నృగచరిత్ర, 2. సానందోపాఖ్యానము, 3. సత్యహరిశ్చంద్ర, 4. చంద్రకాంత (తయారగుచున్నది) 5. మఱియు సందర్భానుసరణముగా ననేక విషయములను గుఱించి వ్రాసిన పద్యములు.

సీ॥ ఖర్జూరభూధరాగ్రస్థలనిలయుండు
జలరాశి మేఖలాస్యందనుండు
పరిదధినాయక స్ఫారతూణీరుండు
కాంచనసాను మత్కార్ముకుండు
శంబరప్రోద్భవ సంజాతసూతుండు
శార్ఙ్గశరాసన సాయకుండు
కాత్యాయనీసతీకలిత వామాంగుండు
భోగిలోకాధీశ భూషణుండు

గీ॥ శైవశంభుండు బాలశశాంకమౌళి
కృపను హైమవతీసతిఁ గీర్తివిజిత
రాజు వేంకట సత్యనారాయణాఖ్యు
సర్వసంపదలొసఁగూర్చి సాకుఁగాత. 1.

మ॥ తరుణీ! యెవ్వఁడవీవు? శూలిని. భిషగ్గ్రామంబటె. స్థాణుఁడన్
దరుసంసర్గమదేటికిన్. పశుపతిన్ గన్పింపవేళామ్మలం
చరహీన్ నాథుని వాక్కులందున ధ్వనిన్ శోధించినవ్వించుభూ
ధరరాట్పుత్త్రికయీ వధూవరులఁ జెండంజేయు సౌఖ్యంబులన్. 2.

మ॥ అసనీనాథుఁడవీవయాదువు వినీలాంభోదదేహుండవై
మివులంగల్గుటమమ్ము బోంట్లఁగొననే మేలబ్బునేరంచుల్లసం
బవితర్క్యంబుగనాడులచ్చిపయి నీర్ష్యన్ జూపకే మెచ్చు శ్రీ
ధవుఁడీనూత్న వధూవరద్వయము నత్యంతంబు రక్షించుతన్ 3.

మ॥ భవదీయాస్యసుధాంశుబింబమునకై వాంఛించునన్ బాసి సౌ
ఖ్యవిధుల్ దూరముజేసి మ్రొక్కులిడు భక్తానీకవేశ్మాళిమే
ల్దవులన్ నిల్వఁగనేల! యీయరము నుల్లాసంబునం దేల్పుమన్
ధవువాక్యంబుల మెచ్చులచ్చియిడుఁగాతన్ సౌఖ్యముల్ దంపతుల్.

19. ఏలేశ్వరపు సుబ్రహ్మణ్య శాస్త్రిగారు.

వీరు వెలనాటి వైదికులు. ఆపస్తంబ సూత్రజులు. కౌశిక గోత్రీకులు కాకినాడ రామారావుపేట వాస్తవ్యులగు సాంబమూర్తిగారికిని లక్ష్మమాంబకును నౌరసులు. అమలాపురము తాలూకా ఇందుపల్లి గ్రామసులగు రామశాస్త్రిగారికిని శేషమాంబకును దత్తులు. కీర్తినిధులగు శ్రీశృంగారకవి సర్వారాయకవిగారి శిష్యులు. హూణశకము 1893 సంవత్సరమున జన్మించిరి. ఆంధ్ర సాహిత్యవ్యాకరణములయందు ప్రవీణులు. అష్టావధాన శతావధానముల

నొనర్పఁగలరు. ఆశువు చక్కఁగాఁ జెప్పఁగలరు. 11-12-1912 తేదిని కొందఱుమిత్రుల ప్రోత్సాహముచే "దమయంతీ స్వయంవర" మాశువుగాఁ జెప్పిరి. వీరిఁగన్న తండ్రిగారాంధ్ర కవిత్వదక్షులై భక్త లోకావన శతకము రచించి ప్రసిద్ధివడసిరి. పెంపుడు తండ్రిగారు గీర్వాణ సాహిత్య నిధులై యనేకులం బూర్ణసాహిత్యవంతులఁజేసి విఖ్యాతిఁగాంచిరి. వీరు రచించిన గ్రంథములు. 1. రామదయాసారము. (ప్రబంధము) 2. మల్లికావసంతము, (కల్పిత ప్రబంధము) 3. దమయంతీ స్వయంవరము (ఆశు ప్రబంధము) 4. యామినీ పూర్ణతిలక, (రూపకము) 5. ధర్మార్థసిద్ధి, (రూపకము) 6. రాధారాణి (రూపకము) 7. రామకథాసుధానిధి, (గద్యప్రబంధము) 8, శాంకరీ సహస్రము, 9. ప్రశ్నోత్తర రత్నమాల. (ఆంధ్రీకృతము). 10. వేదాంతడిండిమము, (ఆంధ్రీకృతము) 11. ద్విపద రామాయణము. 12. కేశవ శతకము మొదలయినవి.

సీ॥ శ్రీనాథముఖదేవతా నీకమవనీధ
  రావళిచెంతియొక ప్రక్కనుండఁ
దత్కాలసముచితో ద్యత్క్రియాంచితమంత్ర
  ములఁబఠించుచుబ్రహ్మ ముందునొప్ప
మేనకా హేమా సమానాంగనావ్రాత
  ములుముదంబున వెన్కనిలిచిచూడ
విద్యాధరాధిప విబుధప్రతానమ్ము
  పరిపరివిధములఁ బ్రస్తుతింపఁ

గీ॥ గనకమాణిక్యమయపీఠి కన్పనించి
హేమవతికేలువట్టిన యట్టిదిట్ట
వెసఁగశావర శేఖరుండొసఁగుఁగాత
సంపదలనెల్లనీ మాకు సంతతముగను.

సీ॥ శ్రీరస్తుసకలభాషా రహోవిషయార్థ
భావగ్రహాసక్త భావనీకు
దీర్ఘాయురస్తు ప్రదీప్తవిఖ్యాత సు
ధీసముదాయ విధేయనీకు
ఆరోగ్యమస్తు కళ్యాణవేళాబద్ధ
భాగ్యసౌభాగ్యాతి యోగ్యనీకు
చింతితాభీష్టార్థ సిద్ధిరస్తుసమస్త
కవినిస్తులస్తవ కలిత ! నీకు

॥ విశ్రుతేతోఽధికైశ్వర్య వృద్ధిరస్తు
వర్ధమన్నాటివంశ సంభావ్య ! నీకు
అనుధాకరమిత్ర వంశాభివృద్ధి
రస్తు శ్రీసత్యనారాయణార్యనీకు. 2.

సీ॥ ఏత్రిపావతిగిరి పుత్త్రియా బెటిఁగించు
గురుసమున్నతపీన కుచయుగంబు
ఏరాజవదన సింహోరూఢయగుటను
నొడివెడునసదు నెన్నడుముకీవి
ఏరామఫణిభూషు దారయౌటను దెల్పు
తీరుచెన్నారు నూగారుసౌరు
ఏతన్వికరిముఖు మాతయౌటనుజాటు
సమధికోరుద్వయీ సౌష్ఠవంబు

గీ॥ అట్టిజగదేకమాత లోకైకపూత
భూరివిఖ్యాత రక్షితభువనజాత
యతులమతి హైమవతి హైమవతికొసంగుఁ
గాతసౌభాగ్య యోగ్యభాగ్యంబులెల్ల. 3.

సీ॥ విపులవిధానత విబుధాన్నదానతఁ
        దనరిరమా జనార్దనులభాతి
నచలధామోన్నతి నసమాంబకస్థితిఁ
        బరగిశివామహేశ్వరులఖ్యాతి
హంసవాహనకీర్తినతి శుచిస్థిరమూర్తి
        మరగివాణీ పితామహులప్రాతిఁ
ప్రాప్తసంతానతబహు బుధానూనత
        నరలి శచీపురందరులరీతి

గీ॥ హైమవతిసత్య నారాయణాభిధాన
దంపతులుపొందెదరుగాత తగినసిరియుఁ
విపులిసంపదచతుర వాగ్విలసనంబు
భూరిభోగంబు నాచంద్రతారకముగ. 4.

సీ॥ తనరారువేడ్క "శతంజీవశరదో" య
        టంచుఁబఠించి దీవించువారు
హరువుగా "నోషధయస్సంవదంతి" య
        టంచుఁబఠించి దీవించువారు
నవకుతూహలమునిండఁ "గురుతేతసా్మ" త్త
        టంచుఁబఠించి దీవించువారు
పూర్ణహర్షమున "నవోనవోభవతి" య
        టంచుఁబఠించి దీవించువారు

గీ॥ నైచెలంగఁ దదాశీర్వచోఽవసాన
విశ్రుతముహూర్మ్తహుస్తథాస్తివతివినాద
భాసురధరాసురైతద్వివాహమధిక
భాగ్యదంబగుఁగాక దంపతులకెపుడు. 5.

20. చిల్లర వేంకటేశ్వరకవిగారు.

వీరికాపురము గుంటూరు మండలములోని వెల్లటూరను గ్రామము. ఆర్వేల నియోగి బ్రాహ్మణులు. కౌండిన్యసగోత్రోద్భవులు. తండ్రి సుబ్బయ్యగారు, తల్లి పిచ్చమ్మగారు. ఈకవి జననము విరోధినామసంవత్సర మార్గశీర్ష బహుళసప్తమీ శనివారము. పూర్వఫల్గున నక్షత్రము (ఆ 1889 సం॥ ది 14 డిశంబరు) న. ఇప్పటికి రచించినగ్రంథములు 1. హరిశ్చంద్రచరిత్ర. 2. శ్రీకృష్ణవిజయము. 3. విచిత్రపురూరవము (నాటకములు)ను, మానుపల్లె, ఎడ్లపల్లి, అన్నవరము మొదలగుగ్రామముల యందవధానములుచేసి సన్మానములను బొందినారు

క॥ శ్రీవాణీశ్వరు బలెసా
ఖ్యావహతన్విద్దెలరసి హైమవతీసీ
తావిజయలక్ష్మి యుతుఁడై
శ్రీవిస్తరి లంగవరుఁడు చెలఁగుసతతమున్. 1.

సీ॥ మంగళదేవతా మధుసూదనులరీతి
భారతీపద్మ సంభవులభాతి
హైమవతీవృషభాధి రోహణులట్లు
లలశచీసంక్రందనుల తెఱఁగున
ఛాయాప్రదీప్తభాస్కరుల సామ్యంబున
రోహిణీహరిణ ధారులవిధమునఁ
జంద్రమతీహరి శ్చంద్రులమాడ్కి ని
ధరణిజారామ భూధవులకరణి

గీ॥ వసుధవర్ధిల్లుఁడీ శతవత్సరంబు
లాయురారోగ్యవృద్ధిగా నఖిలవసుస

వృద్ధిగాసత్సుతా ప్తి సమృద్ధిగాన
యాభివృద్ధిగాదంపతుల్ హర్ష మొదవ. 2.

సీ|| కాంచుఁడీసుగుణ సాగరులైనసుతులఁబో
షించుఁడీ ధర్మసౌశీల్యములను
బెంచుఁడీమార్గణ ప్రియకుటుంబముల మె
ప్పించుఁడీ వసువులర్పించికవుల
మించుఁడీసంపత్స మృద్ధిచేనరసిపూ
జించుఁడీనిగమ భాసితులగురుల
నించుఁడీయశము ప్రపంచమందెల్లఁ జే
యించుఁడీక్రతువు లహింసవిధినిఁ

గీ|| బుడమినాచంద్ర తారార్క ముగఁబ్రతిష్ఠ
నిల్పుఁడీశరణార్థుల నెనరుగలిగి
రక్షణముసేయుఁడీ సురప్రతతిఁదన్పుఁ
డతులశుభములుగల్గు దంపతులు! మీకు. 3.

సీ|| ఎంతకాలముతార కేశమార్తాండబిం
బంబులంబరమందుఁ గ్రాలుచుండు
నెంతకాలముసార సంతర్యైనానాది
గంతర్యైసంతతా నంతయులరు
నెంతకాలముప్రాణి సంతానములఁబృథ్వ
వ్యాదిభూతావళి యధివసించు
నెంతకాలంబాప గేశలోకాలోక
కులగోత్రములు స్థిరంబులుగనుండు

గీ|| నంతకాలము సుఫలదంబై, ద్విజప్ర
మోదమై, యచ్యుతాహీన మూలమైయు

పారశాఖోపశాఖలై ప్రబలఁగలదు
క్రమతమీదగు వంశవృక్షంబుధరణి. 4.

మ॥ అతులైశ్వర్యము లందినార్వ్యడమి నారార్వేలవంశంబునం
దతివిద్యావినయాదు లూహనుదయం బయ్యెంజుమీమీకునీ
క్షితిదేవోత్తము లెల్లప్రేమమెయి నాశీర్వాదముల్సల్పిరం
చితసౌభాగ్యము లబ్బుటబ్బురమె లక్ష్మీసత్యనారాయణుల్. 5.

ఉ॥ చిలరవేంకటేశ్వరుఁ డశేషమహత్వ కవిత్వవైదుషీ
తల్లజపాదపద్మములెడన్ దలపోసితదీయప్రేమచే
నల్లినపంచరత్న మయహారము మీగళసీమఁదాల్చిశ్రీ
వల్లభవీక్షణామృతశుభంబులఁ బొందుఁడు సర్వకాలమున్. 6.

21. వేంకటరామకవులు.

ప్రతాపవేంకటేశ్వర్లుగారు—వీరినివాసస్థలము నాగండ్ల. ప్రస్తుతము బాపట్లతాలూకా మన్నవ. వెలనాటివైదికులు. ఆశ్వలాయన సూత్రము. ఆత్రేయసగోత్రము. తండ్రికోటయ్యశాస్త్రిగారు. తల్లిమహాలక్ష్మమ్మ. నందన సంవత్సర శ్రావణశుద్ధదశమి జన్మదినము.

రావూరిశ్రీరాములుగారు—వీరినివాసస్థలము బాపట్లతాలూకా పెదనందిపాడు. ఆఱువేలనియోగులు. ఆపస్తంబసూత్రము. జనకగోత్రము, గౌతమ. దత్తగోత్రము, భారద్వాజ. జనకతండ్రి మన్నవశేషగిరిరావుగారు. దత్తతండ్రి వేంకటకృష్ణయ్యగారు. జనకతల్లిరామమ్మ. దత్తతతల్లిచిన్నమాంబ. వికృతిసంవత్సరఫాల్గుణశుద్ధషష్టి జన్మదినము.

వీరికి, ఆంధ్రమునఁగవిత్వము చెప్పుట, అష్టావధానముచేయుట, సంస్కృతమునను బరిచయముగలదు. పెక్కుచోటుల నవధానము లొనర్చిరి.

వీరిచే రచియింపఁబడిన గ్రంథములు:—1. హనుమన్నక్షత్రమాల 2. వేణుగోపాల తారావళి. 3. సారంగధర. (మత్తకోకిలలు, ఉత్సాహవృత్తములతో).

ఉ॥ శ్రీరమణీయురస్థలివసింప మునీంద్రసురేంద్రులాదిబృం
దారకులొక్కవంక సతతమ్ము భజింపఁగ లోకపాలకుం
డైరమణీయసంపదల నందఱినిన్ దనియించుచుండు నా
మారమణుండు మారమణుమన్సుసుఖాబ్ధినిఁదేల్చి నిచ్చలున్. 1.

చ॥ సిరులుగలట్టివారలకుఁజేరదొకించుకవిద్యయద్దియున్
వఱలినయేని సద్గుణమవారిత వృత్తినిఁజెందకుండునె
ట్లురహినిసద్గుణంబులను లోపముగల్గకయున్న కైతఁజే
కురవివియన్నియుంగలుగు కోమలదేహుఁడవీవెభూవరా. 2.

మ॥ మనుభూభర్తలచేతఁబెంచవడి సమ్మోదమ్మునన్ సంచరిం
చినదారాకవితావధూటియిపుడున్ జీవించినిర్జీవిభం
గినినుండంగని తత్సహాయమను రక్తిన్ జేయఁగా నెంచి నా
వనభూభూపవతంస యిట్టివెగదా యౌన్నత్యసత్కారముల్. 3.

సీ॥ ఏదిక్కుఁగాంచిన నాదిక్కు వేదంబుఁ
బఠియించు విప్రులఁబరిఢవిల్ల
నేదెసఁజూచిన నాదెససంస్కృత
భాషాప్రవీణులౌ పండితాళి
ఏవైపుఁగనుఁగొన్న నావైపు రహిమించ
గానంబుఁబాడెడిగాయకులును
ఏవంక నెమకిన నావంకసత్కావ్య
గరిమచేమించెడి కవివరులును

ఆ॥ నలుగడలను సిరులఁదులఁదూఁగుచుండెడి
వారిలోఁడనీసభాభవనము
వఱలుచుండె నేఁడుసరససద్గుణగణ్య
సాంపరాయ హరభుజంగరాయ. 4.

శా॥ శ్రీరామాహృదయాబ్జ భృంగహరిరాజీవాత్మవిద్వన్నతా
ధీరోదార మునీంద్రవందిత పదాభృష్ణప్రభాభాసురా
మారారిప్రముఖాబ్జయోని సురసన్మానాశుభోదంతలో
కారాధ్యాదయని వ్వధూవరులనీవాశీర్వదింపంగదే. 5.

శా॥ నానానిర్జరపూర్వనిర్జర వితానంబబ్ధిఁద్రచ్చంగని
ధ్యానానందము గాఁజనించెసిరి, కన్యాదాతయై సాగరుం
డానారిన్ హరికీయదంపతులెరై యానందముంగూర్చెల
క్ష్మీనారాయణులివ్వధూవరుల కాశీర్వాదముల్ జేయుతన్. 6.

శా॥ ప్రాలేయాచలకన్య దేహమున నర్థంబున్ గ్రహింపంగఁదా
మాళిన్ నిల్పెను గంగయిర్వురిని సామాన్యంబుగాఁజూచుచున్
గేళీలాలసుఁడై విహారయుతుఁడై కీర్తిప్రభాభాసురం
డైలోకేశ్వరుఁడివ్వధూవరులఁ దానాశీర్వదించున్ వెసన్. 7.

చ॥ సకలచరాచరాస్పద రసాతలమున్ సృజియించిచూడుమో
సకియయటన్నవాణియును సర్వజగన్మయవాక్ప్రపంచము
త్సుకమునఁజేసియున్ స్వకృతశోభిత నిశ్చయులౌవధూవరుల్
కకుదమతిన్వ ధూవరులఁగాచుచునుందురుగాత నిచ్చలున్. 8.

22. కూచి సత్యనారాయణశాస్త్రిగారు.

వీరుగోదావరిజిల్లా రామచంద్రపురముతాలూకాలోని దంగేరుగ్రామ
వాస్తవ్యులు. తారణసంవత్సర భాద్రపదబహుళఅష్టమి దినంబున జనన మొం

దిరి. తండ్రి రామశాస్త్రిగారు. తల్లి శేషాంబిక. వీరిచే రచింపఁబడిన గ్రంథములు. 1. వరూధినీవిలాసము, (రూపకము) 2. యుక్తరాఘవము, (రూపకము) 3. పార్వతీపరిణయము. (ప్రబంధము) 4. సద్గురుస్తవరాజము (ప్రబంధము) వీరిపెద్దలందఱును బండితులు కవులునై యుండిరి. నాచికేతోపాఖ్యానము, బేతాళపంచవింశతి, రామచంద్రోపాఖ్యానము మొదలయిన గ్రంథరాజములనొనర్చి జగద్విఖ్యాతినందిన మిక్కిలి మల్లికార్జునశాస్త్రిగారు వీరిమాతామహులు.

సీ॥ శ్రీహరిదన్నువాంఛించికన్గొనుచుండ
శ్రీకాంతలజ్జచే శిరమువంపఁ
గమలయోరంతిగ్రే గంటఁగాంచుచునుండ
నళినేక్షణుఁడు చిఱునవ్వునవ్వ
నన్యోన్యవిముఖులై యరనిమేషమునిల్వ
మదిలోనఁ గోరికల్ మల్లడింప
నదరిపాటునదృష్టు లన్యోన్యమతికింప
నవశులై చొక్కి దేహములుమఱవ

గీ॥ నతిమహోత్సవమున మందరాద్రియందుఁ
బరిణయంబౌ పురాణదంపతులభద్ర
వీక్షణములు పరస్పరప్రేమనొసఁగి
మించియీదంపతులను రక్షించుఁగాక ! 1.

సీ॥ కుసుమాస్త్రుడీపెండ్లి కొడుకనువారికీ
బాలికరతిదేవి భంగిఁదోఁచు
నకలంకచంద్రుఁడీ సుకుమారుఁడనువారి
కీబోటిరోహిణి యింపుఁజూపు
నలకృష్ణుఁడీవరుం డనియెంచువారికీ

కన్యరుక్మిణిపోల్కిఁ గానవచ్చుఁ
గలితవసంతుఁడీ లలితాంగుఁడనువారి
కీలేమువాసంతి లీలమెఱయఁ

గీ|| చిత్రవైఖరి మీఱంగసృష్టిఁజేసి
పేర్చియీదంపతుల సమకూర్చినట్టి
యావిరించను చాతుర్యమభినుతింపఁ
గలమొకోవాని కడుపుబంగారుగాను. 2.

సీ|| లోకముప్పొంగు దుర్లోక్యప్రభావంబు
తోఁనొనర్చిరి మహోద్యోగములను
బృందారకులకు నానందంబుసంధిల్ల
నాచరించిరి దివ్యయాగములను
నిగమంబుఁజదివితన్నిర్ణీత విధులచేఁ
బొసఁగఁజేసిరి త్యాగభోగములను
ప్రాభవసంపదా స్పదులయ్యుఁగొంచిరి
రాణించుసత్వ విరాగములను

గీ|| మానితానంత పూజావిధానసాన
ధానమానస పదసన్నిధానగమిత
పరశివనిధానులగుచు మించిరొకయింత
పాటివారలెవడ్ల మన్నాటివారు. 3.

సీ|| అత్యంతకారుణ్య నిత్యసన్నిహితమా
ర్కండేయవిభుఁడు సంరక్షకుండు
వంశపరంపరా ప్రాప్తసామ్రాజ్యల
క్ష్మీకటాక్షములు మేల్కొంచుగనులు

కమనీయధారాళ గమనశోభితకళా
త్వవిలాసవతిస్స్వయం వరపురంధ్రి
అష్టదిగ్రంగవిసృష్ట నర్తనకలా
ప్రౌఢయశఃకాంత వారకాంత

గీ॥ గాఁగవర్తించునద్భుత క్రమమువారు
పేరుమాత్రంబు ప్రెగ్గడ పేరుగాని
రాజరాజింప రాజాధిరాజవరులు
ప్రెగడకులభూషణులు మంత్రిప్రెగడవారు. 4.

ఉ॥ ఈయుభయాన్వయంబులకు నీడగునంచు వివాహబంధసం
ధాయకుఁడై విరించనుఁడొనర్చిన సంఘటనంబుఁ జూడఁ శో
భాయతమైన హైమ వలయంబునరత్నముఁ గూర్పదద్ద్వయా
మేయరుచుల్ ఘటిల్లి పసమించినభంగిఁ జెలంగురంగుగన్. 5.

ఉ॥ ఈవిభవంబుఁ గన్గొనఁ గవీంద్రులనెల్లభుజంగరాజధా
త్రీవిభుఁడాదరాన్విత మతింబిలిపించె నయారెమున్నవా
డ్రేవుకులాబ్ధిచంద్రుని కడిందివివాహ మహోత్సవంబునన్
భావితరక్తిఁగూడుకొని బందరునందరు దందిరందఱున్. 6.

ఉ॥ నాటికి నేడుగా! కవులనల్వురఁగూడిన భాగ్యమబ్బెమ
మ్మాటికిఁగీర్తికాములగు క్ష్మాపతులందఱికిప్పుడీగతిన్
బాటనుజూపినట్టి కవివర్యభుజంగ నృపాలువడ్లమ
న్నాటికులేశ్వరున్ భువననాథుఁడుమాపతి ప్రోచుగావుతన్. 7.

క॥ వారికివీరికి భాంధ
వ్యారంభము సర్వమంగళారంభకమై
యారూఢిగ నాహిమకర
తారార్కము వెలయుఁగాక ధరణీస్థలిపైఁ. 8.

23. కురుగంటి సూర్యనారాయణశాస్త్రిగారు.

వీరి నివాసస్థలము కృష్ణామండలములోని కొల్లాసరోవరమునకు దక్షిణతీరమునందలి కైంకర్యపు రంబపెడి ప్రాచీననామమునఁ బ్రసిద్ధిఁజెందినకైకలూరు గ్రామము. వీరు కృష్ణయజుశ్శాఖవారు. వెలనాటి వైదికులు. ఆపస్తంబసూత్రులు, హరితసగోత్రులు వీరి తండ్రి అప్పయ్యశాస్త్రులుగారు. తల్లి వెంకమాంబ. వీరి పితామహుఁడు తర్క-వ్యాకరణ వేదాంతాదిషడ్దర్శనములయందు దిగ్విజయమును బొంది యనుగమభట్టాచార్యాది బిరుదాంకితులగు కురుగంటి వేంకటరామశాస్త్రులుగారు. జన్మదినము. కలియుగగతాబ్దంబులు 4960 శాలివాహనశకగతాబ్దంబులు 1781. హ్యాణశకాబ్దంబులు 1860.కి సరియయిన సిద్ధార్థిసంవత్సర పుష్యబహుళనవమీ సోమవారము. వీరాంధ్రగీర్వాణములయందు, నుభయవ్యాకరణ విశిష్టంబులగు నాటకాలంకారాద్యుభయసాహిత్యములయందుఁ దర్క-వేదాంత నవవిధవాస్తు జాతకసిద్ధాంతములయందు నుభయభాషాకవిత్వములయందుఁ బ్రవీణులు. పెక్కురను ఉభయభాషాకవిత్వవంతులనుగాను నుభయసాహిత్యవంతులనుగాను బండితులనుగాను జేసిన విద్యాగురువులు. వీరు నూజవీడు శ్రీరాజారంగయ్యప్పారావు బహద్దరు జమీందార్లవారి హైస్కూలులోఁజిరకాలము ప్రథానాంధ్రోపాధ్యాయులుగానుండిన విద్వాంసులు. ప్రకృతము విశాఖపట్టణములో బ్రిటిషుగౌర్నరుమెంటువారు ధర్మబుద్ధితో నూతనముగా స్థాపించిన హిందూబాలికాపాఠశాల యనెడి క్వీన్ మేరీను హైస్కూలులోఁ బ్రధానాంధ్రోపాధ్యాయులుగానుండియు నాంధ్రసంస్కృతములు రెండును బోధించు విద్వాంసులు. వీరు రచించినగ్రంథములు. (సంస్కృతగ్రంథములు) 1. హరిశ్చంద్రచంపువు 2. హంసవంశము. 3. సుబ్రహ్మణ్యవిజయము. (తెలుఁగు-తర్జుమాగ్రంథములు) 1. కాదంబరి. ట్రాన్స్లేషను. తెలుఁగుపద్యకావ్యము సమగ్రము 2. దత్తాత్రేయమాహాత్మ్యము. ట్రాన్స్లేషన్. తెలుఁగుపద్యకావ్యము. 3. అనర్ఘరాఘవనాటకము. ట్రాన్స్లేషన్. తెలుఁగువచనకావ్యము. (ఒరిజినల్

తెలుఁగుగ్రంథములు) 1. దక్షయజ్ఞధ్వంసనాటకము. 2. కామదహననాటకము. 3. కుమారసంభవనాటకము. 4. దేవసేనాపరిణయనాటకము. 5. దశావతారచరిత్ర. నాటకము. ఇపుడు రచించుచున్న తెలుఁగుగ్రంథములు. 1. నియోగవైదికాభేద నిర్ణయము. (వచనకావ్యము) 2. కవిచరిత్ర (వచనకావ్యము) 3. ఇంకను మఱికొన్ని చిల్లర గ్రంథములు.

శా॥ శ్రీరస్తుప్రథవే త్రిలింగకవితాజీవాతవే సాధవే
ధీరవ్యాపృతి సింధవే విమలమంత్రిప్రెగ్డవంశేందవే
శ్రీరజ్యద్వసవే సువైదికమయార్వేల్నాడురోచిష్ణవే
సారజ్ఞాయ భుజంగరాయవిభవే సామ్రాజ్యలీలాభుజే. 1.

శా॥ సమ్యగ్రూపవయోవిలాస సుషమాసౌభాగ్యరేఖోచితౌ
ప్రాంచన్మంగళరూపిణౌ జనకజాకాకుత్స్థతుల్యాకృతీ
ఏతౌ నూతనదంపతీ విజయలక్ష్మీ సత్యనారాయణౌ
వ్రహ్యాద్దివ్యదయామయస్మిత దృగంతస్సోర్ధనారీశ్వరః. 2.

మ॥ కవిమంత్రి ప్రెగడాన్వయాగ్రణి భుజంగక్ష్మాసురేంద్రుండుల
క్కనరాధీశుఁడు పండితప్రభువు సత్కార్యప్రసిద్ధుండుస
త్కవిసంతానవినోదియష్టవిధ సంతానుండు తానుండుని
బ్భువి హేలాపురి హేలయింద్రపురి సొంపున్మించివర్ధిల్లఁగన్. 3.

ఉ॥ ఉండిన యాభుజంగనృపుఁ డుత్తమపూరుషుఁడౌ నవంగఁదా
నిండినఖ్యాతిఁజెంది క్షితిచేతలచిన్నెలఁజెన్నుసంగిభూ
మండలినాంధ్ర భాషనభిమానముతోఁ గనఁ గృష్ణదేవరా
యండనఁ జోలిసత్కృతుల నందెడు శ్రీవిలసత్కుటుంబుఁడై. 4.

॥ ఉభయకులములనొక్కటనుదరింపఁ
జాలుతన పెద్దకూఁతుని జారుగాత్రిఁ

చెలువసీతావిజయలక్ష్మి పేరమ్మయును
హైమవతి పేరనెపుడు ముద్దారనితఁడు. 5.

సీ|| తనముద్దుకూఁతురందఱుఁ బైఁడిబొమ్మక
న్యక సిరిగలదియౌ హైమవతిని
వరుఁడు చక్కనివాఁడు వడ్లమన్నాటి వేం
కటరామయార్యుని కన్నకొడుకు
సరివాఁడు వేంకట సత్యనారాయణ
రావునకధిక గౌరవముతోడఁ
దమిఁ బ్రమాదీచ వత్సర మార్గశీర్షంపు
బహుళపంచమి గురువాసరమున

గీ|| లలిమఖాయుక్తమగు తులాలగ్నమందు
నిచ్చితౌర్యత్రికంబును బెచ్చువెరుగ
సురలు మెచ్చంగ సకలభూసురులు దీవ
నలనొసంగఁగఁ గన్యాదానంబుఁ జేసె. 6.

చ|| వరమనవచ్చు జానకీ వివాహముకంటె భుజంగరాట్సుతా
పరిణయలీలధర్మ గుణభంజనముం గవిమార్గయుక్తినా రా
కరణము లేకతత్తదుపకారము లౌటమహేశుఁడివ్వధూ
వరులకు నిచ్చలిచ్చు ననువర్తనమున్సుఖముంజిరాయువున్. 7.

సీసమాలిక

తొలినాఁడు స్నాతకోద్యోగమూరేగింపు
నోలిఁ బాణిగ్రహణోత్సవంబు
మఱునాఁడు మోదసంమతిఁ గూర్చి పూఁడిభా
గవతులవటనాదికములకేళి

పదపడియానాఁ డొకపట్టంపు గానవి
  ద్వాంసులసభలోని పాటరక్తి
మఱునాఁడు జమలు వేములుఁజూడఁదాలిమ
  ఖానవారల మల్లకీళ్లలవిలువ
మఱియునమ్మఱు పూటమఱి యొకపట్టంపు
  గానవిద్వాంసునిగాన సరణి
మఱునాఁడు దేశ్యముల్మరిగిన పగటిభా
  గవతులహాస్యోక్తికలన మొకటి
తరువాత వేదశాస్త్రములఁ జేర్పడిన పె
  ద్దలఁబరీక్షించి సత్కారమిడుట
యాస్థానవిద్వాంసుఁడయిన కాడేపల్లి
  వేంకటరత్నార్యవిమలగీతి
మఱునాటియుదయాన మఱిచల్లపల్లివి
  ద్వాంసులసన్నాయి పాటయొకటి
మఱుపూటఁగనవంపుమధురవాక్కులఁగూర్పు
  కవిపండితుల సమాకలనమొకటి

తరువాత నారాత్రిఁబురవీథులింపార
  నురుదైవయంబారి యుత్సవంబు
మరునాఁడు బహువిధామల గాయనస్వ
  గ్రామముల్పల్కు బల్గాత్రముపోవు
నన్నాటిమఱుపూట నాటకవింద్రసిం
  హాదినానాబిరుదాంకితులగు
కుండివకవివరుల్ కొప్పరపుఁగవిసో
  దరులధారా కవిత్వపువినోద
మటుమీఁదనారాత్రి నటనసంగీతసఁ

భావితమగునాట భాగవతము
నయిదువాళులు షడ్రసాపాయ్యముగనునం
దక్షిణమృష్టాన్న సంతర్పణములు
పండితసత్కృతుల్ మెండును భూరిసం
భావనలవి దండిపామరులకుఁ
గవులకు శాలువాలుగడియాలు నూటప
దాలులుమనసార వారకిడుట
పెండ్లివారికిఁబెక్కువియ్యంపు మర్యాద
లెన్నొన్నొ వేలువేలింపులెసఁగ
సతిహైమవతి సీతజయలక్ష్మియుద్వాహ
మివ్విధంబునఁబుట్టినింటనయ్యె.

గీ॥ ఇట్లురాజాభుజంగ రాయేంద్రుకూఁతు
రల్లుఁడగునివ్వధూవరు లనవరతము
సిరియుసంపదతులఁ దూఁగఁజెలువమెసఁగ
నొగిఁజిరంజీవులై ప్రీతినుంద్రుగాత. 8.

ఉ॥ ముప్పదిమూఁడుకోట్లు సురపుంగవులిందు వివాహవేదిపై
నొప్పగనున్నవారిచటి యొప్పునకున్మదిఁ బొంగిముందుమే
లొప్పనటంచుఁ జెప్పుకొనుచుండిరి యల్లైతథాస్తటంచు నే
ప్పుడునివ్వధూవరుల కెంతయుదీవన లిచ్చుచుండెదన్. 9.

మ॥ శివులెల్లప్డుశివంబుశ్రీహరియు లక్ష్మీదేవియానందమున్
దివిజాగ్రేసరుఁడాయువున్ మధురవక్తృత్వంబు వాగ్దేవియున్
రవియారోగ్యము నగ్నిహోత్రుఁడుసిరిన్ రాఁజేసిప్రోచున్ భుజం
గవిభుప్రీతులనివ్వధూవరుల నానాసౌఖ్యముల్పొందఁగన్. 10.

24. పులవర్తి అన్నపూర్ణయ్యశాస్త్రిగారు.

సీ|| శ్రీగణేశుండు నీచేయుచెయ్వులను ని
ర్విఘ్నంబుగా నెఱవేర్పుఁగాత
శ్రీవాణి సర్వవిద్యావిశారదునిగాఁ
జేసి నిన్నెపుడు రక్షించుఁగాత
శ్రీమహాలక్ష్మి సుస్థిరములై యలరారు
సిరులిచ్చి నిన్ను బోషించుఁగాత
శ్రీహైమవతియు నశేషశుభంబులన్
వెలయించి నిను గారవించుఁగాత

గీ|| సదయులై సర్వసురలును సకలసుఖము
లొసఁగి సతతంబు నిను బ్రోచుచుండుఁగాత
భువిని హైమతీ పూర్వపుణ్యమునను
సత్యనారాయణ సునామ సవిత్రుధామ. 1.

సీ|| పరమభక్తుండైన ప్రహ్లాదుఁ గూర్మిఁ గా
పాడిన సద్భక్తవత్సలుండు
సంత్రస్తుఁడగు విభీషణునకు నభయంబొ
సంగి ప్రోచిన దయాసాగరుండు
సుజనుఁడై తగు ధర్మసుతునకు జయమిచ్చి
ప్రోచిన యాశ్రితపోషకుండు
బీదకుచేలుఁ గుబేరు సంతటివాని
గా నొనర్చిన మహాదానఘనుఁడు

గీ|| హరివినూతనదంపతులైన మిమ్ము
ధనకనకవస్తువాహనాద్యఖిలసంప

దున్నతులఁ జేయుఁ గ్వాత విద్వన్నుతుండ
రమ్యచరితుండ సత్యనారాయణుండ. 2.

సీ|| శ్రీవిష్టపత్రయీ సృష్టిచేష్టాధృష్టుఁ
డబ్జవిష్టరుఁ డభీష్టాయువొసఁగి
వందారుసందోహ మందారుఁ డగునంద
నందనుం డవిరళానందమొసఁగి
రంగదర్ధాంగసుసంగత సర్వమం
గళుఁ డింగజారి మంగళము లొసఁగి
నిఖిలలోకానంత సుఖదుఁడౌ పద్మినీ
సఖుఁడు సదారోగ్య సుఖమొసంగి
గీ|| మనుతురెప్పుడు నిన్ను హైమవతితోడ
సకలసుగుణాభి రామసజ్జనలలామ
సద్గమన్నాటి సద్వంశవార్ధిసోమ
సత్యనారాయణ సునామ సవితృధామ. 3.

సీ|| చతురాననుని ముఖాబ్జమునందు భారతీ
హరిణాక్షి మెఱయుచున్నంతవఱకు
విష్ణుదేవుని యురః పీఠమం దబ్ధిక
న్యారత్న మొప్పుచున్నంతవఱకు
పరమేశ్వరుని వామభాగంబునందుమా
కాంత భాసిల్లుచున్నంతవఱకు
ఘనతేజములతోడ గగనభాగంబునం
దలసూర్యచంద్రులున్నంతవఱకు
గీ|| హైమవతితోడ సకలసౌఖ్యంబులమర
నతిశయింపుము పుత్త్రపౌత్త్రాదులలర

సద్ధమసాటి సద్వంశవార్ధిసోమ
సత్యనారాయణను నామసవిత్రుధామ. 4.

సీ॥ శ్రీమన్మిథ శ్రమత్కృతి వాక్ప్రయోగాతి
మదితవాణీ చతుర్ముఖులకన్న
సరసకటాక్ష వీక్షాస్ఫుటానోన్యవ్యాప
రాగలక్ష్మీజనార్ధనులకన్న
నిత్యదేహార్ధశ్లేషనిరతిశయానంద
సహితగౌరీ మహేశ్వరులకన్న
సతతసాన్నిధ్యాతిశయవిస్ఫుటస్నేహ
సంయుతఛాయాబ్జసఖులకన్న

గీ॥ నధికతరమగువనురాగమతిశయిల్ల
ననుభవింపుఁడు సకల సౌఖ్యంబులెలమిఁ
బరమకల్యాణగుణ హైమవతియు నీవు
సత్యనారాయణాభిఖ్యసత్సమాఖ్య 5.

25. అల్లమరాజు రంగశాయికవిగారు.

సీ॥ శ్రీరమారమణుండు సారసనేత్రుండు
నీలపయోధర నిభతనుండు
శంఖచక్రగదాసి శార్ఙ్గధనుర్ధారి
కమలామనోజ్ఞ మత్తమధుకరము
శేషశయానుండు శ్రితజనావనదక్షుఁ
డఖిలలోకాధ్యక్షుఁ డమరనుతుఁడు
స్వర్ణాంబరధరుండు పక్షిరాడ్వాహుఁడు
లలితకలాపి కలాపయుతుఁడు

గీ॥ సంతతదయార్ద్ర హృదయుండు శంభుహితుఁడు
నందనందనుఁడంచితా నందదాయి
యగుచు శ్రీసత్యనారాయణాఖ్యునకును
హైమవతికిని శుభసమూహంబునొసఁగు. 1.

శ్లో॥ యాదుగ్ధాంబునిధేః ప్రభూయదుహితా ధత్తేపితేవోర్మికాః
యాచంద్రస్య సహోదరీ సహజనద్ధైమాంశుకోద్యత్తనుః
సాదేవీకమలాలయాత్రి జగతీమాతాభృశంప్రేమతః
దృష్ట్వాహైమవతీంచ రక్షతుసదా శ్రీసత్యనారాయణం. 2.

శ్లో॥ శ్రీసత్యధీట్కమల జాదిసుపర్వసేవ్యః
శంభుస్సమస్తభువనాధి పతిర్భృతాబ్జః
భద్రంవితీర్యభువి హైమవతీంచసత్య
నారాయణాఖ్య మనిశంకృపయాప్రపాయాత్. 3.

శ్లో॥ యస్యాశ్శ్రితనగాధిరాడ్జనయితా ప్రేమ్ణాభవత్పోషితా
యస్యానిర్జరయోషితస్స్వనికటేపానీయచేట్యో౽భవన్
సైషాహైమవతీమహేశ్వర తనోరర్ధాంశభాక్సర్వదా
యోగ్యాంహైమవతీంచ రక్షతుసదా శ్రీసత్యనారాయణం. 4.

శ్లో॥ విద్వజ్జనాశీర్వచనానియాని
వేదోక్తమార్గేణ సరాణితాని
సత్యంసమేత్యాభి జనస్యవృద్ధ్యై
భవంతుజాయావర యోరజస్రం. 5.

26. వేమూరి విశ్వనాథశర్మగారు, యమ్. ఏ.

వీరు వేమూరి శ్రీరామశాస్త్రులవారి సోదరులు. వారిచరిత్రమును జదివిన వీరిసంగతి విశదమగును. అయ్యది గ్రంథారంభమునఁ జూడనగును.

ఉ॥ శ్రీమహిళాకృపా మహిమసిద్ధమనోర్థములొచుసజ్జన
స్తోమము మెప్పుఁగాంచినిజ శుద్ధచరిత్రముచేవధూవరుల్
తామరతంపరై కుల ముదారయశోవిభవాఢ్యమైకళా
ధామతనొప్పఁగాలుదురుతద్దయునాయువుభాగ్యమొప్పఁగాన్ 1.

27. నంబూరి తిరునారాయణస్వామిశర్మ కవిగారు, బి. ఏ.

వీరు ప్రమోదూత సంవత్సరమున మైసూరు సంస్థానమునకుఁ జేరిన మేల్కోటయను తిరునారాయణ పురమున జన్మించిరి. నియోగి వైష్ణవులు. కణ్వసగోత్రము. తండ్రి బలరామ ప్రధానిగారు. తల్లి లక్ష్మిదేవమ్మగారు. ఈకవికృత గ్రంథములు. రుక్మాంగద నాటకము, ప్రణయమహిమ, (నవల) దుర్గావతీ నాటకము. నిడదవోలు యెస్టేటు మేనేజరుగా నున్నారు. సంతాన మిరువురు పుత్త్రులు.

సీ॥ సౌశీల్యగరిమకు సంతసించిభవాని
    రైయెదువతన మక్షయంబుసేయ ;
నయవచోగరిమకానందించి వాగ్దేవి
    భర్తృసమ్మాన సంపదఘటింప ;
దీనరక్షణపరాధీనత కడమెచ్చి
    శ్రీలక్ష్మియెడలేని సిరులొసంగ ;
బుధజనారాధన బుద్ధికినలరారి
    సురవధూనికరంబు శుభములొసఁగ

గీ॥ శ్రీయుతుండైన సత్యనారాయణుండు
నిత్యసమ్మోదితాత్ముఁడై నిండుపూర్తి
నోముగాత హైమవతీ వధూమతల్లి
సద్గుణకలాపయుభయ వంశప్రదీప. 1.

ఉ॥ శ్రీమహిళామణీ సారతఁ జెన్నలరారియుఁ గావ్యభారతీ
కాముకుఁడయ్యెఁబో తవిభుఁగానక యింతటనైనఁ గీర్తికాం
తామణిచేయిపట్టఁ దగువాఁడితఁడంచుఁ బరావనీపతి
స్తోమముదూఱునిమ్ము బుధతోషణశీలభుజంగరాణ్మణీ. 2.

28. కాళ్లకూరి సాంబశివరావుగారు, బి. ఏ.

వీరు నలుగురన్నదమ్ములలోఁ బెద్దవారు. తండ్రి భోగరాజుగారు. తల్లి పాపమ్మగారు. భారద్వాజ సగోత్రము. ఆపస్తంబ సూత్రము. ప్రస్తుతము కృష్ణాజిల్లా భీమవరము తాలూకా బొండాడగ్రామము కాపురస్థలము. కాకినాడ కాలేజీలో 17 సంవత్సరములనుండి ఇంగ్లీషుపాధ్యాయులు. ఎనుబదిరూపాయలు జీతము. వయస్సు 40 సంవత్సరములు. వీరిచే రచియింపఁబడిన గ్రంథములు.—1. రంగారాయకదనసమవాకారము, 2. కన్యకాంబావిలాసము, 3. అప్పారావు విజయము, 4. ఆంధ్రవచన రచనాపద్ధతి.

ఉ॥ శ్రీకరులంబుజాసన హరిత్రిదశేంద్ర సురాదిసేవితుల్
ప్రాకటసత్త్వలన్వహ శుభప్రదులర్క సుతామరాపగా
స్తోకశరీరులర్థి జనతోషణులాదిమదంపతుల్ శుభ
శ్లోకులనూత్నదంపతులఁ జాతురమేయచిరాయురున్నతిన్. 1.

సీ॥ సారస్వతప్రకర్ష ఖ్యాతిజరుగుట
సారగాంభీర్యముల్ సమములగుట
సరవినపారత సామ్యగుణంబౌట
వృత్తతత్త్వము సమవేద్యమగుట
నీరసరసముల నెఱపడఁజేయుటఁ
గవివరాహ్లాదంబు కరముఁగనుటఁ
బ్రకటతరధ్వని ప్రాధాన్యమగుటను
సమతాస్వభావంబు సహజమగుట

గీ॥ వరయవిద్యాసముద్రుండ వగుటనిజము
యారజయలక్ష్మి పుత్త్రినారాయణుండె
యల్లుఁడయ్యెను రోగంబుసార్థమయ్యె
సరసగుణగేయ ! మంత్రి ! భుజంగరాయ ! 2.

గీ॥ విమలశుభలక్షణాన్విత విజయలక్ష్మి
యార్జితోత్తమగుణుఁడు నారాయణుండు
వీరిదాంపత్యమనుకూల విధిని నెగడుఁ
దొంటివారల నామముల్ దొరయుమహిమ. 3.

సీ॥ వైభవగరిమంబు వరలునే ప్రొద్దుశ
చీపురం దరశుభప్రాపకమున
సకలసౌఖ్యోన్నతి సమకూడునిందిరా
నారాయణులదయాసారమహిమ
శుకలాకలాపంబు సొంపొందు వాణీహి
రణ్యగర్భుల వరప్రాభవమునఁ
బరమసంపత్తి సంప్రాప్తించుఁ బార్వతీ
పరమేశ్వరానల్పకరుణచేత
గీ॥ వైభవారోగతాయురైశ్వర్యములుపు
రాణదంపతు లొసఁగుచు రహినిమిమ్ము
పాకుదురుగాత మహినిజాంశభవులైన
కారణంబునధరణి నే కాలమునను. 4.

శా॥ ఆనందాంబుధినోలలాడ సుకరంబౌశావర్యై పుత్త్రపౌ
త్రానల్పస్థితి వంశవృద్ధికరమై యశ్నాతురాభ్యాగత
ప్రాణత్రాణనిదానమై శుభదకర్మద్వారమైరాజయో
గానూనాస్పదమౌచుభూమిపయి గార్హస్థ్యంబెయోగ్యాశ్రమం

జౌనావర్ధిలుమీవీనూత్నతర దాంపత్యంబుసంసారమా
హా! నిస్సారమటన్నసూక్తికి నసత్యత్వంబుప్రాపింపఁగన్. 5.

గీ॥ ఆత్మయొక్కఁడె యొందున్నసైనఁగాన
"నాత్మవత్సర్వభూతాని" యనెడునెఱుక
నాత్మయాత్మను ప్రేమింపవలయుఁగాత!
సుకమునూతన దంపతులకును, ప్రజకు. 6.

29. కలువలపల్లి రంగనాథశాస్త్రిగారు.

వీరి నివాసస్థలము కృష్ణామండలములోని యేలూరుపురము. తండ్రి రామమూర్తిశాస్త్రిగారు. తల్లి లక్ష్మాంబ. జననదినము యువసంవత్సరజ్యేష్ఠ శుద్ధచతుర్దశి, కాశ్యపగోత్రము. ఆపస్తంబసూత్రము. వీరుఆంధ్ర వైదికబ్రాహ్మణులు. ఉభయవ్యాకరణ పరిజ్ఞాతలు. సాహిత్యవంతులు. సాధుకవితా రచనా నిపుణులు. గురుభాస్కరాచార్య బిరుదపదాభి గీయమానులై యేలాపురవాసులగు వైశ్యులచేత సంతతంబుసాదరంబుగ సమ్మానింపఁబడుచు వర్ధిల్లుచున్నవారు.

శా॥ యస్యైకస్యవిభోః కృపాకలనయా సర్వంజగద్వర్తతే
తేజోయస్యచదుస్సహం పృథుతమం, సర్వత్రసంశోభతే
సేవాంయస్య చకుర్వతేతను భృతస్సోవ్యాన్మహేశస్సదా
దేవో హైమవతీం వధూంవరమణిం శ్రీసత్యనారాయణమ్. 1.

శ్లో॥ వధూరియం హైమవతీసతీవ
సుమంగలీ హైమవతీజగత్యామ్
పతివ్రతాసన్నుత సాధువృత్తిః
పతింభజంతీ జయతాచ్చిరాయ. 2.

మ॥ అలరుందావులపోలికన్ విడనిసౌహార్దంబునన్ నిచ్చలున్
మెలఁగిన్ చేర్చిసమస్త సజ్జనులు మేలెన్నిలంచు నెన్నన్ మహీ
తలమందుం జరియించు చుండెదరుగాతన్ శ్రేయముల్ చెందిరా
జిలుచున్ హైమవతీవధూజనమణి శ్రీసత్యనారాయణుల్ 1.

ఉ॥ మంచియుఁజెడ్డయుం దెలిసి మానుగ హైమవతీవధూటియ
భ్యంచితవర్తనంబు విడనాడక పెన్మిటి వేల్పుఁబోలెసే
వించెడిగేస్తురాలనెడు పేరును బెంపుగడించి, సంతతిం
గాంచియపారమోదము నఖండసుఖంబును జెందుఁగావుతన్. 2.

మ॥ తల్లిదండ్రుల్ తనమేలివర్తనకు మోదంబందఁగానత్తమా
మలుసాధ్వీజనతావతంసమనిపల్మారున్ గణింపంగనె
చ్చెలులెల్లన్ సుగుణాఢ్యురాలని ప్రశంసింపంగ నెంతేమహీ
స్థలిలోవర్తిలుఁ గాత హైమవతివిద్వల్లోకగణ్యస్థితిన్. 5.

శా॥ మంత్రిప్రెగ్గడవంశమౌక్తికమణి శ్రీమద్భుజంగప్రభుః
ప్రాయఃపారిణయోత్సవేతనుభువాం విద్వత్కవీంద్రవ్రజమ్
ఇత్థంపోషితపండితస్సవినయం సమ్మానయన్ పుత్రవాన్
భూత్వాదేవకృపాబలాదిహ చిరంజీయాద్యశస్వీభృశమ్. 6.

30. క్రొత్తపల్లి సుందరరామయ్యగారు.

వీరిజన్మస్థానము పీఠికాపుర సమీపచెందుర్తి గ్రామము. తెలగాణి వైదికులు. ఆపస్తంబసూత్రము. కౌండిన్యసగోత్రము. తండ్రి రామనార్యుఁడు తల్లి సుబ్బాంబ. యువసంవత్సరముజన్మము. ఆంధ్రమునఁ బరిశ్రమచేసిన వారు. శ్లేషకవిత్వమనిన వీరికాసక్తి. శ్రీరాజామంత్రి ప్రెగడ భుజంగరావు బహద్దరు జమీదారువారి యాశ్రితకోటిలోనివారు. ప్రస్తుతము, ఏలూరునం దిల్లుకట్టుకొని నివసించియున్నవారు. వీరిచే రచియింపఁబడినగ్రంథములు:—

1. వసుచార్వేరోచిషోపాఖ్యానము,(ద్వ్యర్థకావ్యము) 2. మాళవికాగ్నిమిత్రము, (ప్రబంధము) 3. రామదాసునాటకము, 4. ప్రహ్లాదనాటకము, 5. కుచేలనాటకము. ఇది శ్రీవేంకటగిరికుమారరాజావారును, తంగెళ్లమూడి యెస్టేటు జమీందారువారునగు శ్రీశ్రీ గోవిందకృష్ణయాచేంద్రులు బహద్దరు జమీందారువారికిఁ గృతియీయఁబడినది. 6. రసమంజూష 7. రామలక్ష్మణదేశయాత్ర, 8. ఆంజనేయదండకము, 9. హస్తలాఘవము, 10. నిజమైనమహాగారడి, 11. దంతశోధని, 12. వ్రణచికిత్స, 13. మేనతికము, 14. శ్రోత్రశోడలు, 15. తిక్కశంకరయ్య, 16. వ్యాసవ్యాసము, 17. భుజంగరాయమణిశతకము, 18. ఆంధ్రీకృతనిరోష్ఠ్యచాణక్యనీతి, 19. ఆంధ్రీకృతహితోపదేశము, 20. బలిమిక్షేత్రమాహాత్మ్యము, 21. నీతిప్రకాశిక, 22. బాలకబాలికాప్రసంగనాటకము, 23. నిర్భాగ్యచరిత్రము, 24. ఈశ్వరకుమారప్రశ్నలు, 25. దైవశతకము, 26. వర్ణక్రమైకప్రాసైకతురీయపాదయతిప్రతి పద్యయమకభక్తిప్రధానభావనారాయణశతకము, 27. షడ్భాషానిఘంటువు, 28. కవివీరశృంఖలము, 29. స్త్రీవర్ణన, 30. దురభ్యాసము మొదలగునవి.

సీ॥ సద్వర్తనమ్ము విశ్వమునిండునట్లుగాఁ
 జరియింతుమంచను జాటుకొలకు
కలకాలమొకరీతి గాభేదమునువీడి
 సంచరింతుమటంచుఁ జాటుకొలకు
పరమానురాగసంభరితాంతరంగప్ర
 శస్తిఁబాయమటంచుఁ జాటుకొలకు
అరమరికలులేక యత్తిరొప్పిట్టులె
 సాపడెదమటంచుఁ జాటుకొలకు

గీ॥ పాణిరత్నాగ్ర్యబంధముల్, బమ్మమొదులు,
 నెలమిఁ బేలుప్రేల్గాంట, యేకపాత్రి

భోజనముగల్గి సద్బంధు రాజియందుఁ
బరగెదరుగాక నూత్న దంపతులు సతము. 1.

సీ|| శీలసద్గుణకదంబ మేద్య చారిత్రంబ
సీతఁజాల్చాలని చేనకినవ్వు
ఈమృదువాణిమహీయః ప్రభావంబ
వాణిమాటయటంచు రాణఁజేరు
ఈభాగ్యశాలిని సౌభాగ్యగరిమంబ
పద్మనవ్వాయని పలుకరించు
ఈశాంతిపతిష్ఠ మాహీనసౌజన్యమ
యవనినిఁగుసతీ యటంచుఁబిల్చు

గీ|| నారి! హైమవతీకన్య హస్తముఁగొని
వడ్లమన్నాటిభునవంశ ప్రావనుండు
చిరతరైశ్వర్యములఁజాల చెన్నుమీఱి
శంకరసమాహ్వయుండనఁ జాలఁడొకొ. 2.

సీ|| తారాబలంబుఁ జంద్రబలంబు భాగుగ
నూత్నదంపతుల జానుగన్బ్రోవ
లగ్నబలంబుఁగాల బలంబుఁజక్కఁగ
నవవధూవరుల మన్ననలఁదేల్ప
విద్యాబలంబు దైవిక బలంబును బెండ్లి
కొమరునిమతి బెండ్లికూఁతుఁదనుప
నాశీర్వచనబలంబట్టి వందనబలంబు
జాయాపతుల సంతసమునఁగూర్పఁ

గీ|| బుత్రపౌత్రాభివృద్ధియుఁ భూరివిభవ
సిద్ధియును నాయురారోగ్యబుద్ధులందగఁదుఁ

గల్గిహితబంధు జాలముల్ గౌరవింప
వెలయుచుందురుగాక పృథ్వీతలమున. 3.

సీ॥ హైమవతీ వివాహమునాటికవిపద్య
 ములరుచిసుహృదయములనెయుండె
హైమవతీ వివాహమునాటికజ్జాయ
 ములరుచి జిహ్వాగ్రములనెయుండె
హైమవతీ వివాహమునాటిబహుదీప
 ములరుచియది నేత్రములనెయుండె
హైమవతీ వివాహమునాటిసంగీత
 ములరుచిశ్రుతిరంధ్రములనెయుండె

గీ॥ నేటికింగూడ, నన్నియు నేడుగూడ
నింకవిస్మయావకాశవిహీనమగుట
ననుచు హైమవతీ వివాహమునవందె
యుండిత్రిదశులు దీవించుచుండమనుడు. 4.

సీ॥ ఒకకాలిపారాణి యొప్పుగవాసుకి
 నూపురోపమమయి యేపుఁజెంద
ఒకపార్శ్వపుబసిండి యొడ్డాణమైనేయ
 మసెడుపోలికగాఁగననువుమీఱ
ఒకప్రక్కవలె వాటుప్రకటకుంభీనస
 భూషణమను రీతిఁబొందలుచుండ
ఒకచెంపఁగ్రాలుచంద్ర కలాపమదిబాల
 చంద్రకియను జాలజాటుచుండ

గీ॥ అర్ధనారీశ్వరత్వంబుసార్థకమని
తెల్పు హైమవతీదేవి పార్వెసంగ

హైమవతిఁ బెండ్లికూఁతుమవశ్ముదమ్మున
ఘనపతివ్రతఁగాఁ జేసి మనుచుఁగాత. 5.

సీ|| ఏప్రక్కఁబండిన నాప్రక్క నేగాని
 గొడలేక బాములఁ బడెడునతఁడు
వడ్డికాసులకయి వాంఛించి లక్ష్మిపా
 గుండెఁబట్టుకొనుచు నుండునతఁడు
గ్రుక్కెడు నీరోర్వ యఁగుత్తుకఁదడపుచు
 నోరుదెఱచి యడ్గఁగోరునతఁడు
కలకాలమొకరీతి గాయంపుబాధచే
 మందు లలందుచు నసలునతఁడు
గీ|| భర్తగాకున్న నింటింటఁబడకయున్న
పాటియనవచ్చువట్ల మన్నాటికులజుఁ
డైన వేంకట సత్యనారాయణునకుఁ
బత్నియైయొప్పుమా హైమవతికిలక్ష్మి. 6.

సీ|| సంతసించితిమి నీజన్మోత్సవమునాటి
 తలితండ్రులొందుమోదమును గాంచి
ముదముఁజెందితిమి నీముద్దుపల్కులనాటి
 బంధుజనానందవార్ధిమున్గి
మోదమందితిమి నీముగిపెంపువడనాటి
 సేవకాహ్లాదంబుఁ జెలఁగఁ గాంచి
హర్షమొందితిమి నీయాటపాటలనాటి
 సర్వజనామోదసరణి నెంచి
గీ|| కౌతుకముఁజెందితిమి నీదుకౌతుకమున
హైమవతి ! సీతజుటులనతిశయిల్లి

విజయలక్ష్మియనఙ్గను జేరఁగాంచి
పుత్త్రపౌత్త్రాభివృద్ధిని బొదలుమమ్మ 7.

క|| పుట్టినయిల్లును మఱియున్
మెట్టినయిలుఁగీర్తిఁ జెందితెగడఁగవసుధఁ
బుట్టినది హైమవతిచే
పట్టినదినురూపగుణ విభాసితునిఁబతిన్. 8.

గీ|| అవని వేంకటసత్యనారాయణునకు
నతివసౌభాగ్యవతివైన హైమవతి!
మంగళము మంగళము జయమంగళంబు
మంగళము మంగళము జయమంగళంబు 9.

31. క్రొత్తపల్లి రామచంద్రమూర్తిగారు.

వీరి నివాసస్థలము గోదావరి జిల్లాలోని పీఠికాపురమునకు సమీపంబునంగల చెందుర్తి. తెలుగాణి వైదికులు. ఆపస్తంబసూత్రము. కౌండిన్యసగోత్రము. తండ్రిగంగయ్యగారు. తల్లి నరసమ్మగారు. విజయనామసంవత్సర ఆషాఢబహుళపంచమి జన్మదినము. వీరాశుధార కవిత్వమును జక్కఁగాఁ జెప్పఁగలరు. చిన్నతనము నుండియుఁ దండ్రిగారియొద్ద రామాయణభారతాద్యుద్గ్రంథములం జదువుటనభ్యాసముచేసి స్వబుద్ధిచేఁగవితాధారనలవరచుకొనిరి. గ్రంథరచనకుఁ బ్రారంభించిరి. తండ్రిగారు సంస్కృతాంధ్ర సాహిత్యములు కలవారై నిరాఘాటవైలింబురాణము జెప్పఁగలవారును జ్యోతిషశాస్త్రవేత్తలునై సదార్జనగలవారైవిరాజిల్లుచుండిరి.

మ|| పరకైలాస నివాసిశంకరుఁడు దుర్వారాఘసంహారిభా
స్కరచంద్రానల లోచనుండు సకలైశ్వర్య ప్రదుండీశుఁడం
బరగంగాధరుఁడద్రిజాపతి నల్లింబాలించుఁగాకీవధూ
వరులన్నూత్న కిశోరదంపతుల విద్యుస్ఫుల్లసౌందర్యులన్. 1.

సీ॥ భక్తజనోపద్రవఘ్నుఁడు పురుషోత్త
 ముఁడురక్షకుండు నామురహరుండు
చతురాననుఁడు చరాచర జన్మభూతుండ
 నాగమవేదియానబ్జజుండు
పద్మాక్షిసకల సంపత్ప్రదకారిణి
 క్షీరాబ్ధితనయ యాశ్రీకమలయు
ధవళాంగి సర్వవిద్యా ప్రదాయినిసర
 స్వతివిధిపత్నియా భారతియును

గీ॥ దయనునోముత యీనూత్న దంపతులను
రక్షసలిపియునాయువు నక్షయముగ
నీగియును సిరులను ఘటియించియునుగు
విద్యలను గూర్చియును నెల్లవేళలోలి. 2.

గీ॥ నాగకిన్నర ఖచరకన్యకలబోని
హైమవతిఁగూడి శంకరుఁడనుచుఁబొలిచి
జగతినాచంద్రతారార్కముగను మనుము
సద్గమన్నాటికులపయోవార్ధిచంద్ర. 3.

సీ॥ అసురాపహృతనై మహావ్యసనంబునఁ
 బతివీడి వెతపడు పడఁతికుందు
పుచ్చడికతనంబుఁబోఁజిమ్మికోరికఁ
 జంద్రుఁగూడిన యలచామలోటు
కరిపురంబున నీచకర్ణకారరవులఁ
 గరముఁగృశించిన కలికిసగ్గు
కాలకౌశికునింటఁగాని కర్మంబుల
 నవయుచుఁజేసిన యతివకొఱఁత

గీ॥ సడలఁజేయు మహోన్నతసరణిఁదగడి
తగువపత్యంబు వడసియిద్ధయశవగుము
బ్రాహ్మణాశీర్వచః పరంపరనుజేసి
దీనజనకల్పవల్లి! సతీమతల్లి! 4.

గీ॥ అల్లహైమవతీ వివాహముపురాణ
ములను వినుటయెగాని కన్నులనుజూడ
మిపుడుమన హైమవతిపెండ్లి యింపుబొదలఁ
గాంచితిమి నేఁడు కన్నులకఱవుదీఱె. 5.

గీ॥ అరయశీతాంశునకు నమృతార్పణమను
వాగ్గతిరచించితిని పద్యపంచరత్న
ములనుమన్నింపుఁడవ్యక్తలలితమధుర
బాలవాక్కులు వేద్యసంభావితములు. 6.

32. కొత్తపల్లి సోమసుందరముగారు.

వీరి నివాసస్థానము గోదావరిజిల్లాయందలి పీఠికాపుర సమీపస్థ చెందుర్తిగ్రామము. తెలుగాణివైదికులు. ఆపస్తంబసూత్రము. కౌండిన్యసగోత్రము. తండ్రి వెంకయ్యగారు. తల్లి మంగమాంబ. జన్మదినము, జయనామ సంవత్సర ఆషాఢబహుళ౮ గురువారము. శ్లేషకవిత్వమందు నాటకకవిత్వము నందు వీరునిపుణులు. కొంతవఱకు నాంగ్లేయభాషాపరిశ్రమచేసి ప్రస్తుతము గోదావరిజిల్లా పెద్దాపురము తాలూకాప్రత్తిపాడునందు మేజస్ట్రేటు వారి యాఫీసునందుద్యోగియులు. ఉద్యోగవశంబున నావకాశము చిక్కని వారగుటం బట్టియు, బాల్యమగుటం బట్టియు నిదివఱకంతగా గ్రంథములు రచించియుండలేదు కాని, ఇఁకముందువ్రాసిలోకమున కుపకారము సేయఁ గలరు. వీరిపినతండ్రులుం బెదతండ్రులు నందఱు ననర్గళకవితాధారయుఁ బాండిత్యమునుగలవారై రాజసభాంతరములఁగీర్తి ప్రతిష్ఠలనందియున్నారు.

తండ్రిగారు శ్రీరాజా రావు చెల్లయ్యమ్మారావుబహద్దరు జమీందారువారియు
ద్యోగికోటిలో నిరాగసవృత్తిం బేరుఁగాంచి సర్వజనాహ్లాదముగా వ్యవహ
రించుచున్నారు.

సీ॥ కరిచర్మచేలుండు కరిరాజనిభయాన
చంద్రమామకుటుండు చంద్రవదన
మదనసంహారుండు మదనమోహనగాత్రి
శైలవిహారుండు శైలపుత్రి
నాగకుండలధారి నాగకుంభస్తని
గగనకేశభరుండు గగనమధ్య
నీలసుగ్రీవుండు నీలనీరదవేణి
కమలాంచితకరుండు కమలపాణి

ఆ॥ పులినసంభవాది మునినుతామలచరి
తులు పురాణ దంపతులగు శంభుఁ
డుమయు ననహరహంబు నోముతమివ్వధూ
వరులసకలసిరుల దొరలఁజేసి. 1.

ఉ॥ కాయజకాయము సద్గుణనికాయముఁ గవీశ్వరగేయము సత్యనా
రాయణుఁజెట్టఁబట్టినవు రాయణుమస్యనవప్రఫుల్లప
ద్మాయతనేత్ర హైమవతి తాపియము సూనమునాఁగ నేకమై
బాయక యివ్వధూవరులు భాసిలుఁగాత చిరాయురున్నతిన్. 2.

సీ॥ తనతోడసరివచ్చువని యెంచి యయ్యరుం
ధతిరాఁగఁ దర్జనిఁ దవిలి పంపు
తనతోడ నీడగు ననుచు నహల్యరాఁ
గోడిగములచుట్టి నాడించుంపు
తనతోడ సమమంచు ద్రౌపదీదేవిరాఁ

గన్నులవెరపించి కడఁగిపంపు
తనతోడఁబురుడంచుఁ దారాపురంధ్రిరా
దరహాసమునసిగ్గు నరచిపంపు

గీ॥ నవపురకల్యాణరమణి హైమవతిసకల
నయగుణగరిష్ఠు వడ్లమన్నాటిసత్కు
లాంబుధిసుధాంశు సత్యనారాయణునివ
రించెనయ్యంతులను ధిక్కరించిరొంచి. 3.

చంపకమాలిక.

పవనుఁడుగంధవాహుఁడయి వారిజమిత్రుఁడు లోకబంధుఁడై
యవనియనంతరైపరగు నంతటికాలము గాలుమండుఁగా
చవిమలకీర్తియయ్యదిసుధీఖని యేకవిమాళిఁజేసియు
ద్భవమును బెంపుసొంపతని పల్కులమోఘములంద్రుసత్కవి

ప్రవరగణంబు డెండమల రారఁగదీనవలీననూనవై
భవములునాయురున్నతియు వారక చేకురునంచు వేఁటఁజె
ప్పఁదలెనె యివ్వధూవరుల భాగ్యముసన్నుతిసేయఁబద్మసం
భవునియనుంగురాణి యలవాణియనోడక యాన్నెయింకనీ

కవినికరంబుతాఁగరిము గారవమొప్పఁగ నెమ్మిజేరియ
న్యవసుమతీంద్రులెల్లఁగొనియాడఁగ నెంతయుఁగూర్పమేదినీ
ధవుఁడుభుజంగరావుకవితా వనితారమణుండుదత్కృతన్
బ్రవిమలకీర్తిసాంద్రుఁడయి భావుకముల్లను గాతనిచ్ఛలున్. 4.

సీ॥ అరయసర్వ సర్వంసహా భరణధుర్యుఁ
డౌటభోగియగుట యుభయకవిమిత్రుఁ

డగుటయుబ్రమెభుజగ రాయుండుత్తాను
గుండలీంద్రుఁడయి యెగడుచుండధాత్రి. 5.

33. స్వయంపాకల లక్ష్మీనారాయణశాస్త్రిగారు.

వీరి నివాసస్థలము దక్షారామము. తెలగాణ్యవైదికులు. ఆపస్తంబ సూత్రము. భారద్వాజగోత్రము. తండ్రి సూర్యప్రకాశముగారు. తల్లి అన్నపూర్ణాంబ. సర్వజిత్సంవత్సర మాఘశుద్ధ చతుర్దశి జన్మదినము. ఆంధ్ర గీర్వాణములయందు సాహిత్యముగలదు. ఉభయకవిత్వములయందు సమర్థత గలదు. ప్రస్తుతము పీఠికాపురమున నివాసము. రచించినగ్రంథముల. 1. భీమేశ్వరశతకము, 2. సర్వశూన్య శతకము, 3. కలియుగము, (ప్రబంధము ముద్రితము) సంస్కృతమున, అష్టకములు మొదలగునవికొన్ని.

సీ॥ శ్రీమాధవుని శరీరార్ధభాగంబు
విడువకవసియించు వెలఁదిమిన్న
బహుదీర్ఘతపముచే భవునిధవునిగాఁగఁ
బడయఁజాలినయట్టి భవ్యచరిత
వందారునిజభక్త వరమస్తకాంచిత
పాదపీఠముగల్గు పరమశక్తి
అలరుక్మిణీదేవి నాదిదేవునితోడ
సమమూర్తినట్టి విశ్వనుతకీర్తి
గీ॥ సర్వమంగళలోకైక జననిహైమ
వతిదయామతితో వధూవరులునైన
హైమవతికిని సత్యనారాయణునకు
సిరులుసంపదలిచ్చి రక్షించుగాత. 1.

మ॥ జనకోర్వీశసుతావివాహమున భాస్వచ్చాపమున్వంచఁద
ద్ధ్వనివల్దిక్కులఁబ్రామయఁబార్వతియు నత్యంతైకభీతాత్మలై

తననాథున్గవుఁగింటఁజేర్చి నగుచున్ధన్యోస్మిధన్యోస్మియం
చనుకైలాసవిభుండుదంపతుల శిష్టావాప్తిఁగావించుతన్. 2.

సీ|| అరవసంద్రంపు గారాబుకూఁతురు
 పద్మాలయంబున పరలురామ
జగములవెలిఁగించు తొగకేనితోఁబుట్టు
 పులుఁగుల త్తడిరౌతు వలపుటాలు
కడగంటిచూపుల కలుములీనెడుకన్నె
 కన్నులవిలుకాని గన్నతల్లి
పున్నెంబులకునెల్ల ప్రోవైనజగదంబ
 లేములనెల్లఁ దూలించులేమ

గీ|| సుందరంబగుచల్లని చూపుతోడఁ
జిరునగవుమోమునందునఁ జెంగలింపఁ
గలిమిసిరిసంపదల దంపతులకొసంగి
చిరతరాయు రున్నతులనుజేయుఁగాత. 3.

ఉ|| శ్రీయుతమూర్తిభక్తజన సేవ్యుఁడనంతుఁడు సత్యమూర్తిలో
కాయతనుండుశిష్టజన కావనుఁడాశ్రితవత్సలుండునా
రాయణుఁడప్రమేయుఁడు నిరంతరసౌఖ్యులఁజేయుసత్యనా
రాయణరావునిన్మఱియు హైమవతీలలనాలలామనున్. 4.

34. శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రిగారు.

వీరి నివాసస్థలము గోదావరీతీరమునఁ గోవూరు. వెలనాటివైదికులు. ఆపస్తంబసూత్రము. కౌశికగోత్రము. తండ్రి మందయ్యశాస్త్రిగారు. వారు వేద శాస్త్రశ్రౌతములఁ బండితులై స్మార్తోపయుక్తమగు "మంత్రపరిశిష్ట గృహ్య పరిశిష్ట" ములను గ్రంథము రచించినవారు. తల్లి యజ్ఞసోమిదమ్మగారు

స్వభానుసంవత్సర మాఘశుద్ధ తృతీయ జన్మదివసము. ఆంధ్రగీర్వాణముల యందు వ్యాకరణవిశిష్ట సాహిత్యములుగలవారు. ఉభయభాషలలోను కవిత్వము చెప్పఁగలవారు. శ్రౌతమునఁ బ్రవేశముకలదు. స్మార్తమునఁ బూర్ణ పరిశ్రమచేసినవారు. కతిపయవిద్యార్థులకు నాటకాంతము సాహిత్య గ్రంథములు చెప్పిరి. తునిలో శ్రీరాజావారిచే స్థాపింపఁబడిన, హైస్కూలులోఁ గొంతకాలము తెలుఁగుపండితస్థానముననుండి, ప్రస్తుతము కోటరామచంద్రపురమున నేషనల్ హైస్కూలులో సంస్కృతపండిత స్థానముననున్నవారు. సంస్కృతములో, వధూవర వివాహకాలమను వచనరూపక విమర్శనగ్రంథమును, తెలుఁగులో వాసవవిజయమను నీహోమ్మృగరూపకమును వ్రాసిరి. ఇవిశీఘ్రకాలములో ముద్రింపఁబడును.

శ్లో॥ శ్రీరస్తువల్లమన్నాటి సత్యనారాయణస్యచ
సీతావిజయలక్ష్మ్యశ్చ దాంపత్యసుఖకామినోః 1.

శా॥ శ్రీమద్రాజభుజంగరాయ హృదయాహ్లాదాంకురస్థానయోః
దంపత్యోర్వరనయోర్నవీన నయసోద్ధర్మార్థకామార్థినోః
భూయాసుర్నిజధర్మరక్షణ చణాధక్త్రీశ్చ దేహస్థితి
స్సంపత్సజ్జనసమ్మతాప్ర విమలాకీర్తిశ్చ మైత్రీస్థిరా. 2.

చ॥ కరమునలోకరక్షకతఁ గంకణబంధముపూనిదంపతి
స్థిరచిరమైత్రిదక్షమతి తెన్నెటలేదనియెంచిభార్యలన్
నిరతముదేహభాగముల నిల్పుచులోకుల హెచ్చరించునా
హరిహరధాతలిష్టమతి హైమవతింబతిలోడఁబ్రోచుతన్. 3.

చ॥ సకలకలారహస్యములఁ జక్కఁగనేర్చినపండితోత్తమ
ప్రకరముచేరిహృద్యతమ పద్యవిధంబునఁజేయఁదీవనల్
ప్రకటితసూనృతత్వమున బ్రహ్మవచస్సులఁబోలిసౌఖ్యదా
యకములుగావుతన్ వరవ కంచితహైమవతీష్టదృష్టికిన్. 4.

35. ఉపాధ్యాయుల వేంకటేశ్వరశాస్త్రిగారు.

వీరి నివాసస్థలము విశాఖపట్టణముజిల్లా గజపతినగరము తాలూకా లింగాలవలస అగ్రహారము. ప్రస్తుతమైదువత్సరములనుండి చిత్రాడ. పేరూరు ద్రావిడులు. ఆపస్తంబసూత్రము. కౌండిన్యగోత్రము. తండ్రి సూర్యనారాయణావధానులుగారు. తల్లి అచ్చమాంబ. స్వభానునామసంవత్సర మాఘబహుళ ద్వాదశి జన్మదినము. ఆంధ్రగీర్వాణములయందు నుభయవ్యాకరణవిశిష్టంబగు సాహిత్యములయందును, అద్వైతశాస్త్రమున ప్రస్థానత్రయమందును బాండిత్యముకలవారు. ఉర్లాముమొదలగు సంస్థానములయందు వ్యాకరణ శాస్త్రము లోఁబరీక్షింపఁబడి యోగ్యతాపత్రములను బొందిరి. వీరుకొమరగిరిలో శ్రీ కోటగిరి వెంకట్రాయనింగారిచే స్థాపింపఁబడిన సంస్కృత పాఠశాలలోపాధ్యాయులుగనున్నారు.

శ్లో॥ శ్రీవడ్లమన్నాటి కులాంబుధీందుం
శ్రీసత్యనారాయణరావుమేత్య
విరాజతాం హైమవతీ యథా శ్రీః
వైకుంఠనాథంసము పేత్యరాజతి. 1.

శ్లో॥ శిరసిభృతసురాపగేపురారావ
రుణముఖేందురుచిర్నగేంద్రపుత్రీ
అథపదయుగళానతేస్వనాథే
కృతహసితాభవతోస్తనోతుమోదం. 2.

శ్లో॥ యంపదంహేలయావాదీం
వదేయుర్వ్యదయోర్వినా
తంపదంకృపయాయచ్ఛే
ద్వాంస్థిరం పద్మసంభవః. 3.

36. కొప్పరపు వేంకటరత్నకవిగారు.

వీరి నివాసస్థలము గుంటూరుజిల్లా నర్సారావుపేట తాలూకా కొప్పరము. ఆర్వేలనియోగిబ్రాహ్మణులు. అపస్తంబసూత్రము. కౌండిన్యసగోత్రము. వీరి తండ్రి నరసింహశర్మగారు. తల్లితిరుమలాంబ. జన్మదినము నందననామసంవత్సర జ్యేష్ఠశుద్ధషష్ఠిప్రస్తుతము వినుకొండ తాలూకా ముప్పాళ్లబోర్డుస్కూలు మాస్టరుగానున్నారు. అష్టావధానాశుకవిత్వ సమర్థులు. వీరుచేసిన గ్రంథములు, 1. శాంభవీశతకము, 2. రామదండకము, 3. చాటుపద్యములు.

శా॥ శ్రీవారీస్తనకుంభలిప్త విలసచ్ఛ్రీగంధచిహ్నంబులెం
తేనిన్ వక్షమునందునన్ దనరఁ బ్రాణిశ్రేణిఁగాపాడుల
క్ష్మీనారాయణుఁడీవధూవరులఁ జేర్మిం బ్రోచియెల్లప్పుసం
తానంబున్విజయంబు సౌఖ్యమును జెందన్ జేసిరక్షించుతన్. 1.

శా॥ ఏకాంతాంమణికిన్సుధాంశుఁడనుజుం డేవారి జామాతృకున్
లోకంబున్ సృజియించు ధాతసుతుఁడే లోలాక్షికిం జారుభా
షాకంఠీరవమధ్య, కోడలల కంజాతాక్షుతన్వంగియా
స్తోకానందము లీవధూవరులకిచ్చున్ భద్రసంధాత్రియై. 2.

చ॥ వరుఁడు జనింపఁజేసిన ప్రపంచమునన్ గలభూతకోటికిన్
గరుణయొసంగజ్ఞానమును గల్పనఁజేసి మహోపకారరై
వరకవివర్ణనీయయగు భారతియక్షర రూపయీవధూ
వరులను జారుమూర్తుల ననస్యము సేయుఁగళాసమేతులన్. 3.

చ॥ సరసిజాక్షుఁడు సూనసంచయములన్ సద్భక్తిఁబూజింపనొ
క్క సేజంబును మాటియాతఁడవలన్ గందమ్మినర్పింపఁ బ్రే
మరహింపన్ హరిఁదేల్చుశంభుఁడిడి సామ్రాజ్యంబు లంబ్రోచుభా
స్థిరులన్ హైమవతీ సతీతిలకమున్ శ్రీసత్యనారాయణున్.

37. కొప్పరపు కామరాజుకవిగారు.

వీరు గుంటూరుజిల్లా నరసారావుపేటతాలూకా కొప్పరగ్రామనివాసులు. 1863 సంవత్సరము మార్చి 25 తేది వీరిజననదినము. తండ్రి వేంకటరమణయ్యగారు. కౌండిన్యస గోత్రులు. జాంబవతీపరిణయ ప్రబంధనిర్మాతలు.

ఉ॥ శ్రీమహితాగ్రణుల్ విబుధ శేఖరులున్ సుమనోపురందరుల్
హైమవతీ వివాహసమయస్థితులై తనరారినట్లుగా
శ్రీమహితాగ్రణుల్ విబుధశేఖరులున్ సుమనో పురందరుల్
హైమవతీ వివాహసమయస్థితు లాటుచితంబెగా ధరన్. 1.

క॥ హైమవతీ సీతాల
క్ష్మీమానాథులు సదావశీకరులగుచున్
హైమవతీ సీతాల
క్ష్మీమానినికపుడు నిష్టసిద్ధులొసఁగుతన్. 2.

ఉ॥ శ్రీయుతమూర్తులైతనరు శ్రీధరశంకరపంకజాసనుల్
పాయనిసత్కృపాగరిమ బంధురసౌఖ్యముభాగ్యమున్సదా
పాయతలేనియాయువు నపారముగాదయచేసిసత్యనా
రాయణరావుహైమవతినా బలిబ్రోతురుగాతనిచ్చలున్ 3.

ఉ॥ కుంకుమబొట్టుకాటుకయు గోరడు కాదముసర్వకాలని
శ్శంకసుమంగలీత్వమును సాధుజనావనభక్తియున్నిరా
తంకతగల్గునట్లుగసుధానిధి కన్యకదుర్గవాణియుం
బొంకముగా నొసంగిదయఁబ్రోతురు హైమవతిందయామతిన్.4.

సీ॥ శ్వేతాంబుజాతవాసినిరమా సుమగంధి
భాగ్యప్రదాయియై పరగుఁగాత

మహిళామణీ స్తవ్య తుహినాద్రికన్యక
సర్వసంపదలిచ్చి సాకుఁగాత
భవ్యభాగ్యశ్రేణి పాకశాసనురాణి
భోగప్రదాయియై పోసఁగుఁగాత
అనపాయయల యత్రిమునిజాయయనసూయ
యొనరఁబాతివ్రత్యమొసఁగుఁగాత

గీ॥ సర్వసంపత్సమృద్ధులు శాంతరసము
నొనరవిశ్వంభరా దేవియొసఁగుఁగాత
హైమవతి సత్యనారాయణాభిధాన
దంపతులకింపుసొంపార ధరణియందు. 5.

సీ॥ కులదేవతను బ్రీతిఁగొని భజించుటేకాదు
పతిభక్తివిడువని పంకజాక్షి
సరసవాచాప్రౌఢి సల్పుచుండుటేకాదు
సత్యంబుఁదప్పని చంద్రవదన
సతతాన్నసత్రంబు సాగించుటయెకాదు
పక్షపాతములేని భాసురాంగి
చుట్టాలసురభియై సొంపుఁజూపుటేకాదు
యర్థిసంతాన మీయలరుబోడి

గీ॥ యనుచుఁబ్రజ దన్ను వినుతింపననవరతము
మెట్టినింటను బుట్టింట రట్టులేక
భర్తకపుడును సౌఖ్యసంపదలనొసఁగి
గ్రాలుఁగావుత హైమవతీలలామ.